# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

సంపుటి : 01 సంచిక : 182 , ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజిలు : 08, వెల రూ. 5రూ/ సోమవారం -28 - అక్టోబర్ - 2024

Published From, Srikakulam : Circulated at,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool , Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad



విలేకరులు కావలెను

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948


## నాణ్యత పరీక్షలో విఫలమైన 49 ఔషధాలు

### సెంట్రల్ డ్రగ్ రెగ్యులేటరీ అథారిటీ ఆందోళన



న్యూఢిల్లీ , : ప్యాన్ డీ, షెల్కాల్ 500, పారాసెటమాల్, ఆక్సిటోసిన్ సహా 49 ఔషధాలు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా లేవని సెంట్రల్ డ్రగ్ రెగ్యులేటరీ అథారిటీ గుర్తించింది. మార్కెట్లో లభించే ఔషధ ఉత్పత్తుల నాణ్యతపై సెంట్రల్ డ్రగ్ రెగ్యులేటరీ అథారిటీ ఆందోళన వ్యక్తం చేసింది. లైఫ్ మ్యాక్స్ కేన్సర్ లేబొరేటరీస్ తయారు చేసిన కాల్షియం సప్లిమెంట్ షెల్కాల్

మిగతా..2లో

## అధికారంలోకి వస్తే, అందరికీ

## ఆదాయపన్ను రద్దు చేస్తా : ట్రంప్

న్యూఢిల్లీ : అమెరికాలో పన్ను సంస్కరణలకు సంబంధించి మాజీ అధ్యక్షుడు, అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిగా బరిలో ఉన్న డొనాల్డ్ ట్రంప్ మరోసారి తన అసాధారణ పన్ను సంస్కరణ ప్రణాళికను ముందుకు తెచ్చారు. అమెరికన్లు అందరికీ ఫెడరల్ ఆదాయపు పన్నును తొలగిస్తానని, అందుకు మార్గం ఉందని తెలిపారు.ఆదాయ పన్నును రద్దు చేయడం ద్వారా కోల్పోయిన ఆదాయాన్ని

మిగతా..2లో



## విదేశాల్లో ఘనంగా దీపావళి వేడుకలు

## - యూఎస్‌లో అఫీషియల్ హాలీడే..!

అమెరికా(న్యూఢిల్లీ),: భారతీయ పండగలు, ఉత్సవాలకు ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు లభిస్తోంది. అమెరికా, యునైటెడ్ కింగ్ డమ్, కెనడాల్లోని అనేక నగరాల్లో భారత పండగలకు అధికారిక గుర్తింపు లభించడంతో పాటు అఫీషియల్ హాలీడే కూడా ఉంటోంది. మరీ ముఖ్యంగా దీపావళిని ఘనంగా నిర్వహించేందుకు అమెరికాలోని అనేక రాష్ట్రాలు సన్నద్ధమవుతున్నాయి. ఫలితంగా

మిగతా..2లో





### కొత్తగా నందమూరి బాలకృష్ణ

## ఓ స్టూడియో

### రేవంత్‌రెడ్డి సర్కార్ బంపర్ ఆఫర్...

### 500 ఎకరాల భూమి కేటాయింపు?

హైదరాబాద్ : కొత్తగా నందమూరి బాలకృష్ణ ఓ స్టూడియో నిర్మాణానికి శ్రీకారం చుడుతున్నారన్నది వార్త. హైదరాబాద్‌లోని అతి పెద్ద సినీ స్టూడియో రామోజీ ఫిలింసిటీ. ప్రపంచంలోనే అతి పెద్ద ఫిలిం స్టూడియో కాంప్లెక్స్‌గా గిన్నిస్‌బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించుకుంది. ఇది కాక అన్నపూర్ణ, సారథి, పద్మాలయా, రామానాయుడు, రామకృష్ణా, అల్లు స్టూడియో.. ఇలా సినిమాల నిర్మాణానికి అనేక స్టూడియోలు అందుబాటులో ఉన్నాయి. బాలకృష్ణ ఏపీలోని హిందూపూర్ ఎమ్మెల్యే. అక్కడ కూటమి అధికారంలో ఉంది. అయినప్పటికీ తెలంగాణలోనే స్టూడియో నిర్మించాలని బాలకృష్ణ భావిస్తున్నారని సమాచారం. ఈ క్రమంలోనే తెలంగాణలోని రేవంత్‌రెడ్డి సర్కార్.. బాలయ్యకు ఓ బంపర్ ఆఫర్ ఇచ్చిందని తెలుస్తోంది. స్టూడియో నిర్మాణానికి 500 ఎకరాల భూమిని కేటాయించనున్నట్టు సమాచారం అందుతోంది. ఈ భూ కేటాయింపుల ప్రతిపాదనలకు రెవెన్యూ శాఖ ఆమోదముద్ర వేసి,


మిగతా..2లో

# వేడెక్కుతున్న ధరలు


### భారీగా పెరిగిన వంటనూనెల ధరలు..

### పండగల వేళ సామాన్యులకు బిగ్ షాక్

### పండగల సీజన్‌లో సామాన్యులకు బిగ్ షాక్ తగిలింది.



విజయవాడ : గత కొన్ని నెలలుగా దేశీయంగా వంటనూనెల ధరలు భారీగా పెరగడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. దీంతో ప్రస్తుతం పండగల సమయంలో సామాన్యులపై మరో భారం పడింది. ఒక్క నెల రోజుల్లోనే 37 శాతం పామాయిల్ ధరలు పెరగడంతో సామాన్యులపై భారం పడుతోంది. అదే సమయంలో ఆవనూనె ధరలు 29 శాతం పెరిగాయి. ఇక సెప్టెంబర్ నెలలో రిటైల్ ద్రవ్యోల్బణం 9 నెలల గరిష్ఠ స్థాయి 5.5 శాతానికి చేరిన సమయంలో చమురు ధరల్లో పెరుగుదల వచ్చింది. పామాయిల్ ధరలు 37 శాతం, ఆవనూనె 29శాతం, సోయాబీన్ నూనె 23 శాతం, సన్‌ఫ్లవర్ 23 శాతం, పల్లి నూనె 4 శాతం పెరిగాయి.పామాయిల్ ధరలు ఒక్కసారిగా 37 శాతం పెరగడంతో స్నాక్స్ తయారు చేసే రెస్టారెంట్లు, హొటళ్లు, స్వీట్ షాపుల్లో కూడా ధరలు పెరిగాయి. అదే సమయంలో ఇళ్లల్లో ఉపయోగించే ఆవనూనె ధరలు కూడా 29శాతం ఎగబాకాయి. సెప్టెంబర్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం 9 నెలల గరిష్ఠ స్థాయి



5.5శాతానికి చేరగా.. చమురు ధరలు కూడా పెరిగాయి. కూరగాయలు, ఆహార పదార్థాల ధరల పెరుగుదల కారణంగా ద్రవ్యోల్బణం కూడా పెరిగింది. గత నెలలో కేంద్ర ప్రభుత్వం ముడి సోయాబీన్, పామ్ ఆయిల్, సన్‌ఫ్లవర్ ఆయిల్‌పై దిగుమతి సుంకాన్ని పెంచడంతో ధరలు పెరిగాయి.ఇక ఈ ముడి ఆయిల్‌పై

> వంటనూనెల ధరలు భారీగా పెరిగాయి. గత నెల రోజుల్లోనే పామాయిల్ ధరలు 37 శాతం పెరిగాయి. గత నెలలో ప్రభుత్వం వంట నూనెల దిగుమతి సుంకాన్ని పెంచడంతో ఈ ధరలు మరింత ఎగబాకాయి. ప్రధానంగా వంట నూనెల కోసం మనం విదేశాల నుంచి వచ్చే దిగుమతులపై ఆధారపడుతుండటంతో అంతర్జాతీయ ధరలకు అనుగుణంగా ధరలు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలోనే దేశీయంగా నూనె గింజల ఉత్పత్తిని పెంచేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది.


పెంపుదల సెప్టెంబర్ 14వ తేదీ నుంచి అమల్లోకి వచ్చేలా కేంద్రం నిర్ణయం తీసుకుంది. ముడి పామ్ ఆయిల్, సోయాబీన్, సన్‌ఫ్లవర్ ఆయిల్‌పై దిగుమతి సుంకాన్ని 5.5 శాతం నుంచి 27.5 శాతానికి కేంద్ర ప్రభుత్వం పెచింది. శుద్ధి చేసిన ఆహార నూనెపై 13.7 శాతం నుంచి 35.7 శాతానికి పెంచారు. ఇవి దేశంలోకి దిగుమతి అవుతున్న వంటనూనెల్లో ప్రధాన భాగం కావడంతో ప్రభావం పడింది. గత నెలలో ముడి పామ్, సోయాబీన్, సన్‌ఫ్లవర్ ఆయిల్.. ప్రపంచ వ్యాప్తంగా వరుసగా దాదాపు 10.6 శాతం, 16.8 శాతం, 12.3 శాతం పెరిగాయని అధికారులు తెలిపారు. ఇక మన దేశం కావాల్సిన వంటనూనెల డిమాండ్‌లో 58శాతం

మిగతా..2లో

# పోరాటం కొత్త కాదు

### ప్రయాణంలో మీరంతా నాకు మార్గదర్శకం

**కొన్ని నెలల క్రితం నేను, మా సోదరుడు రాహుల్‌తో కలిసి మండక్కై, చూరాల్‌మల వెళ్లాను. కొండచరియలు విరిగిపడటంతో ప్రకృతి సృష్టించిన బీభత్సం కారణంగా మీరు ఎదుర్కొన్న నష్టాన్ని, సర్వం కోల్పోయిన మీ ఆవేదనను కళ్లారా చూశా. ఎన్నికల్లో పోటీ కొత్తేమో గానీ.. ప్రజల తరఫున పోరాటం తనకు కొత్తేమీ కాదని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంకా గాంధీ అన్నారు.'**




కేరళ : కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంకా గాంధీ ఇటీవలే ఈ లోక్‌సభ స్థానం నుంచి నామినేషన్ దాఖలు చేశారు. రాహుల్ రాజీనామాతో జరుగుతోన్న వయనాడ్ ఉప ఎన్నికల ద్వారా ప్రత్యక్ష ఎన్నికలలో ప్రియాంకగాంధీ పోటీచేస్తున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా వయనాడ్ నియోజకవర్గ ప్రజలను ఉద్దేశించి




## డిసెంబర్ 1న అమల్లో ... ఏపీలో పెరగనున్న భూముల రిజిస్ట్రేషన్ ఛార్జీలు

అమరావతి : ఏపీలో రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. డిసెంబర్ 1 నుంచి రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెరగనున్నాయి.ఏపీలో భూములు, ఆస్తుల రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. డిసెంబర్ 1 నుంచి రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెరగనున్నాయి.కొత్త రిజిస్ట్రేషన్ ఛార్జీలు 10 నుచి 20 శాతం పెరిగే అవకాశం ఉంది.

# నేను ప్రమాణం చేస్తా.. మీరు చేస్తారా..

### బాబాయ్ కి షర్మిళ సవాల్

### దండుకున్నారు కాబట్టే అలా

### కన్నీళ్లు పెట్టుకున్న షర్మిళ..




విజయవాడ : మాజీ సీఎం వైఎస్ జగన్ ఆస్తులకు సంబంధించి మరో మారు ఏపీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిళ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈసారి ఏకంగా తన బాబాయ్, ఎంపీ వైవి సుబ్బారెడ్డిని టార్గెట్ చేస్తూ షర్మిళ మాట్లాడడం విశేషం. తాను మాట్లాడిన ప్రతి మాటకు కట్టుబడి ఉన్నట్లు, తన బిడ్డలపై ప్రమాణం చేసేందుకు సిద్ధమని, అయితే వైవి సుబ్బారెడ్డి కూడా ప్రమాణం చేసేందుకు సిద్ధమా అంటూ సవాల్ విసిరారు షర్మిళ.నిన్న తన ఎక్స్ ఖాతా ద్వారా వైఎస్సార్ అభిమానులకు మూడు పేజీల లెటర్ విడుదల చేసిన షర్మిళను ఉద్దేశించి ఎంపీ వైవీ సుబ్బారెడ్డి విమర్శలు చేసిన విషయం తెలిసిందే. ఈ విమర్శలపై షర్మిళ మాట్లాడుతూ జగన్ మోచేతి నీళ్లు త్రాగే వారిలో మొదటి స్థానంలో ఎంపీ వైవీ సుబ్బారెడ్డి ఉంటారన్నారు. వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో ఆర్థికంగా బలపడిన నేతలలో సుబ్బారెడ్డి, ఆయన కొడుకు ఉన్నారని, అందుకే జగన్ కు మద్దతుగా మాట్లాడతారని తాను భావించానన్నారు. నిన్న వైవి సుబ్బారెడ్డి మాట్లాడారు..

వివరాలు 2లో..

# టీడీపీ :రూ.100 చెల్లిస్తే రూ.5 లక్షల ప్రమాదబీమా

### సభ్యత్వ నమోదు ప్రారంభం

### టీడీపీ సభ్యత్వ కార్డు ఉంటే సమాజంలో ఓ గౌరవం ఉంటుంది

### ఆ రెండింటి జోలికి వెళ్లొద్దు...



మంగళగిరి : తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభించారు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభమైంది. వాట్సాప్, టెలిగ్రామ్, ఆన్ లైన్‌లో టీడీపీ మెంబర్ షిప్ పొందవచ్చు. అలాగే రెన్యువల్ చేసుకోవచ్చు.తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం 2024-26 ప్రారంభమైంది. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో తన సభ్యత్వాన్ని టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు రెన్యువల్ చేసుకున్నారు. ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పించి తన సభ్యత్వాన్ని సీఎం పునరుద్ధరించుకున్నారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు నుంచి టీడీపీ సభ్యత్వం రెన్యువల్ కార్డును చంద్రబాబు అందుకున్నారు.తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. 100 రూపాయల సభ్యత్వంతో రూ.5 లక్షల మేర బీమా సౌకర్యం కల్పించేలా టీడీపీ సభ్యత్వ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన చంద్రబాబు..అనంతరం హైదరాబాద్ లోని ఎన్టీఆర్ భవన్ లో సభ్యత్వ నమోదు చేయించుకున్న తెలంగాణ నేతలతో వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వం రుసుము ఒక రూపాయి నుంచి ఆరంభమై




## బీఎఫ్ఎస్ఐలో జోరుగా నియామకాలు

### రుణాలకు పెరుగుతున్న డిమాండ్ కారణం


### టీమ్‌లీజ్ నివేదిక

### కొత్త నైపుణ్యాల్లో సిబ్బందికి శిక్షణ ..

హైదరాబాద్: పండుగ సీజన్ నేపథ్యంలో ఆర్థిక లావాదేవీలు, కొనుగోళ్లు గణనీయంగా పెరుగుతున్నాయి. గడిచిన నాలుగు నెలలుగా వ్యక్తిగత రుణాలతో పాటు టూవీలర్లు, కార్లు మొదలైన వాహన రుణాలకు డిమాండు 12 శాతం పెరిగింది. ఈ నేపథ్యంలో సెప్టెంబర్‌లో వినాయక చవితితో మొదలై నవంబర్ వరకు కొనసాగే పండుగల సీజన్‌లో కార్యకలాపాలను సమర్ధమంతంగా నిర్వహించుకునేందుకు బీఎఫ్ఎస్ఐ (బ్యాంకింగ్, ఆర్థిక సేవలు, బీమా) సంస్థలు మరింతగా దృష్టి పెడుతున్నాయి. ఆర్థిక సంస్థలు ఈ బిజీ వ్యవధిలో కస్టమర్లకు మెరుగైన సర్వీసులు అందించగలిగే, డిజిటల్ బ్యాంకింగ్ కార్యకలాపాలు నిర్వహించగలిగే నైపుణ్యాలున్న సిబ్బందిని రిక్రూట్ చేసుకుంటున్నాయి. స్టాఫింగ్ సేవల సంస్థ టీమ్‌లీజ్ నివేదిక ప్రకారం బీఎఫ్ఎస్ఐ రంగంలో

మిగతా..2లో

# స్కిల్స్ యూనివర్సిటీకి 'మేఘా' రూ.200 కోట్లు



### సీఎస్ఆర్ కింద భవనాలు నిర్మించేందుకు సుముఖత

### సీఎం రేవంత్‌రెడ్డితో సంస్థ ప్రతినిధుల సంప్రదింపులు

### ప్రభుత్వంతో ఎంవోయూ

హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం నెలకొల్పిన 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ' భవనాల నిర్మాణానికి మేఘా ఇంజనీరింగ్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ (ఎంఈఐఎస్) సంస్థ ముందుకు వచ్చింది. యూనివర్సిటీ భవన సముదాయం నిర్మాణం కోసం సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధుల నుంచి రూ.200 కోట్లు కేటాయిస్తున్నట్లు ప్రకటించింది. ప్రపంచ స్థాయి లో అధునాతన వసతులు ఉండేలా మేఘా సంస్థ యూనివర్సిటీ భవనాలను నిర్మి స్తుంది. ఈ మేర కు శనివారం సీఎం రేవంత్ రెడ్డితో 'మేఘా'ఎండీ కృష్ణారెడ్డితో పాటు సంస్థ ప్రతినిధుల బృందం సచివాలయంలో సంప్రదింపులు జరిపింది.

మిగతా..2లో

# నాణ్యత పరీక్షలో విఫలమైన 49 ఔషధాలు

మొదటి పేజి తరువాయి

కాల్షియం సప్లిమెంట్ షెల్కాల్ 500, కాంబినేషన్ డ్రగ్ పాన్ డి, విటమిన్ డి 3 టాబ్లెట్లు డ్రగ్ పరీక్షలో విఫలమయ్యాయి.పారాసిటమాల్, ఆక్సిటోసిన్, ఫ్లూకోనజోల్, విటమిన్ డి 3 వంటి సుపరిచిత ఔషధాలతో కలిపి మొత్తం 49 ఔషధ నమూనాలను 'నాట్ ఆఫ్ స్టాండర్డ్ క్వాలిటీ'(%చీూ%)గా గుర్తించారు. సిడిఆర్ఎ తనిఖీ చేసిన సుమారు 3,000 నమూనాల్లో 1.5% మాత్రమే నాసిరకంగా ఉన్నట్లు తేలింది. నాణ్యతా ప్రమాణాలను అందుకోవడంలో విఫలమైన 49 ఔషధాలను నివేదికలో వివరించారు. ఈ జాబితాలో ఆల్కెమ్ హెల్త్ సైన్స్, అరిస్టో ఫార్మాస్యూటికల్స్ మరియు హిందుస్థాన్ యాంటీబయాటిక్స్ వంటి ప్రఖ్యాత కంపెనీలకు చెందిన వివిధ ఉత్పత్తులు ఉన్నాయి.ఇవే నాణ్యత లేని మందులు :టామ్సులోసిన్ అండ్ డుటాస్టరైడ్ టాబ్లెట్స్ (యూరిమాక్స్ డీ).కాల్షియం, విటమిన్ డీ 3 టాబ్లెట్ లు ఐపి (షెల్కాల్ 500),పాంటోప్రజోల్ గ్యాస్ట్రో-రెసిస్టెంట్, డోంపెరిడోన్ దీర్ఘకాలిక విడుదల క్యాప్సూల్స్ ఐపి (పాన్-డి),నాంద్రోలోన్ డెకానోయేట్ ఇంజెక్షన్ ఐపి 25 మి.గ్రా / మి.లీ,న్యూరోటెమ్-ఎన్ టి,సెఫురోక్సిమ్ ఆక్సెటిల్ టాబ్లెట్స్ ఐపి 500 ఎం.జి (జేకేఎంఎస్‌సిఎల్ సప్లై),లోపెరామైడ్ హైడ్రోక్లోరైడ్ టాబ్లెట్స్ ఐపి (జేకేఎంఎస్‌సిఎల్ హస్పటల్ సప్లై),ఫ్లోక్సేజెస్-ఓజెడ్ (ఓఫ్లోక్సాసిన్ ఆర్నిడాజోల్ టాబ్లెట్స్ ఐపి),వింటల్ 40 టాబ్లెట్స్,మోక్సికా -250 (అమోక్సిసిలిన్ డిస్పెర్సబుల్ టాబ్లెట్స్ ఐపి 250 మి.గ్రా),ఫ్రూసెమైడ్ ఇంజెక్షన్ ఐపి 20 మి.గ్రా,క్లోక్సాసిలిన్ సోడియం క్యాప్సూల్స్ ఐపి 250 మి.గ్రా,ఫ్లోరోమెథోలోన్ ఐ డ్రాప్స్ ఐపి,పాన్లిబ్ 40 టాబ్లెట్లు,బి - సిడల్ 625ట్రిప్సిన్, బ్రోమెలైన్ అండ్ రుటోసైడ్ ట్రైహైడ్రేట్ టాబ్లెట్లు (ఫ్లావోషిన్),సి మాంట్ ఎల్సి కిడ్ 60 మి.లీ (మాంటెలుకాస్ట్ అండ్ లెవియోసెటిరిజైన్ డైహైడ్రోక్లోరైడ్ సిరప్),యోగరాజ గుగ్గులు టాబ్లెట్,టెల్మిసార్టన్ ట్యాబ్ ఐపి 40 మి.గ్రా,పాంటోప్రజోల్ బిపి 40 మి.గ్రా.,గ్లిమెపిరైడ్ టాబ్ ఐపి ఉన్నారు.డ్రగ్ కంట్రోలర్ జనరల్ రాజీవ్ సింగ్ రఘువంశీ మాట్లాడుతూ, ఏదైనా నిర్దిష్ట బ్యాచ్ నుండి ఒక ఔషధ నమూనా విఫలమైనంత మాత్రాన ఆ పేరుతో విక్రయించే అన్ని ఉత్పత్తులు నాసిరకంగా ఉన్నాయని అర్థం కాదని,ఎందుకంటే ఆ నిర్దిష్ట బ్యాచ్ మాత్రమే నాసిరకంగా పరిగణించబడుతుందని ప్రజలకు భరోసా ఇచ్చారు. హిందుస్తాన్ యాంటీబయాటిక్స్ కు చెందిన మెట్రోనిడాజోల్ టాబ్లెట్లు, రెయిన్ బో లైఫ్ సైన్సెస్ కు చెందిన డోంపెరిడోన్ టాబ్లెట్లు ఇందులో ఉన్నాయి. కర్ణాటక యాంటీబయాటిక్స్ అండ్ ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్ ఉత్పత్తి చేసే పారాసిటమాల్ టాబ్లెట్లలో నాణ్యతా సమస్యలను కూడా దర్యాప్తులో ఎత్తిచూపారు.కల్తీ ఔషధాలను తయారు చేస్తున్నారన్న ఆరోపణలపై ఔషధ ఉత్పత్తి దారులు స్పందించారు. నాణ్యత లేని ఔషధాలుగా తేలిన బ్యాచ్ లను తాము తయారు చేయలేదని, అవి తమ బ్రాండ్‌తో తయారైన నకిలీ మందులని వారు తెలిపారు. పనికిరాని మరియు హానికరమైన మందుల వాడకం తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీస్తుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరించింది.

### అధికారంలోకి వస్తే, అందరికీ

# ఆదాయపన్ను రద్దు చేస్తా : ట్రంప్

మొదటి పేజి తరువాయి

సుంకాల ద్వారా తిరిగి పొందవచ్చని మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వాదిస్తున్నారు. తన ప్రచారంలో ఎక్కువ భాగం ఇదే ప్రణాళికను వివరిస్తున్నారు. అయితే, ఇది ఆచరణ సాధ్యం కాని, అవాస్తవికమైన ఆలోచన అని ఆర్థిక రంగ నిపుణులు తెలిపారు. ప్రభుత్వ ఆదాయం కోల్పోకుండా, ఆదాయపన్నును రద్దు చేయడానికి ఒకమార్గం ఉందని ట్రంప్ వాదిస్తున్నారు.బ్రోంక్స్ లోని బార్బర్ షాప్ లో ఇటీవల కనిపించిన ట్రంప్, ఆల్ టారిఫ్ ప్లాన్ ను ఏర్పాటు చేయడం ద్వారా ప్రతి అమెరికన్ పౌరుడికి ఫెడరల్ ఆదాయ పన్నులను తొలగించడం సాధ్యమేనని వాదించారు. దీనిని ఎలా సాధించవచ్చని అడిగినప్పుడు, 1800 ల నాటి పన్ను విధానాలను తిరిగి తీసుకురావాలని సూచించారు. "మీకు తెలుసా, పాత రోజుల్లో, మనం తెలివైనవారిగా ఉన్నప్పుడు, 1890 లలో... అమెరికా సాపేక్షంగా అత్యంత ధనిక దేశాలలో ఒకటి. అప్పుడు అన్ని టారిఫ్ లు ఉన్నాయి. ఆదాయపు పన్ను మాత్రం లేదు" అని ఆయన అన్నారు.ప్రస్తుత పరిస్థితిలో, అమెరికన్లకు తమ పన్నులను చెల్లించడం కష్టంగా ఉందని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఆదాయ పన్ను కారణంగా ప్రజలు చనిపోతున్నారని ట్రంప్ అన్నారు. ప్రజల వద్ద పన్ను చెల్లించడానికి డబ్బులు లేవన్నారు. లేదు, "పాత రోజుల్లో, 1890, 1880 లలో మన వద్ద చాలా డబ్బు ఉండేది. అప్పుడు మన సంపదను ఎలా ఖర్చు చేయాలని తెలుసుకోవడం కోసం బ్లూ రిబ్బన్ కమిటీ వంటి కమిటీలను ఏర్పాటు చేయాల్సి వచ్చింది" అని ట్రంప్ వివరించారు. అంత సంపదను ఎలా ఖర్చు చేయాలో అప్పట్లో అమెరికన్లకు తెలియలేదని మాజీ అధ్యక్షుడు పేర్కొన్నారు. ఆ తర్వాత ఆదాయపు పన్ను వ్యవస్థకు వెళ్లామని, దాంతో, ప్రజల వద్ద డబ్బులు మిగలడమే లేదని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఇప్పుడు మళ్లీ పాత విధానానికి వెళ్లాలని సూచించారు.

### విదేశాల్లో ఘనంగా దీపావళి వేడుకలు

# - యూఎస్‌లో అఫీషియల్ హాలీడే..!

భారత్‌లోనే కాకుండా విదేశాల్లో కూడా దీపావళిని ఘనంగా జరుపుకోవడానికి అవకాశం దక్కింది.ఇటీవల,పెన్సిల్వేనియా గవర్నర్ జోష్ షాపిరో సంతకం చేసిన ద్వైపాక్షిక చట్టం తరువాత అమెరికాలోని పెన్సిల్వేనియా రాష్ట్రం దీపావళిని అధికారిక రాష్ట్ర సెలవుదినంగా ప్రకటించింది. ఈ చట్టం వెంటనే అమల్లోకి కూడ వచ్చింది. హిందూ లూనిసోలార్ క్యాలెండర్?లో కార్తీక మాసం 15వ రోజున జరుపుకునే సెలవు దినంగా దీపావళిని ఈ చట్టం పేర్కొంది. అక్టోబర్ 31 నుంచి నవంబర్ 1 వరకు జరిగే దీపావళి వేడుకలు ఈ కొత్త చట్టం ప్రకారం అధికారికంగా గుర్తించిన మొట్టమొదటి వేడుక అవుతుంది.అయితే, ఈ చట్టం పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు లేదా వ్యాపారాలను మూసివేయాల్సిన అవసరం లేదు. కానీ దీపావళి సాంస్కృతిక ప్రాముఖ్యతకు ఈ చట్టం ద్వారా అమెరికాలో బలమైన గుర్తింపు లభించింది.యునైటెడ్ స్టేట్స్‌లో, అనేక రాష్ట్రాలు దీపావళిని అధికారిక సెలవు దినంగా గుర్తించాయి. న్యూయార్క్ గవర్నర్ క్యాథీ హొచుల్ 2023లో న్యూయార్క్ నగర ప్రభుత్వ పాఠశాలలకు దీపావళిని పాఠశాల సెలవు దినంగా ప్రకటించే చట్టంపై సంతకం చేశారు. ప్రతి సంవత్సరం భారతీయ క్యాలెండర్ ఎనిమిదొవ నెల 15వ రోజున, న్యూయార్క్ నగరంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను మూసివేయాలని ఈ కీలకమైన చట్టం నిర్దేశిస్తుంది.

న్యూజెర్సీ : ఇంకా అధికారిక దీపావళి సెలవు చట్టాన్ని ఆమోదించనప్పటికీ, అనేక పాఠశాలలు విద్యార్థులకు ఒక రోజు సెలవు ఇవ్వడం ద్వారా ఈ హిందూ పండుగ ప్రాముఖ్యతను గుర్తించడంలో న్యూజెర్సీ చురుకుగా ఉంది. ముఖ్యంగా, 2023 నాటికి, రాష్ట్రంలో 4.6% నివాసితులు భారత సంతతికి చెందినవారుగా ఉండటంతో ఈ చర్యలకు మద్దతు లభించింది. పెన్సిల్వేనియా :అమెరికాలో దీపావళి పండుగను పబ్లిక్ హాలీడే హోదాతో అధికారికంగా జరుపుకున్న తొలి రాష్ట్రంగా పెన్సిల్వేనియా నిలిచింది. గవర్నర్ జోష్ షాపిరో ఇటీవల సంతకం చేయడం చారిత్రాత్మక చర్యగా అభివర్ణించారు.

యునైటెడ్ కింగ్‌డమ్ : యునైటెడ్ కింగ్ డమ్‌లో దీపావళిని అధికారిక సెలవుదినంగా పేర్కొననప్పటికీ, గణనీయమైన భారతీయ జనాభా కారణంగా ఈ పండుగను అనేక నగరాల్లో సంతోషంగా జరుపుకుంటారు.భారతదేశంలో మాదిరిగానే దీపావళిని ఉత్సాహంగా, స్ఫూర్తితో జరుపుకునే యుకె నగరాల జాబితా ఇక్కడ ఉంది.-లీసెస్టర్-బెల్ ఫాస్ట్-లండన్-ఎడిన్‌బర్గ్-బర్మింగ్ హామ్ ఉన్నాయి.కెనడాలో దీపావళి పబ్లిక్ హాలిడే కాదు. కానీ ఇది ఒక ముఖ్యమైన సాంస్కృతిక వేడుకగా గుర్తించడం జరిగింది. చాలా పాఠశాలలు, పని ప్రదేశాలు ఈ సందర్భాన్ని గుర్తుగా ఆచారాలకు చోటు కల్పిస్తాయి లేదా కార్యక్రమాలను నిర్వహిస్తాయి.

# కొత్తగా నందమూరి బాలకృష్ణ ఓ స్టూడియో

రాష్ట్ర ప్రధాన కార్యదర్శికి పంపినట్లు సమాచారం. శనివారం జరిగే కేబినెట్ సమావేశంలో తెలంగాణ ప్రభుత్వం దీనిపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. నగర శివారు ప్రాంతంలో ఈ స్టూడియోకు భూమి కేటాయించే అవకాశం ఉందని చెప్పుకుంటున్నారు. కేబినెట్ సమావేశం తర్వాత ఈ అంశంపై క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. రాష్ట్ర విభజన జరిగిన తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో స్టూడియోల నిర్మాణం కోసం స్థలాలు కేటాయిస్తామని వై.ఎస్.జగన్ ప్రభుత్వం ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్‌లో బాలయ్యకు జగన్ ప్రభుత్వం 500 ఎకరాల భూమి ఇవ్వబోతోందని అప్పట్లో వార్తలు వచ్చాయి. కానీ, దానికి సంబంధించిన ఎలాంటి అధికారిక సమాచారం బయటికి రాలేదు. ఇప్పుడు తెలంగాణలో బాలకృష్ణ స్టూడియో నిర్మిస్తారని వార్తలు రావడం చర్చనీయాంశంగా మారింది. నందమూరి తారక రామారావు 1976లో రామకృష్ణా సినీ స్టూడియోస్‌ను నిర్మించారు. 'దానవీరశూర కర్ణ' చిత్రంతో ఈ స్టూడియో ప్రారంభమైంది. 2000 సంవత్సరం వరకు అక్కడ షూటింగ్‌లు జరిగాయి. ఎక్కువగా ఎన్టీఆర్, బాలకృష్ణ నటించిన సినిమాల షూటింగ్స్ మాత్రమే అక్కడ జరిగేవి. పాతిక సంవత్సరాలుగా అక్కడ షూటింగ్స్ జరగడం లేదు. బాలకృష్ణకు స్టూడియో నిర్మించాలన్న ఆలోచన ఎప్పటి నుంచో ఉంది. ఇప్పుడు వస్తున్న వార్తలు చూస్తుంటే త్వరలోనే అది కార్యరూపం దాల్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. మరి ఈ వార్తలో ఎంతవరకు నిజం ఉందనేది తెలియాలంటే అధికారిక ప్రకటన వచ్చేవరకు వేచి చూడాల్సిందే.

# వేడెక్కుతున్న ధరలు

మొదటి పేజి తరువాయి




దిగుమతులపైనే ఆధారపడుతోంది.ఈ నేపథ్యంలోనే దేశీయంగానే నూనె గింజలను ఉత్పత్తి చేయాలని కేంద్ర ప్రభుత్వం తీవ్ర కసరత్తులు చేస్తోంది. ఈ నేపథ్యంలోనే నూనె గింజల ఉత్పత్తిని భారీగా పెంచేందుకు వాటిని పండించే రైతులను ఆదుకోవడానికి ప్రభుత్వాలు చేస్తోంది. ఇందులో భాగంగానే ఈ సర్దుబాట్లు అక్టోబరు నుంచి కొత్త సోయాబీన్, వేరుశెనగ పంటలు మార్కెట్‌లోకి రానున్నాయని ప్రభుత్వం ఇప్పటికే తెలిపింది. అయితే దేశంలోని రైతులు పండించిన నూనె గింజలకు మంచి ధర లభించేలా చూడాలంటే ప్రస్తుతం ఉన్న దిగుమతి సుంకాలను అలాగే కొనసాగించడం అవసరమని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి. అంతర్జాతీయంగా ప్రధాన వంట నూనెల ఆయిల్స్ ధరలు భారీగా పెరగడంతో అన్ని వంట నూనెల ధరలను ప్రభావితం చేస్తోంది.

# డిసెంబర్ 1న అమల్లో ... ఏపీలో పెరగనున్న భూముల రిజిస్ట్రేషన్ ఛార్జీలు

మొదటి పేజి తరువాయి

స్టాంపు పేపర్లు అందుబాటులో ఉంచుతామని అధికారులు తెలిపారు. సాధారణంగా పట్టణాల్లో ప్రతి ఏడాది ఆగస్టు 1, గ్రామీణ ప్రాంతాల్లో రెండేళ్లకొకసారి రిజిస్ట్రేషన్ విలువలు సవరిస్తుంటారు. తాజాగా కూటమి ప్రభుత్వం డిసెంబర్ 1 నుంచి కొత్త రిజిస్ట్రేషన్ విలువలు అమలు చేయాలని నిర్ణయించింది.భూముల బహిరంగ మార్కెట్ విలువ, స్థానిక అభివృద్ధి అంశాలను పరిగణనలోకి తీసుకుని రాష్ట్ర ప్రభుత్వం ఆస్తుల రిజిస్ట్రేషన్ విలువలను పెంచుతూ ఉంటుంది. వైసీపీ హయాంలో కొన్నిచోట్ల రిజిస్ట్రేషన్ విలువలు పెంచారు. కూటమి సర్కార్... జాయింట్ కలెక్టర్ స్థాయిలో కమిటీలు ఏర్పాటుచేసి రిజిస్ట్రేషన్ విలువలపై గత రెండున్నర నెలల నుంచి వివరాలు సేకరిస్తోంది. మంత్రులు పయ్యావుల కేశవ్, అనగాని సత్యప్రసాద్ ఈ కమిటీ పరిశీలనలు, రిజిస్ట్రేషన్ విలువల పెంపుపై కసరత్తు చేస్తున్నారు. విలువల పెంపు, తగ్గింపుపై ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. కొత్త రిజిస్ట్రేషన్ ఛార్జీలు 10 నుచి 20 శాతం పెరిగే అవకాశం ఉంది. స్థానిక అంశాలు ఆధారంగా ప్రస్తుత రిజిస్ట్రేషన్ విలువలు ఎక్కువగా ఉంటే తగ్గించే ఛాన్స్ ఉంది. నేషనల్ హైవేలు, గ్రోత్ కారిడార్‌లు, ఇతర అంశాల ప్రతిపాదికన భూముల రిజిస్ట్రేషన్ విలువలు ఖరారు చేయనున్నారు. 2023-24లో దస్తావేజుల రిజిస్ట్రేషన్ తో రూ.10 వేల కోట్ల ఆదాయం రాగా... ఈ ఆర్థిక సంవత్సరంలో అక్టోబరు వరకు రూ.5 వేల కోట్ల ఆదాయం వచ్చిందని రెవెన్యూ అధికారులు తెలిపారు. రెండువారాల్లో అధికారిక సమావేశం జరగబోతుందని, ఆ సమావేశంలో రిజిస్ట్రేషన్ విలువల పెంపుపై స్పష్టత వస్తుందని అధికారులు అంటున్నారు.సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల్లో స్టాంపు పేపర్లను అందుబాటులోకి తీసుకోస్తామని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. ఈ-స్టాంప్ పేపర్ తో పాటు ఫిజికల్ స్టాంపుపేపర్ల ద్వారా రిజిస్ట్రేషన్లను కొనసాగిస్తామన్నారు. రూ.50, రూ.100 స్టాంపు పేపర్లు 10 లక్షలు చొప్పున ప్రతి సబ్‌రిజిస్ట్రార్ ఆఫీసులకు పంపుతున్నామన్నారు.

# పోరాటం కొత్త కాదు

మొదటి పేజి తరువాయి

ఈ నేపథ్యంలో తాజాగా వయనాడ్ నియోజకవర్గ ప్రజలను ఉద్దేశించి ప్రియాంకా గాంధీ ఓ భావోద్వేగభరిత పోస్ట్ చేశారు. ఎన్నికల్లో పోటీ కొత్తేమో గానీ.. ప్రజల తరఫున పోరాటం తనకు కొత్తేమీ కాదని అన్నారు."కొన్ని నెలల క్రితం నేను, మా సోదరుడు రాహుల్‌తో కలిసి మండక్కై, చూరాల్‌మల వెళ్లాను. కొండచరియలు విరిగిపడటంతో ప్రకృతి సృష్టించిన బీభత్సం కారణంగా మీరు ఎదుర్కొన్న నష్టాన్ని, సర్వం కోల్పోయిన మీ ఆవేదనను కళ్లారా చూశా. పిల్లలను కోల్పోయిన తల్లులు, కుటుంబాన్ని కోల్పోయి అనాథలుగా మారిన చిన్నారులను చూశా. ఆ చీకటి రోజుల నుంచి బయటపడి నవశక్తితో మీరు ముందుకు కదిలిన తీరు స్ఫూర్తిదాయకం. నిస్సహాయ స్థితిలోనూ తోటి వారి కోసం మీరు పడిన ఆరాటం.. మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం. ఆ విషాద సమయంలో మీరు చూపించిన అచంచలమైన ధైర్య సాహసాలే.. ఈరోజు నాలో స్ఫూర్తిని నింపాయి. మీ తరపున పార్లమెంటులో ప్రాతినిధ్యం వహించే అవకాశం రావడం గౌరవంగా భావిస్తున్నా""నా సోదరుడికి మీరు ఎంతో ప్రేమను, అభిమానాన్ని పంచారు. అదే ప్రేమను నాపైనా కురిపిస్తారని ఆశిస్తున్నా. చట్టసభలో మీ గళాన్ని వినిపించే అవకాశం ఇవ్వాలని కోరుకుంటున్నా. చిన్నారుల భావి భవిష్యత్తు, మహిళల శ్రేయస్సు కోసం నా శక్తికి మించి కృషి చేస్తానని మాటిస్తున్నా. ప్రజాప్రతినిధిగా పోటీ చేసే ఈ ప్రయాణం నాకు కొత్త కావొచ్చు. కానీ, ప్రజల తరఫున గళం వినిపించేందుకు చేసే పోరాటం మాత్రం కొత్త కాదు. ఈ ప్రయాణంలో మీరంతా నాకు మార్గదర్శకంగా నిలుస్తారని ఆశిస్తున్నా" అని ప్రియాంకా గాంధీ రాసుకొచ్చారు.ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో వయనాడ్ నుంచి పోటీ చేసిన రాహుల్‌గాంధీ.. సీపీఐ నాయకురాలు అన్నీరాజాపై 3.6 లక్షల ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. రాహుల్ రాజీనామాతో జరుగుతోన్న ఉప ఎన్నికలో ప్రియాంకాగాంధీ కాంగ్రెస్ తరఫున పోటీకి దిగారు. కేరళలో పాలక్కాడ్, చెలక్కర అసెంబ్లీ స్థానాలతోపాటు వయనాడ్ లోక్‌సభ ఉప ఎన్నిక నవంబర్ 13న జరగనుంది. నవంబర్ 23న ఫలితాలు వెల్లడి కానున్నాయి.

# నేను ప్రమాణం చేస్తా.. మీరు చేస్తారా..

మొదటి పేజి తరువాయి

రేపు సాయి రెడ్డి కూడా మాట్లాడతారంటూ షర్మిళ వ్యాఖ్యానించారు.తన లెటర్లో రాసిన ప్రతి విషయము వాస్తవమని, తన బిడ్డలపై ప్రమాణం చేసేందుకు తాను సిద్ధంగా ఉన్నట్లు, అలాగే వైవి సుబ్బారెడ్డి కూడా అదే రీతిలో ప్రమాణం చేసేందుకు సిద్ధంగా ఉన్నారా అంటూ సవాల్ విసిరారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆఖరి రోజులలో ఆస్తి మొత్తం సమానంగా అందరికీ పంచాలని చెప్పిన విషయాన్ని జగన్ విస్మరించారన్నారు. ఎంపీ వైవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఆస్తులు జగన్ కు సంబంధించినవి కాబట్టి జైలుకు వెళ్లారని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అయితే ఆస్తులు తన పేరుపై గల భారతి కూడా జైలుకు వెళ్లాలి కదా.. ఆస్తులు ఉన్నంత మాత్రాన, జైలుకు వెళ్తారా అంటూ షర్మిళ ప్రశ్నించారు.తమ ఆస్తులకు వివాదంపై షర్మిళ మాట్లాడుతూ తీవ్ర కన్నీటి పర్యంతమయ్యారు. తనను టార్గెట్ చేసి, వైసీపీ నేతలు కామెంట్స్ చేస్తున్నారని, అదే తన తండ్రి వైఎస్సార్ జీవించి ఉంటే తమకు ఈ స్థితి వచ్చేదా అంటూ షర్మిళ కన్నీటితో మాట్లాడారు. ఏకంగా తల్లి, చెల్లిపై కేసులు వేసిన ఘనత జగన్ కే దక్కుతుందని, తనకు ఆస్తులు ముఖ్యమంటూ వైవి సుబ్బారెడ్డి చేసిన కామెంట్స్ పట్ల షర్మిళ ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ జైలుకు వెళ్ళిన సమయంలో తనతో పాటు, తల్లి విజయమ్మ పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేశామని, అ కష్టాన్ని నేడు వైసీపీ నాయకులతో పాటు, మాజీ సీఎం జగన్ మరచిపోయారన్నారు. తన అన్న కోసం ప్రాణాలు కూడా అర్పించేందుకు సిద్ధమైతే, తన కోసం జగన్ ఒక్క పని చేశారా అంటూ షర్మిళ ప్రశ్నించారు.కాగా మీడియాతో మాట్లాడుతూ షర్మిళ కన్నీటి పర్యంతం కావడం, అలాగే తనకు జగన్ అంటే ఇష్టమని, తానెప్పుడూ తన అన్న కుటుంబం బాగుండాలని కోరుకుంటానంటూ చెప్పడం విశేషం.

# టీడీపీ :రూ.100 చెల్లిస్తే రూ.5 లక్షల ప్రమాదబీమా

మొదటి పేజి తరువాయి



తెలుగుదేశం పార్టీ సభ్యత్వం రుసుము ఒక రూపాయి నుంచి ఆరంభమై 100 రూపాయలకు చేరిందని చంద్రబాబు అన్నారు. టీడీపీ మెంబర్ షిప్ తీసుకోవడం సమాజంలో ఒక గౌరవం, గుర్తింపుగా మారిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభమైందని తెలిపారు."అన్ని వర్గాలకు సముచిత స్థానం ఇచ్చిన రాజకీయ విశ్వవిద్యాలయం తెలుగుదేశం పార్టీ. కొన్ని కుటుంబాలకు పరిమితమైన అధికారం పదవులను అందరికీ అందేలా చేసింది టీడీపీ. కార్యకర్తల అభిప్రాయాలు తీసుకుని కమిటీలను నియమించాం. ప్రమాదాలు, ముఠా కక్షలకు కార్యకర్తలు బలైతే.. వారి పిల్లలను చదివించేందుకు ఒక స్కూల్ ఏర్పాటుచేసి, స్వచ్ఛందంగా నిర్వహిస్తున్న పార్టీ తెలుగుదేశం" - సీఎం చంద్రబాబు

రూ.100 లతో రూ.5 లక్షల ప్రమాద బీమా... టీడీపీ సభ్యత్వం నమోదులో రూ.లక్ష కట్టిన వారికి శాశ్వత సభ్యత్వం అందించనున్నారు. రూ.100 చెల్లించి సభ్యత్వం తీసుకొన్న వారికి..గతంలో రూ.2 లక్షలుగా ఉన్న ప్రమాద బీమా సదుపాయాన్ని రూ.5 లక్షలకు పెంచారు. అలాగే టీడీపీ సభ్యత్వ కార్డు ఉన్న వ్యక్తి మరణించిన రోజే అంత్యక్రియలకు రూ.10 వేలు అందించనున్నారు. దీంతో పాటు కార్యకర్తల కుటుంబాలకు విద్య, వైద్యం, ఉపాధి కోసం పార్టీ సాయం అందిస్తుంది. ఈ నేపథ్యంలో సభ్యత్వ నమోదును ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని నేతలు, కార్యకర్తలు రికార్డు స్థాయిలో నిర్వహించాలని సీఎం చంద్రబాబు సూచించారు.

సభ్యత్వ నమోదు ఎలా?.. టీడీపీ సభ్యత్వాన్ని మొబైల్ ఫోన్ లేదా కంప్యూటర్ నుంచి... వాట్సాప్ ద్వారా అయితే https://bit.ly/4eK2Lj5 లింక్ ను ఉపయోగించి పొందవచ్చని, లేదా https://telugudesam.org/membership-2024-26/ వెబ్ సైట్ లింక్ ద్వారా ఆన్ లైన్లోనే తీసుకోవచ్చని వివరించారు.పాత సభ్యత్వాన్ని రెన్యువల్ చేసుకోవచ్చు.



### జగన్ ఎప్పుడూ అలా చేయలేదు

# - జగన్ రూటే సెపరేటు!

విజయవాడ : పరామర్శలు, ఓదార్పులలో వైసీపీ అధినేత, మాజా ముఖ్యమంత్రి జగన్ మాస్టర్స్ డిగ్రీ చేసి ఉంటారు. ఆయన ప్రతి పరామర్శ, ప్రతి ఓదార్పు రాజకీయ ప్రయోజనంతోనే ముడిపడి ఉంటుంది. అసలు జగన్ రాజకీయ ప్రస్థానం ఇలాంటి పరామర్శలతోనే ప్రారంభమైందని చెప్పవచ్చు. తండ్రి వైఎస్ రాజశేఖరరెడ్డి మరణం తరువాత కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చి వైసీపీ పార్టీని ఏర్పాటు చేసిన జగన్.. తన తండ్రి మరణాన్ని తట్టుకోలేక మరణించిన వారి కుటుంబాలను ఓదార్చడానికి అంటూ ఓదార్పు యాత్ర చేపట్టారు. అది సుదీర్ఘంగా సాగింది. రోజులు, వారాలు, నెలలు కాదు ఏళ్ల తరబడి సాగింది. సాధారణంగా ఎవరయినా చనిపోతే వారి ఆత్మీయులు వెంటనే వెళ్లి ఆ కుటుంబ సభ్యులను పరామ ర్శించి ఓదార్చి వస్తారు. కానీ మనిషి పోయిన ఏళ్ల తరువాత వెళ్లి పరామర్శ చేసి వస్తే ఏమనాలి. అసలు ఎవరు ఎవరిని పరామర్శిస్తున్నారన్న కన్ఫ్యూజన్ ఏర్పడేలా జగన్ ఓదార్పు యాత్ర సాగింది. ఎన్నికలలో మైలేజ్ కోసమే అన్నట్లుగా ఆయన అప్పట్లో చేపట్టిన ఓదార్పు యాత్రలు ఫలితాన్ని ఇవ్వలేదు. 2014 ఎన్నికలలో ఆయన పరాజయం పాలయ్యారు. అది వేరే సంగతి. ఇప్పుడు జగన్ మళ్లీ ఓదార్పు లేదా పరామర్శ యాత్రలు చేస్తున్నారు. 2024 ఎన్నికలలో వైసీపీ ఘోరంగా పరాజయం పాలైంది. కనీసం విపక్ష హోదా కూడా ఆ పార్టీకి దక్కలేదు. ఇప్పుడు అధికారం లేకపోవడంతో జగన్ మళ్లీ ఓదార్పు యాత్రలపై దృష్టి పెట్టినట్లు కనిపిస్తోంది. ఎక్కడ ఎవరు ఏ కారణంతో చనిపోయినా జగన్ వెంటనే అక్కడ వాలిపోతున్నారు. నెత్తిన చేతులు పెట్టి, అలింగనం చేసుకుని మృతుల కుటుంబీకులను ఓదారుస్తున్నారు. పనిలో పనిగా అధికార తెలుగుదేశం కూటమి ప్రభుత్వంపై విమర్శలూ గుప్పించేస్తున్నారు. అలాగే గతానికి భిన్నంగా తన ఓదార్పు సందర్భంగా బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం ప్రకటిస్తున్నారు. అయితే ఆయన ప్రకటన అయితే చేస్తున్నారు కానీ.. ఆ సాయం తక్షణం అందించడం లేదు. సాధారణంగా ఎవరైనా ఓదార్పు, పరామర్శకు వచ్చిన సమయంలో బాధిత కుటుంబానికి చేయదలచుకున్న సాయం చేసి వస్తారు. అయితే జగన్ రూటే సెపరేటు.. ఆయన ఘనంగా ప్రకటన అయితే చేస్తారు.. అయితే ఆ ఆర్థిక సాయం ఎప్పుడు అందుతుంది అన్న ప్రశ్నకు మాత్రం సమాధానం ఉండదు. ఎనన్నికలలో పరాజయం తరువాత తాడేపల్లి ప్యాలెస్ ను వదిలి ఎక్కువగా బెంగళూరులోనే మకాం ఉంటున్న జగన్ మోహన్ రెడ్డి ఏపీకి ఓదార్పుపర్యటనలకు మాత్రమే వస్తున్నారు. ఇటీవల గుంటూరులో మరణించిన మహిళ కుటుంబాన్ని పరామర్శించారు. ఆ సందర్భంగా ఆ కుటుంబానికి పది లక్షల రూపాయల మాటసాయం ప్రకటించారు. అందుకు సంబంధించిన చెక్కు మాత్రం అందించలేదు. అలాగే అ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం కూటమి సర్కార్ అధికార పగ్గాలు చేపట్టిన తరువాత ఏపీలో 77 మంది అత్యాచారానికి గురయ్యారనీ, వారందరికీ పది లక్షల చొప్పున ఆర్థిక సాయం అందిస్తాననీ కూడా ప్రకటించేశారు. అయితే ఆ ఆర్థిక సాయం ఎప్పుడు ఎక్కడ ఎలా ఇస్తారో మాత్రం చెప్పలేదు. విజయనగరం జిల్లాలో డయేరియా కారణంగా మరణించిన వారి కుటుంబాలకు రెండు లక్షల రూపాయల సాయం ప్రకటించేశారు. అంతకు ముందు విజయవాడ వరద బాధితుల కోసం కోటి రూపాయలు ప్రకటించారు. ఇలా ఆయన సాయం ప్రకటనలకే పరిమితమైంది కానీ బాధితులకు అందిన దాఖలాలు కనిపించడం లేదు. నిజానికి ఇచ్చే ఉద్దేశం ఉంటే ప్రకటనతో పాటే సాయం కూడా అందజేయాలి. కానీ జగన్ ఎప్పుడూ అలా చేయలేదు. ఆయన ఓదార్పు పరామర్శ అంతా ఉత్తుత్తి సాయం ప్రకటనలు.. ఊకదంపుడు ప్రసంగాలతోనే సరిపోతుంది.

# బీఎఫ్‌ఎస్‌ఐలో జోరుగా నియామకాలు




రిటైల్ రుణాలు, సూక్ష్మ రుణాల సంస్థలు (ఎంఎఫ్ఐ), పేమెంట్ సేవల విభాగాల్లో భారీగా ఉద్యోగావకాశాలు ఉంటున్నాయి. పండుగ సీజన్ దన్నుతో జూలై-నవంబర్ మధ్య కాలంలో ఈ విభాగాల్లో కొలువులు సంఖ్య 12,000 నుంచి 19,000కు పెరిగే అవకాశం ఉందని టీమ్‌లీజ్ పేర్కొంది. అందరినీ ఆర్థిక సేవల పరిధిలోకి తేవడం, చిన్న మొత్తాల్లో రుణాలివ్వడంపై మైక్రోఫైనాన్స్ ప్రధానంగా దృష్టి పెడుతుండటంతో ఎంఎఫ్ఐ సర్వీసులకు డిమాండ్ 25 శాతం పెరుగుతుందని తెలిపింది. అలాగే, పేమెంట్ సర్వీసుల్లో హైరింగ్ 41 శాతం పెరుగుతుందని, క్రెడిట్ కార్డుల విభాగంలో జాబ్ ఓపెనింగ్స్ 32 శాతం పెరుగుతాయని టీమ్‌లీజ్ వివరించింది.

### కొత్త నైపుణ్యాల్లో సిబ్బందికి శిక్షణ ..

ఆర్థిక సేవల సంస్థలు కేవలం సిబ్బంది సంఖ్యను పెంచుకోవడమే కాకుండా బిజీ సీజన్‌లో మార్కెట్ డిమాండ్‌కి తగ్గ సేవలందించేలా ప్రస్తుత ఉద్యోగులకు కూడా కొత్త నైపుణ్యాల్లో శిక్షణనివ్వడంపైనా దృష్టి పెడుతున్నాయి. "ఎప్పుడైనా సరే పండుగ సీజన్‌లో బీఎఫ్ఎస్ఐపై అధిక ఒత్తిడి ఉంటుంది. అయితే, ఈ ఏడాది నిపుణులైన ఉద్యోగులకు డిమాండ్ అసాధారణంగా పెరిగింది. రిటైల్ రుణాల నుంచి పేమెంట్ సేవల వరకు ఈ పరిశ్రమలో వేగంగా మార్పులు చోటు చేసుకుంటున్నాయి. మా డేటా ప్రకారం కంపెనీలు కూడా పరిస్థితులకు తగ్గట్లే స్పందిస్తున్నాయి. కీలకమైన ఈ సీజన్‌లో నిరంతరాయ సేవలు అందించేందుకు సిబ్బందిని పెంచుకుంటున్నాయి. అలాగే ఉద్యోగులకు కొత్త నైపుణ్యాల్లో శిక్షణ కల్పించడంపై దృష్టి పెడుతున్నాయి" అని టీమ్‌లీజ్ సర్వీసెస్ వీపీ కృష్ణేందు చటర్జీ తెలిపారు.

# స్కిల్స్ యూనివర్సిటీకి 'మేఘా' రూ.200 కోట్లు

మొదటి పేజి తరువాయి

ముఖ్యమంత్రితో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్ర మార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, ఉత్తమ్‌కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీ అనిల్ కుమార్‌యాదవ్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. అకడమిక్ బిల్డింగ్, వర్క్ షాపులు, తరగతి గదులతో పాటు హాస్టల్ భవనాలు నిర్మిస్తామని కంపెనీ ఎండీ కృష్ణారెడ్డి తెలిపారు. ఇప్పటికే ఆర్కిటెక్ట్‌లతో తయారు చేయించిన యూనివర్సిటీ భవన నిర్మాణ నమూ నాలను, డిజైన్లను ఈ సమావేశంలో ప్రదర్శించారు. వారం రోజుల్లోగా భవన డిజైన్లకు తుది రూపు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. నవంబర్ 8వ తేదీ నుంచి వర్సిటీ భవనాల నిర్మాణ పనులు ప్రారంభించేలా ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రభుత్వం తరఫున అవసరమైన సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ నేపథ్యంలో యూనివర్సిటీ




భవనాల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వంతో మేఘా సంస్థ శనివారం అవగాహన ఒప్పందం (ఎంవోయూ) చేసుకుంది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ వీఎల్‌వీఎస్ఎస్ సుబ్బారావు సమక్షంలో ఎంవోయూపై సంతకాలు జరిగాయి. హైదరాబాద్ శివారులోని కందుకూరు మండలం మీర్‌ఖాన్‌పేటలో 57 ఎకరాల విస్తీర్ణంలో యూనివర్సిటీ నిర్మాణానికి సీఎం రేవంత్ ఇటీవల భూమి పూజ చేసిన సంగతి తెలిసిందే.

## నవ్యాంధ్ర దివ్యాంగుల సేవ సమితి

# ప్రధాన కార్యదర్శిగా తవ్వా బ్రహ్మారెడ్డి



పొదిలి /అక్టోబర్ 27(జనం రిపోర్టర్): నవ్యాంధ్ర దివ్యాంగుల సేవా సమితి జనరల్ బాడీ మీటింగ్ 27.10.2024 వ తేదీన ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో నవ్యాంధ్ర దివ్యాంగుల సేవా సమితి ఫౌండర్ నరసింహారావు అధ్యక్షత వహించారు ఈ కార్యక్రమంలో గతంలో జరిగిన అంశాల గురించి జరగబోయే అంశాల గురించి అనే అంశాల పరిగణంలోకి తీసుకొని సమితి మునపటిలా దివ్యాంగుల అందరికీ అందుబాటులో ఉండేందుకు కొందరి సభ్యులను తొలగించుట మరియు దివ్యాంగుల పట్ల ఆసక్తి ఉన్న వారికి మొదటి అవకాశం కల్పించుట లాంటి అంశాల గురించి చర్చించడం జరిగింది. ఇందులో భాగంగా దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ లో వాలంటీర్ గా పని చేస్తూ దివ్యాంగుల పట్ల తనకున్న అంకిత భావాన్ని చాటుకున్న తవ్వా బ్రహ్మ రెడ్డి గారిని నవ్యాంధ్ర దివ్యాంగుల సేవా సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కార్యవర్గ సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో నవ్యాంధ్ర దివ్యాంగుల సేవాసమితి ఫౌండర్ నరసింహారావు, ఆంజనేయులు, నాగమల్లేశ్వరి, శ్రీను తదితరులు పాల్గొన్నారు

## ప్రతి విద్యార్థికి అపార్ కార్డు

## అపార్ కార్డుతో విద్యార్థులకు బహుళ ప్రయోజనాలు




నార్పల /అక్టోబర్ 27(జనం రిపోర్టర్): వన్ నేషన్, వన్ పర్సన్ కార్యక్రమంలో భాగంగా ప్రతి విద్యార్థికి అపార్ కార్డు ఇవ్వాలని ప్రభుత్వం సంకల్పించిందని స్థానిక ప్రభుత్వ బాలుర ప్రధానోపాధ్యాయులు రవి కిరణ్ తెలిపారు. ఇందులో భాగంగానే 9,10 తరగతి విద్యార్థుల రికార్డులను సరి చేస్తున్నామని తెలిపారు. విద్యార్థుల స్కూలు రికార్డుల్లో పుట్టిన తేదీకి, విద్యార్థి ఆధార్ కార్డు లో పుట్టిన తేదీలో తేడాలు ఉన్నాయని అన్నారు. 10వ తరగతిలో 97 మంది విద్యార్థులు ఉంటే 17 మంది విద్యార్థుల రికార్డులు మాత్రం సరిగా ఉన్నాయని మిగిలిన విద్యార్థుల పుట్టిన తేదీల్లో పొరపాట్లు ఉన్నాయని హెచ్ఎం తెలిపారు. అపార్ కార్డు వల్ల విద్యార్థులకు భవిష్యత్తులో బహుళ ప్రయోజనాలు ఉంటాయని, విద్యార్థులకు ఇచ్చే అపార్ కార్డులో విద్యార్థికి చెందిన సమగ్ర సమాచారం ఉంటుందని, విద్యార్థుల తల్లిదండ్రులు వారి పిల్లల ఆధార్ కార్డులను సరి చేసుకోవాలని హెచ్ఎం రవికుమార్ కోరారు.

## గూగూడు లో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం



నార్పల /అక్టోబర్ 27(జనం రిపోర్టర్): మండలంలోని గూగూడు లో టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరసానాయుడు, టిడిపి సీనియర్ నాయకురాలు బండారు లీలావతి, టిడిపి జిల్లా నాయకులు ఆలం వెంకట్ నరసా నాయుడు సారథ్యంలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల వ్యాప్తంగా ఉన్న టిడిపి నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరసానాయుడు మాట్లాడుతూ.. లక్ష్యానికి మించి సభ్యత్వ నమోదు చేద్దామని, ఈ కార్యక్రమంలో అందరం కలిసికట్టుగా పని చేద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మదమంచి ప్రతాప్ చౌదరి, మైనారిటీ నాయకులు షేక్ జాఫర్ వలి, కుళ్లాయి స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ తలారి రాజన్న, పిట్టు రంగారెడ్డి, ఎర్రి నాగప్ప, దారపునేని చంద్రబాబు, మిద్ది రాజశేఖర్, రాఘవ నాయుడు, పూజారి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ పార్టీ చేసిన పోరాటం పాలించింది రెవిన్యూ డివిజన్ ఆమోదించినందుకు ప్రభుత్వం కు ధన్యవాదములు

డా జాడి రామరాజు నేత



ఏటూరునాగారం /అక్టోబర్ 27(జనం రిపోర్టర్): ఏటూరునాగారం మండల కేంద్రంలో బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతి నిది డా జాడి రామరాజునేత మాట్లాడుతూ ఏటూరునాగారంకన్నాయిగూడెం బీజేపీ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ఏటూరునాగారం రెవిన్యూ డివిజన్ గురించి బీజేపీ పార్టీ నాయకులు కార్యకర్తలు అందరి సహకారం తో ముందుకు వెళ్ళాం కాబట్టే ఈ రోజు ఏటూరునాగారం రెవిన్యూ డివిజన్ కు కేబినెట్ మంత్రి వర్గంఆమోదం పొందిందని బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి డా జాడి రామరాజు నేత అన్నారు అదేవిదంగా మాట్లాడుతూ నాటి కెసిఆర్ ప్రభుత్వం బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో అనేక దాపాలుగా నిరచన తెల్పినప్పటికి కూడా పట్టించుకోకుండా ఉండడం వలన 2023 సెప్టెంబర్ 27 మరియు సెప్టెంబర్ 28 రోజున నిరాహార దీక్ష చెయ్యడం తోని నాటి ప్రభుత్వం దిగొచ్చి అక్టోబర్ 7/ 2023 రోజున ఏటూరునాగారం రెవిన్యూ డివిజన్ ప్రకటిస్తూ గెజిట్ జరిచేయ్యడం జరిగింది కానీ రెవిన్యూ డివిజన్ ఆమోదం కోసం అనేక విధాలుగా నిరచన తెలియపర్చడం వలన ఒక్క సంత్సరం 18 రోజుల తర్వాత రెవిన్యూ డివిజన్ రాష్ట్ర కేబినెట్ మంత్రి వర్గం ఏమోదించడం సంతోషంగా ఉన్నదని బీజేపీ పార్టీ నాయకునిగా రెవిన్యూ డివిజన్ కోసం పోరాడి నిరాహార దీక్ష చేసి సాధించిన నాయకునిగా సంతోషం గా ఉన్నదని అన్నారు అదేవిదంగా నాతో పాటు రెవిన్యూ డివిజన్ కోసం నిరాహార దీక్షలో పాల్గొన్న బీజేపీ నాయకులు గండేపల్లి సత్యం వావిలాల జనార్దన్ ఎల్కపల్లి శ్రీనివాస్ గద్దల హరిబాబు గద్దల ప్రణయ్ కర్నె సంపత్ మహేందర్ రెడ్డి చక్రి మహిళా నాయకులు ఈకా మహాలక్ష్మి పలుక గంగ గండేపల్లి రజిని వావిలాల ప్రేమలత కుమ్మరి సత్యం జాడి హరీష్ ఆకుల సత్యం భద్రయ్య గడ్డం శ్రీను అచ్చె రాజేందర్ ప్రసాద్ నాతో రెవిన్యూ డివిజన్ కోసంనిరాహార దీక్షలో పాల్గొన్న అందరికి పేరు పేరు నా ధన్యవాదములు తెలియచేస్తున్నాము

## గురుకుల కళాశాల ప్రిన్సిపల్ పై

# తక్షణం చర్యలు చేపట్టాలి

గిరిజన సంఘం డిమాండ్




రాజవొమ్మంగి,అక్టోబర్ 27 జనం రిపోర్టర్: అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలో స్థానిక గురుకుల బాలికల పాఠశాల విద్యార్థులకు వండి పెట్టాల్సిన బియ్యాన్ని అక్రమంగా తలించేందుకు నిల్వచేసిన రాజవొమ్మంగి గురుకుల కళాశాల ప్రిన్సిపల్ పై ఉన్నత అధికారులు తక్షణం చర్యలు చేపట్టాలని గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు శనివారం డిమాండ్ చేశారు. శనివారం అయన కళాశాలను సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడారు వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు సమస్యలను గిరిజన సంఘం దృష్టికి తీసుకువచ్చారు. కళాశాల ప్రిన్సిపల్ తమచే బియ్యం బస్తాలు మోయించారని, పూర్తిస్థాయిలో అధ్యాపకులు లేరని, ప్రాక్టికల్ కు సంబంధించిన నోటు పుస్తకాలు లేక ఇబ్బందులు పడుతున్నామని ఆర్ఓ ప్లాంట్ పనిచేయటం లేదని, వాటర్ సమస్య తదితర విషయాలు విన్నవించారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లతా రామారావు మాట్లాడుతూ విద్యార్థులతో బియ్యం బస్తాలు మోయించడం ఏమిటని ప్రశ్నించారు, విద్యార్థులకు సక్రంగా మెనూ అమలు అవ్వడం లేదని, కళాశాల ప్రిన్సిపల్ విద్యార్థులు బాగోగులు చూసుకునే దాంట్లో పూర్తిగా విఫలమయ్యారని తక్షణం ప్రిన్సిపాల్ పై చర్యలు చేపట్టాలని లేకుంటే ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట గిరిజన సంఘం మండల అధ్యక్షులు కుంజం జగన్నాథం, టి.శ్రీను, తదితరులు ఉన్నారు.

## ఉద్యమ కారులకు ఇచ్చిన మాట నిలబెట్టు కోవాలి



హసన్ పర్తి మండలం /అక్టోబర్ 27(జనం రిపోర్టర్): తెలంగాణ సాధనలో ఉద్యమకారులే పునాది రాళ్ళు. రాష్ట్రం సాధించిన నుండి రెండు సార్లు రాష్ట్రాన్ని పాలించిన పాలకులు ఉద్యమకారుల పేరెత్తకుండా. పాలించి ఇప్పుడు ఫాం హౌస్ లకి పరిమితమయ్యారు.. ఉద్యమమే ఊపిరిగా ఫోరం ఏర్పాటు చేసిన ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ 33 జిల్లాలు కలియతిరిగి ఉద్యమకారుల హక్కుల.కోసం ఆనాటి మల్కాజిగిరి ఎంపీ రేవంత్ రెడ్డి కి వినతి పత్రం ఇచ్చినా మరుక్షణమే కాంగ్రెస్ అధిష్ఠానం దృష్టికి తీసుకువెళ్లి తుక్కుగూడ బహిరంగ సభలో తెలంగాణ ఇచ్చినా తల్లి సోనియమ్మ తో ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం ఇస్త అని మాట ఇచ్చారు కనుక అట్టి మాటకు ఆకర్షితులమై కాంగ్రెస్ పార్టీ గెలుపులో ముందు వరుసలో ఉన్నది ఉద్యమకారులే కాబట్టి ఇచ్చినా మాట ప్రకారం 250 గజాల ఇంటి స్థలం తో పాటు నిర్మాణానికి 5 లక్షలు. ప్రతి నెల 25 వేల ఫించన్. బస్ రైల్వే పాస్. హెల్త్ కార్డు. గుర్తింపు కార్డు. మరియు ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చెయ్యాలని ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి మేనిఫెస్టో కమిటీతో చర్చించి సత్వరమే న్యాయం. చెయ్యాలి. లేని పక్షంలో మరో పోరాటానికి సిద్ధంగా ఉన్నాం రాష్ట్ర సాధనలో ఎలా ఉద్యమాలు చేసామో ఇప్పుడు మా హక్కుల కోసం మరో పోరాటాన్ని సైనికుల్లా కథం తొక్కుతం అని వర్ధన్నపేట నియోజకర్గ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు. చిలువేరు రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హనుమకొండ జిల్లా అధ్యక్షులు బాషబోయిన రవీందర్ యాదవ్. మండల అధ్యక్షులు బుర్ర రవీందర్ గౌడ్. జిల్లా మీడియా అధికార ప్రతినిధి రామంచ మధుకర్. మాజీ కో ఆప్షన్ అక్బర్. ఉద్యమకారులు భిక్షపతి. సంతోష్. రాజు. సాయి. తదితరులు పాల్గొన్నారు

# విస్తృతంగా జరుగుతున్న టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం



కనిగిరి /అక్టోబర్ 27(జనం రిపోర్టర్): నియోజకవర్గం చేపట్టిన తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఆరు మండలాల్లో విస్తృతంగా జరుగుతుంది. స్థానిక అమరావతి గ్రౌండ్స్ లో శనివారం స్థానిక శ్యాసన సభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సభ్యత్వ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ పాటికే నియోజకవర్గంలోని పలువురు ఒకొక్కరు లక్ష రూపాయలు చెల్లించి శ్యాస్వతంగా సభ్యత్వాన్ని పొందటం జరిగింది. అంతే కాకుండ కనిగిరి, హనుమంతునిపాడు, వెలిగండ్ల, సిఎస్ పురం, పామూరు, పిసి పల్లి మాడలాల్లో ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు చురుగ్గా చేయిస్తున్నారు. గతంలో సభ్యత్వంతీసుకున్న వారు పలువురు మరణించడంతో వారికీ ఉగ్రనరసింహారెడ్డి భీమా మొత్తన్ని అందించడంతో. కార్యకర్తలలోకూడ దీనిపై ధీమా వెర్పడింది. పార్టీ కార్యకర్తలకు ఏదైనా ప్రమాదం జరిగితే లేదా దురద్రుష్టవశాత్తు ప్రాణనష్టం సంభవించిన వారికీ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని భరోసా కలిపిస్తున్నారు

## అభిమానుల ఆదరాభిమానాలను మరువలేను

**దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే మాజీ జడ్పీ చైర్పర్సన్ కొత్తకోట సీత దయాకర్ రెడ్డి**

**ఉమ్మడి మండలాల్లో కొత్తకోట సీతమ్మ జన్మదిన వేడుకలు**



ఆత్మకూర్ అమరచింత వనపర్తి జిల్లా /అక్టోబర్ 27(జనం రిపోర్టర్): అభిమానులు తనపై చూపిస్తున్న ఆదరాభిమానాలను ఎప్పటికీ మరిచిపోనని దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే పాలమూరు మాజీ జడ్పీ చైర్పర్సన్ కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి అన్నారు. సీతమ్మ జన్మదిన వేడుకలను ఆదివారం వనపర్తి జిల్లా ఉమ్మడి అమరచింత, ఆత్మకూరు మండల కేంద్రాల్లో అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఆత్మకూర్ అమరచింత ప్రభుత్వ ఆసుపత్రుల్లో సీత దయాకర్ రెడ్డి రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. పట్టణంలోని శిరిడి సాయిబాబా దేవాలయంలో ఆమె ప్రత్యేక పూజలు చేసి పండితుల నుండి ఆశీర్వాదాలు తీసుకున్నారు. అనంతరం సాయిబాబా దేవాలయంలో అభిమానులు ఏర్పాటుచేసిన భారీ కేకును సీతమ్మ కట్ చేశారు. అభిమానులు శాలువా పూలమాలతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అక్కడి నుండి సీతమ్మ అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలోని పాత బస్టాండులో అభిమానులు ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో పాల్గొన్నా. ఈ సందర్భంగా అభిమానులు భారీ కేకులు తీసుకురాగా ఆమె కేకులు కట్ చేసి అభిమానులకు కృతజ్ఞతలు. అనంతరం సీతమ్మ మాట్లాడుతూ తన భర్త మక్తల్ మాజీ ఎమ్మెల్యే దివంగత నేత కొత్తకోట దయాకర్ రెడ్డి పై చూపిన అభిమానాలు మరువలేమన్నారు అది అభిమానం తలపై చూపిస్తున్న అభిమానులను జీవితంలో మర్చిపోనని అన్నారు. ఈ కార్యక్రమంలో సీతమ్మ అభిమానులు బాలకృష్ణారెడ్డి మాజీ ఎంపిటిసి తిరుమలేష్, మొగిలి గంగాధర్ గౌడ్ ఎస్.టి.డి శ్రీనివాసులు కోట్ల వెంకటేష్ గాలి పంపు శ్రీను సాకలి నరసింహులు యోబు చంద్ర గట్టు రవి తోపాటు పెద్ద ఎత్తున అభిమానులు పాల్గొన్నారు.

## పేదలకు కొండంత ఆసరాగా సియం రిలీఫ్ ఫండ్

**సబ్ లీడ్ ?? సియంఆర్ ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఉగ్ర**



కనిగిరి /అక్టోబర్ 27(జనం రిపోర్టర్): ఆపద సమయాల్లో అత్యవసరంగా అప్పుచేసి వైద్యం చేయించుకున్న పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ కొండంత భరోసాగా నిలుస్తుందని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. స్థానిక అమరావతి గ్రౌండ్స్ లో నియోజకవర్గానికి చెందిన ఆరు కుటుంబాలవారికి 5,95,886 విలువచేసే సియంఆర్ఎఫ్ చెక్కులను ఆయన లబ్ధిదారులకు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థికంగా ఇబ్బంది పడుతూ ప్రైవేట్ వైద్యశాలలో లక్షలు ఖర్చు చేసి వైద్యం చేయించుకున్న లబ్ధిదారులందరిని ఆదుకునేందుకు చంద్రబాబు ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. ఈకార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నార

## సిద్ధాపూర్ గ్రామ ప్రజల దాహార్థి తీర్చిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



హసన్ పర్తి మండలం అక్టోబర్ 27 జనం రిపోర్టర్: హసన్‌పర్తి మండల పరిధిలోని సిద్ధాపూర్ గ్రామస్తులు డయల్ యువర్ ఎమ్మెల్యే 8096107107 నెంబర్ కి ఫోన్ చేసి మోటర్ కావాలని తెలియజేయడంతో వెంటనే ఎమ్మెల్యే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి కొత్త 15 హెచ్‌పి ఓపెన్ వెల్ పంపుసెట్ మంజూరు చేపియడం జరిగింది దానిని గ్రామంలో బిగించడంతో నేడు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల నాయకులు వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి, మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి ,66వ అధ్యక్షుడు కనపర్తి కిరణ్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు మంద రాజు, మండల యువజన ఉపాధ్యక్షుడు రుద్రారపు అనిల్, వీసం సురేందర్ రెడ్డి మాజీ మార్కెట్ డైరెక్టర్, అరెల్లి వెంకట్ స్వామి ఎర్రగట్టు గుట్ట దర్మకర్త తో పాటు, తదితరులు పాల్గొన్నారు.

## రెవిన్యూ డివిజన్ ఆమోదించిన

# రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు



ఏటూరునాగారం /అక్టోబర్ 27(జనం రిపోర్టర్): ఏటూరునాగారం మండలబీజేపీ అధ్యక్షులు గాడిచార్ల రాజేశేఖర్ ఆధ్వర్యంలో మంగపేట ఏటూరునాగారం కన్నాయిగూడెం మండలల ముఖ్యకార్యకర్తల సమావేశం జరిగింది ఈ సమావేశం కు ముఖ్య అతిథిగా బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి డా జాడి రామరాజు నేత హాజరై మాట్లాడుతూ ఏటూరునాగారం రెవిన్యూ డివిజన్ బీజేపీ ఆధ్వర్యంలో సాధించినందుకు సంతోషం గా ఉన్నదాని అన్నారు అదేవిదంగా మాట్లాడుతూ బీజేపీ పార్టీ జిల్లా నాయకులు మండలనాయకులు కార్యకర్తల పోరాటఫలితమే ఏటూరునాగారం రెవిన్యూడివిజన్ గా ఏర్పాటు చెయ్యడం జరిగింది అని అన్నారు 2019 నాటి నుండి నేటి నిరచన తెలియచేస్తూనే 2023సెప్టెంబర్ 27'28 తేదీ రోజున నిరాహార దీక్ష చెయ్యడం వలన నాడుఅక్టోబర్ 2023రోజున నాటి ప్రభుత్వం జీవో జరిచేయ్యడం జరిగింది నాటి నుండి నేటి వరకు బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో రెవిన్యూ డివిజన్ ఆమోదం కోసం నిరచన తెలియచేస్తూనే ఉన్నాము నేడు రాష్ట్ర ప్రభుత్వం ఏటూరునాగారం ను రెవిన్యూ డివిజన్ ఏమోదించినందుకు కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను ఈ సమావేశం లో మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఎండీ యాకుబ్ పాషా మండల సభ్యత్వ కన్వినర్ గద్దల హరిబాబు మంగపేట మండల సీనియర్ నాయకులు జానకి రావు బొల్లి కొండ సంబయ్య మోతె రవి అయ్యాను రాజు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## బూచేపల్లితో కలిసి వివాహ వేడుకల్లో పాల్గొన్న దద్దాల



కనిగిరి /అక్టోబర్ 27(జనం రిపోర్టర్): ఒంగోలు బృందావనం కళ్యాణ వేదికలో పర్చూరు నియోజకవర్గం ఇంకొల్లు మండల జడ్పిటిసి సభ్యురాలు భవనం శ్రీలక్ష్మి కుమారుని వివాహ వేడుకలు ఆదివారం జరిగాయి. ఈ వేడుకలకు దర్శి ఎమ్మెల్యే మరియు జిల్లా పార్టీ అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, జడ్పి చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మతో కలిసి కనిగిరి నియోజకవర్గం వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ పాల్గొని నూతన వధు వరులను ఆశీర్వాదించారు. ఈ కార్యక్రమంలో కనిగిరి జడ్పిటీసీ మడతల కస్తూరి రెడ్డి, వెలిగండ్ల జడ్పిటిసి గుంటక తిరుపతిరెడ్డి, పెద్దిరెడ్డి ఓకే రెడ్డి మరియు ఇతర జడ్పిటిసిలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## వివాహ వేడుకల్లో పాల్గొన్న దద్దాల మంజు భార్గవి



కనిగిరి /అక్టోబర్ 27(జనం రిపోర్టర్): కనిగిరి టౌన్ పవిత్ర ఫంక్షన్ హాల్ లో వైసీపీ నాయకులు కాంట్రాక్టర్ తూము కృష్ణారెడ్డి వివాహ వేడుకలు జరిగాయి. ఈ వివాహా కార్యక్రమానికి కనిగిరి నియోజకవర్గం వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ సతీమణి మంజు భార్గవి తమ కుటుంబ సభ్యులతోపాటు పార్టీ కార్యకర్తలతో హాజరై వారికీ వివాహశుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, బిటిఏ జిల్లాఅధ్యక్షులు దద్దాల శ్రీను, వెలిగండ్ల సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు, దద్దాల రాములు, పసుపులేటి అరుణోదర్, బత్తుల మాలి, రసూల్, గంజి రవీంద్రారెడ్డి, తాతపూడి నాని, నాగమణి, భారతి, షకీలా బేగం, సుస్మిత తదితరులు పాల్గొన్నారు


## సైకాలజిస్టుల కౌన్సిల్ నుఏర్పాటు చేయాలి..

**తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మోత్కూరి రాంచందర్.**




కరీంనగర్ /అక్టోబర్ 27(జనం రిపోర్టర్): సైకాలజిస్ట్ ల సంక్షేమం కోసం ప్రభుత్వ వెంటనే కౌన్సిల్లు ఏర్పాటు చేయాలని తెలంగాణ సైకోలోజిస్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మోతుకూరి రామచందర్ అన్నారు. ఆదివారం నగరంలోని ఆల్ఫోర్స్ జూనియర్ కాలేజ్ మెయిన్ క్యాంపస్ లో ఉమ్మడి జిల్లా సైకాలజిస్ట్ల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ సైకాలజిస్ట్ అవసరం ప్రతి వ్యక్తికి ఉందని, పాఠశాలాల పాటు అన్ని కళాశాలలో సైకాలజిస్ట్ ను నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు.. మానసిక వైకల్యం లేదా మానసిక ఆలోచన వైకల్యం కలవారిని బావిపారుత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన గురు తర బాధ్యత సైకాలజిస్ట్ లపై ఉందని అన్నారు.. ప్రతి సైకాలజిస్ట్ మానసిక సమస్యలతో బాధపడుతున్న వారిని గుర్తించి వారికి కౌన్సిలింగ్ ఇవ్వాలని పిలుపునిచ్చారు.. సైకాలజిస్ట్ సమర్థవంతంగా తన బాధ్యత నిర్వహిస్తే సమాజం సుభిక్షితంగా ఉంటుందని అన్నారు.. మానసిక రోగులు లేని సమాజం కోసం పాటుపడాలని కోరారు.. లీడర్ షిప్ లక్షణాలు లక్షణాలను సమాజంలో అనేకమందిని లీడర్ను తయారు చేయాలని పిలుపునిచ్చారు.. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు పున్నం చందర్ జిల్లా అధ్యక్షులు ఎజ్రా మల్లేశం ఈశ్వర్, సతీష్,అనురాధ , భూమేష్,శ్రీనివాస్ ,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## వాతంగిలో ఫ్యామిలీ డాక్టర్ వైద్య శిబిరం




రాజవొమ్మంగి, అక్టోబర్ 27 జనం రిపోర్టర్:అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం జడ్డంగి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం పరిధిలోని వాతంగి గ్రామంలో శనివారం ఫ్యామిలీ డాక్టర్ వైద్య శిబిరం నిర్వహించారు ఈ వైద్య శిబిరంలో 56 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు ఈకార్యక్రమంలో వైద్యాధికారులు మాట్లాడుతూ చలికాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రోగులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది కె లక్ష్మణరావు,సరస్వతి,కె శ్యామ్యూల్,లీలావతి, రాంబాబు ,104డిఇఓ శ్రీనివాస్,పైలెట్ శివ కనకరాజు అంగన్వాడీలు,ఆశాలు తదితరులు పాల్గొన్నారు

## సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు రద్దు చేయాలి: మల్లెల



పొన్నూరు /అక్టోబర్ 27(జనం రిపోర్టర్): సుప్రీంకోర్టు ఇచ్చిన రాజ్యాంగ వ్యతిరేక ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్ వర్గీకరణ క్రిమిలేయర్ తీర్పు రద్దు చేయాలని రాష్ట్ర మాల మహాసభ అధ్యక్షుడు మల్లెల వెంకట్రావు డిమాండ్ చేశారు. శనివారం పొన్నూరు పట్టణంలో జరిగిన మాలల యుద్ధభేరి సభలో మాట్లాడారు. రాజ్యాంగాన్ని కాలరాసే హక్కు న్యాయమూర్తులకు లేదని ఆరోపిస్తూ తీర్పును ఖండించారు. డిసెంబర్ 14న మాలల మహోద్యమానికి శ్రీకారం చేపట్టి తీర్పు రద్దు చేసే వరకు పోరాడుతామన్నారు. కార్యక్రమంలో మాల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## స్మశానవాటికలో అభివృద్ధి పనులు,పర్యవేక్షిస్తున్న కార్పొరేటర్

పటాన్చెరు నియోజకవర్గం, /అక్టోబర్ 27(జనం రిపోర్టర్): రామచంద్రపుర డివిజన్ శ్రీనివాస్ నగర్ కాలనీ లో ఉన్న హిందూ స్మశానవాటికలో అభివృద్ధి పనులలో భాగంగా విద్యుత్ దీపాలతో సుందరీకరణ కొరకు సుమారు 10.లక్షలతో ఏర్పాటు చేయనున్న సిమెంట్ ఓక్టో గోనల్ పోల్స్ కొరకు కాంట్రాక్టర్,అధికారులతో కలిసి స్థలపరిశీలన చేసి,సోమవారం నుంచి పనులు ప్రారంభించాలి అని స్థానిక రామచంద్రపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ అన్నారు.అనంతరం జిహెచ్ఎంసి ఎంతమాలజి,శానిటేషన్ డిపార్ట్మెంట్ సిబ్బందితో కలిసి స్మశానవాటికను దీపావళి పండుగ నాడు గ్రామస్థులు పితృదేవతల కొరకు చేయనున్న పూజల కొరకు ఈరోజు నుంచి పండుగ వరకు పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రం చేయిస్తున్న కార్పొరేటర్.వారితో బల్ల నర్సింగ్ ,కావలి శ్రీరాములు,సుంకు సమ్మయ్య,బేగరి బాలరాజు,శిరోమణి,కృష్ణ,పీటర్,జాన్ వెస్లీ,ప్రసాద్,బైకన్ నవీన్,ఈర్ల మహేష్,మహమ్మద్ ఖాజా,నర్సింగ్ రావు,దినేష్,చంద్రకళ తదితరులు.

### ఉజ్వల్ యోజన ఉచిత గ్యాస్ కనెక్షన్లు
## పంపిణీ చేసిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



జీలుగుమిల్లి /అక్టోబర్ 27(జనం రిపోర్టర్): ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసినటువంటి "వికసిత భారత్ " కార్యక్రమంలో భాగంగా ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకంలో మంజూరైన లబ్ధిదారులకు ఈరోజు ఉచిత గ్యాస్ కనెక్షన్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి గడ్డమనుగు రవికుమార్ పాల్గొన్నారు. జీలుగుమిల్లి మండల కేంద్రంలో ఉన్న %న్యూ% గ్యాస్ కనెక్షన్ కంపెనీ(డిస్ట్రిబ్యూటర్ జగదీశ్, పైదా దుర్గ మేనేజ్మెంట్) వారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జీలుగుమిల్లి గ్రామంలో అర్హులైన 110 కుటుంబ లబ్ధిదారులకు ఉచిత గ్యాస్ కనెక్షన్లు %మీరూ% చిర్రి బాలరాజు చేతుల మీదిగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జీలుగుమిల్లి మండల అధ్యక్షులు పసుపులేటి రాము మాజీ జడ్పిటిసి గడ్డమను గు రవికుమార్ జీలుగుమిల్లి సర్పంచ్ చిర్రి జగదాంబ తాటియాకులగూడెం సర్పంచ్ వనమ రాంబాబు కూటమి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు...

## వ్యక్తిగత అవసరాల పేరుతో ఇసుక అక్రమ వ్యాపారం చేసేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించిన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య




ఎన్టీఆర్ జిల్లా, నందిగామ /అక్టోబర్ 27(జనం రిపోర్టర్): ఆదివారం కాకాని నగర్ కార్యాలయం నుండి ఒక ప్రకటనలో మాట్లాడుతూ వ్యక్తిగత అవసరాల పేరుతో ఇసుక తవ్వకాలు చేపట్టే ప్రాంతాల్లో చట్టాన్ని అమలు చేయాలని, చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.ప్రజలకు తక్కువ ధరకు ఇసుక ఇవ్వాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఇసుకపై సీనరేజ్, జీఎస్టీ రద్దు చేసిందన్నారు.స్థానిక అవసరాలకు ఉచితంగా ఇసుక తీసుకు వెళ్లేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. స్థానిక అవసరాలకు నదుల్లో ఇసుక సేకరించేవారు స్థానిక అధికారులకు సమాచారం అందించిన తరువాత మాత్రమే తవ్వకాలు జరపాల్సి ఉంటుందని సూచించారు.ఇసుక తీసుకెళ్లే వాహనాలపై ఉచిత ఇసుక పథకం బ్యానర్ ఉండాలన్నారు.బల్క్ బుకింగ్ ద్వారా ఇసుక కావాల్సిన వారు దరఖాస్తు చేసుకుంటే అనుమతులు మంజూరు చేస్తామన్నారు. ఇసుక అక్రమ రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు.కేసులు పెట్టడమే కాకుండా పీడీ యాక్టును ప్రయోగిస్తామన్నారు. ఇసుక రవాణాకు ఈ-ట్రాన్సిట్ ఫారం తప్పనిసరిగా ఉండాలన్నారు.ఇసుక రవాణా చేసే ప్రతి వాహనానికి జీపీఎస్, ఉచిత ఇసుక బ్యానర్ ఉండాలన్నారు.

## విద్యార్థుల ప్రతిభపై పోటీలు





పొన్నూరు /అక్టోబర్ 27(జనం రిపోర్టర్): గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణం లోని నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం ఈ కిడ్స్ కాంపిటేషన్ పోటీలు జరిగాయి. ప్రిన్సిపల్ భార్గవి దేవి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థుల కు రైమ్స్, వర్డ్స్ రీడింగ్, స్టోరీ కాంపిటీషన్స్ పై పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ భార్గవి దేవి మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే విద్యాసనాభివృద్ధి తో పాటు చదువులో పోటీ తత్వాన్ని పెంపొందించేందుకు పాఠశాల ప్రతి ఏడాది పోటీలు నిర్వహిస్తుందని పేర్కొన్నారు. చిన్నారులు ఉత్సాహంగా పాల్గొనేందుకు తల్లిదండ్రులు సహకారం అభినందనీయమని అన్నారు. పోటీలు ప్రతి ఒక్కరిని అలరించాయి. కాంపిటీషన్ పోటీలలో గెలిచిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఏ జి ఎం వెంకటేశ్వరరావు, కోఆర్డినేటర్ ప్రతిభ, అధ్యాపక బృందం తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బాణాసంచా విక్రయాలకు అనుమతి తప్పనిసరి

### దీపావళికి భద్రతా ప్రమాణాలు పాటించాలి

### ప్రజల క్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని రాబోయే దీపావళిని ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలని

### చందర్లపాడు ఎస్సై దుర్గా మహేశ్వరావు



ఎన్టీఆర్ జిల్లా నందిగామ /అక్టోబర్ 27(జనం రిపోర్టర్): అనుమతులు లేకుండా బాణాసంచా దుకాణాలను ఏర్పాటు చేస్తే ప్రేలుడు పదార్థాల చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని చందర్లపాడు ఎస్ఐ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్సై దుర్గా మహేశ్వారావు మాట్లాడుతూ మండలం పరిధి లోని ఆయా గ్రామాలలో ఎలాంటి అనుమతులు లేకుండా బాణాసంచా దుకాణాలను ఏర్పాటు చేసిన, సరైన భద్రతా ప్రమాణాలు లేకుండా దుకాణాలు ఏర్పాటు చేసిన, విక్రయాలు జరిపిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ దుర్గా మహేశ్వరరావు హెచ్చరించారు. దీపావళిని పురస్కరించుకుని బాణాసంచా తయారీ, విక్రయదారులపై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా విక్రయాలు జరిపితే చట్టప్రకారం వారిపై చర్యలు తీసుకుంటామని చందర్లపాడు ఎస్సై దుర్గా మహేశ్వరావు అన్నారు.

## గుడుంబా స్థావరాలపై పోలీసులు దాడి

### 10వేల లీటర్ల ఊటను ధ్వంసం




ఎటపాక /అక్టోబర్ 27(జనం రిపోర్టర్): ఆదివారం ఎస్పీ ఆదేశాల మేరకు పార్టీతో ఏపి ఎస్పీ టీమ్ తో కలిసి సీఐ కన్నప్ప రాజు ఆధ్వర్యంలో గుడుంబా స్థావరాల పై దాడులు నిర్వహించారు. ఎటపాక మండలం గుండువారిగూడెం గ్రామంలో ఐడి అరకు, బెల్లం వాష్‌లకు సంబంధించి కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించి సుమారు 10,000 లీటర్ల వాష్‌ను ధ్వంసం చేసి, తయారీ సామగ్రి, డ్రమ్ములను పోలిసులు స్వాధీనం చేసుకున్నారు. నాటు సారా తయారీ నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, యువతా మత్తూ పదార్థాలకు బానిసవద్దన్నారు. గంజాయి రవాణా నిర్వహిస్తే చర్యలు తప్పవన్నారు.

## 24 వ వార్డులు పర్యటించిన మున్సిపల్ కమిషనర్.



పొన్నూరు /అక్టోబర్ 27(జనం రిపోర్టర్): గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణం 24వ వార్డులో మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు పర్యటించారు .వార్డులో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. కాలువల్లో చెత్త వ్యర్థాలను తొలగించి మురుగునీరుపారే విధంగా సిబ్బంది పనిచేయాలని సూచించారు. వార్డులో రోడ్డు మార్జిన్ కాలువల వెంబడి గృహ యజమానులు వేసిన వివిధ వ్యర్థాలను తొలగించాలని ఆదేశించారు. ప్రజలు తమ వ్యర్థాలను రోడ్లపై, మురుగు కాలువల్లో వేయరాదని సూచించారు. మున్సిపల్ సిబ్బంది వచ్చినప్పుడు వారికి తమ వ్యర్థాలను అందించి నూరు శాతం పారిశుద్ధ్య కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలని కోరారు. ఆయన వెంట శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, వార్డు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## తీర ప్రాంతంలో సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు



రేపల్లె /అక్టోబర్ 27(జనం రిపోర్టర్): రేపల్లె ప్రాంతంలో సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందజేస్తున్న సంజీవని ఎమర్జెన్సీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో విజయవాడకు చెందిన ప్రసిద్ధ హాస్పిటల్ మణిపాల్ వారి నిర్వహణలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రేపల్లె సబ్ డిస్ట్రిక్ట్ బ్రాంచి వారి సహకారంతో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రేపల్లె బ్రాంచ్ వారి తోడ్పాటుతో ఈరోజు రేపల్లె సంజీవని ఎమర్జెన్సీ అండ్ సూపర్ స్పెషాలిటీస్ హాస్పిటల్ ప్రాంగణంలో గుండె జబ్బులకు సంబంధించి నరముల వ్యాధులకు సంబంధించి ఎముకల వ్యాధులకు సంబంధించి ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయటం జరిగింది. ఈ శిబిరంలో దాదాపు 150 మంది రోగులను పరీక్షించి ఈసీజీ 2%ఎ% ఎకో మరియు బోన్ డెన్సిటీ లాంటి విలువైన పరీక్షలను ఉచితంగా నిర్వహించి వారికి డాక్టర్ శివ కోటేష్ కార్డియో స్పెషలిస్ట్ డాక్టర్ వికాస్ ఆర్థో స్పెషలిస్ట్ డాక్టర్ ఇమ్మానుయేల్ న్యూరో స్పెషలిస్ట్ మరియు ప్రశాంత్ 2%ఎ%కో టెక్నీషియన్లు వైద్య సలహాలను అందజేసి వారికి కావలసిన మందులను సూచించడం జరిగింది. ఈ శిబిరాన్ని ప్రారంభిస్తూ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బాపట్ల జిల్లా బ్రాంచ్ వైస్ చైర్మన్ మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రేపల్లె సబ్ డిస్ట్రిక్ట్ బ్రాంచ్ చైర్మన్ అయిన తీర ప్రాంతంలో ని ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ వసంతం వీర రాఘవయ్య మాట్లాడుతూ ఈ విధమైన సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను గ్రామీణ ప్రజలకు పేదలకు అందుబాటులోనికి తీసుకురావడానికి ఈ శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అలానే ఈ శిబిరంలో అత్యంత విలువైన ఖరీదైన వైద్య పరీక్షలు ఉచితంగా వారికి అందించటం జరిగిందని ఈ విధంగా ఇలాంటి వైద్య శిబిరాలు ప్రఖ్యాత వైద్య సంస్థలచే రేపల్లె ప్రాంతంలో రాబోయే కాలంలో కూడా నిర్వహించడం జరుగుతుందని అంతేకాకుండా నిరంతరం నిరుపేదలకు ప్రత్యేకించి వైద్య సేవలను అతి తక్కువ ఖరీదు అయిన మందులను అతి తక్కువ వెలకు అందజేసేటువంటి ఒక నిర్మాణాత్మకమైనటువంటి మెడికల్ క్యాంపును ప్రఖ్యాత వైద్యులు డాక్టర్ గోపాలం శివన్నారాయణ గారి సహాయ సహకారాలతో త్వరలో ప్రారంభించబడటం జరుగుతుందని తెలియజేశారు ఈ విధమైనటువంటి అవకాశాలను రేపల్లె మరియు చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉన్న ప్రజలు సద్వినియోగపరుచుకోవాలని డాక్టర్ వసంతం వీరరాఘవయ్య కోరారు. ఈ శిబిరంలో ప్రముఖ మణిపాల్ హాస్పిటల్ కు చెందిన డాక్టర్ల బృందంతో పాటు టెక్నీషియన్ల బృందం మరియు నర్సులు ఈ క్యాంపులో సేవలందించడం జరిగిందని అలానే ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రేపల్లె సబ్ డిస్ట్రిక్ట్ బ్రాంచ్ కార్యనిర్వాహక కమిటీ సభ్యులు అడుసు మల్లి ప్రభాకరరావు మరియు సయ్యద్ కరీముల్లా లు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




రామడుగు /అక్టోబర్ 27(జనం రిపోర్టర్): 2012-13 సంవత్సరం 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం రామడుగు గ్రామంలో ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జెడ్ పి హెచ్ ఎస్ హై స్కూల్ హెడ్మాస్టర్ కే మల్ రెడ్డి హాజరైనవిద్యార్థిని,విద్యార్థులు తమ జీవన శైలిని,తమ అనుభవాలను ఒక్కొక్కరుగా తమ గురువుల ముందు వివరించారు.అంతేకాకుండా జీవితంలోని కష్టసుఖాలను ఒకరికొకరు పంచుకున్నారు.ఈ సందర్భంలో పూర్వ విద్యార్థుల్లో ఒకరైన తనదైన శైలిలో తన స్నేహితులందరికీ ధైర్యం కల్పించి,స్నేహితులకు ఏ ఆపదవచ్చిన ఒకరికి ఒకరు తోడుగా ఉండి తమకున్న కష్టాలను తప్పించాలని తన తోటి స్నేహితులతో పంచుకున్నారు.తమకు పాఠ్యాలు నేర్పిన గురువులందరిని సన్మానించారు.విద్యార్థులందరూ తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకునీ.తెగఆనందపడ్డారు. అనంతరం. స్నేహితులందరికీ పలు రకాల వంటలు భోజనాలు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో విద్య బోధించిన గురువులు, 2012-2013సంవత్సరం10 .వతరగతికి. సంభందించినవిద్యార్థిని,విద్యార్థులు.పెద్దఎత్తునపాల్గొన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు ఉపాధ్యాయుని.ఉపాధ్యాయులు కే మల్ రెడ్డి. హనుమాన్లు. బ్రహ్మం.శారద.సువిత. పలువురుగురువులు. విద్యార్థులు. విద్యార్థినులు సహకారం తోనే ఈకార్యక్రమాన్నివిజవంతంగా. నిర్వహించాంఅని. పేర్కొన్నారు.

## ఘనంగా మౌంట్ ఫోర్ట్ పాఠశాల రజిత వేడుకలు



రేపల్లె /అక్టోబర్ 27(జనం రిపోర్టర్): రేపల్లె లోని మౌంట్ ఫోర్ట్ పాఠశాల 25 సంవత్సరాల రజతోత్సవాన్ని పురస్కరించుకొని ది. 27-10-2024, ఆదివారం ఉదయం 7.30 గం.లకు విద్యార్థుల తల్లిదండ్రులకు, పూర్వ విద్యర్థులకు 4%ఎ% రన్ నిర్వహించటం జరిగినది. ఈ సందర్భంగా రేపల్లె పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ మల్లికార్జునరావు గారు ముఖ్య అతిథిగా విచ్చేసి, రిబ్బన్ కత్తిరించి, సిల్వర్ రన్ ను ప్రారంభించారు. ఈ సంద్భంగా %జ×% గారు మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా మౌంట్ ఫోర్ట్ పాఠశాల విద్యార్థులను అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తూ ఎంతోమందినీ ప్రయోజకులను చేసినందుకు పాఠశాల యాజాన్యం వారిని అభినందించారు. అదేవిధంగా విద్యార్థులు, తల్లిదండ్రులు పట్టుదల ఉత్సాహం, స్పోర్ట్స్ స్పిరిట్ స్ఫూర్తితో, పట్టుదలతో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని సందేశమిచారు. ఈ 4%ఖ% రన్ లో గెలుపొందిన వారికి విశిష్ట అతిథి పిరాట్లంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపధ్యాయులు శ్రీ ప్రభాకర్ చేత ఆకర్షణీయమైన బహుమతులు ఇవ్వడం జరిగినది. విద్యార్థుల తల్లిదండ్రులకు, పూర్వ విద్యార్థులకు, పోలీసు వారికి, మీడియా మిత్రులకు, కార్యక్రమానికి సహకరించిన వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ బ్రదర్ కిరణ్ కుమార్ వైస్ ప్రిన్సిపల్ బ్రదర్ ప్రదీప్ రెడ్డి మరియు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు .

# ఓటరు కార్డు... ఆధార్ కార్డు...ఏది ప్రామాణికం...?

**రెండు... కార్డులు.. రెండు.. డిఓబి లు..**

**పుట్టిన తేదిలలో మార్పులు...**

**పింఛన్ పొందేదెలా...?**

**అర్హతలు ఉన్నా... అందని ఫించన్**

రేపల్లె /అక్టోబర్ 27(జనం రిపోర్టర్): కాయకష్టం చేసి కుటుంబాలను పోషించుకునే గ్రామీణ ప్రాంత ప్రజలకు విద్యార్హతలు లేకపోవడం వృద్ధాప్యంలో శాపంగా మారుతోంది. వయసు నిర్ధారణకు ప్రభుత్వం జారీ చేసిన ఆధార్ కార్డులను ప్రామాణికంగా చూస్తున్న వైనంతో అర్హత ఉన్న పింఛన్ పొందలేని పరిస్థితిలో అనేకమంది గ్రామీణ ప్రాంత వృద్ధులు దిక్కు తోచక మందులకు చేతిలో రూపాయి కూడా లేక విలవిలలాడుతున్నారు. భారత ఎన్నికల కమిషన్ ఇచ్చిన ఓటర్ గుర్తింపు కార్డులో పుట్టిన సంవత్సరం ఒకలా ఉండగా... భారత ప్రభుత్వం జారీ చేసిన ఆధార్ కార్డులో మరోలా ఉంది. అయితే ప్రస్తుత ప్రభుత్వాలు ఆధార్ కార్డులనే వయసు నిర్ధారించే ప్రామాణికలుగా తీసుకోవడంతో అనేకమంది నిరుపేదలు అర్హతలు ఉన్న పింఛన్ పొందలేని పరిస్థితులు నెలకొన్నాయి. ఆరు పదుల వయసునిండి ప్రభుత్వ పింఛనుకు దరఖాస్తు చేసుకుంటే. అయితే ఆధార్ కార్డు అడ్డుతగిలింది. నిజానికి పింఛను పొందేందుకు అన్ని అర్హతలు ఉన్నా ఉపయోగం లేకుండా పోయింది. వివరాల ప్రకారం బాపట్ల జిల్లా రేపల్లె మండలం ఉప్పూడి గ్రామపంచాయతీకి చెందిన యార్లగడ్డ వెంకటేశ్వర రావు (65), గొట్టుముక్కల సోములు (65) ఆధార్ కార్డులో 1967 లో జన్మించినట్టు ముద్రించారు. దీంతో వృద్ధాప్య పింఛను పొందేందుకు అర్హత ఉన్నా అనర్హులుగా మిగిలారు. భారత ఎన్నికల కమిషన్ వెంకటేశ్వర రావుకు 1995 లో జారీచేసిన ఓటరు కార్డులో 1962 లో పుట్టినట్లు జారీచేసింది. అంటే 1995 నాటికి వెంకటేశ్వర రావు వయస్సు 33 సంవత్సరాలు వయస్సు ఉంది. ఓటరు గుర్తింపు కార్డు ఇచ్చిన 16 సంవత్సరాలకు భారత ప్రభుత్వం 2011 లో ఆధార్ కార్డును ఇచ్చారు. ప్రస్తుతం 2024 అంటే వెంకటేశ్వరరావు ఆధార్ కార్డు తీసుకుని 13 సంవత్సరాలు అయింది. ఇతని వయస్సు చూస్తే 33o16o13 మొత్తం 62 సంవత్సరాలు ఉన్నాయి. కానీ అధికారులు మాత్రం ఆధార్ కార్డు ప్రమాణికమని చూపిస్తూ అందులో నమోదు చేసిన పుట్టిన సంవత్సరం 1967 ప్రకారం వెంకటేశ్వరరావు వయస్సు 57 సంవత్సరాలే అని ప్రభుత్వ సామజిక ఫించన్ పొందేందుకు అర్హత లేదని అంటున్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఉన్న చాలామందికి విద్యార్హతలు లేకపోవటం, అధికారులు వయస్సును అడిగినప్పుడు సూత్రప్రాయంగా వయస్సును




చెప్పటంతో ఈ సమస్యలు వస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాలకు ఆధార్ కార్డు లోని వయస్సును ప్రామాణికంగా పరిగణించటంతో చాలా మంది తమ వయస్సును మార్చుకునేందుకు మీసేవా కేంద్రాలలో ప్రయత్నించారు. ప్రభుత్వం ఆధార్ లో వయస్సుకు సంబంధించిన మార్పులు చేర్పులు నిలిపి వేశారు, విద్యార్హతల సర్టిఫికెట్ ఉంటేనే అప్డేట్ చేసుకునే వెసులు బాటును కల్పించారు. ఎటువంటి విద్యార్హతలు లేని వారు చాలా మంది సంక్షేమపథకాలు పొందేందుకు అర్హత ఉన్నా ఆధార్ కార్డులో ఉన్న వయస్సు రీత్యా పథకాలను పొందలేక పోతున్నారు. తమ వయస్సును సరిచేయాలని వెంకటేశ్వర రావు, గొట్టుముక్కల సోములు గ్రామ పంచాయతీ కార్యాలయం, తహశీల్దారు కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా పట్టించుకున్నవారు లేరని వాపోతున్నారు. ఇటీవల భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు వయసుకు ఆధార్ కార్డు ప్రామాణికం కాదని తీర్పు ఇచ్చిన నేపథ్యంలో తమ వద్ద ఉన్న భారత ఎన్నికల కమిషన్ ఇచ్చిన ఓటర్ కార్డును ఆధారంగా చేసుకొని అధికారులు తమకు వృద్ధాప్యపింఛను మంజూరు చేయాలని కోరుతున్నారు.

### బాధితునికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును
## అందజేసిన కాంగ్రెస్ నేత



అమరచింత వనపర్తి జిల్లా /అక్టోబర్ 27(జనం రిపోర్టర్): అమర్ చింత మునిసిపాలిటీ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికుడిగా పని చేస్తున్న జిలాని ఇటీవల తీవ్ర అనారోగ్యానికి గురయ్యాడు. చికిత్స నిమిత్తం జిలాని సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకున్నాడు. జిలాని చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు మంజూరు అయింది. ఈ క్రమంలో ఆదివారం అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అయూబ్ ఖాన్ మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు చెక్కును బాధితునికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కేజీ మహేందర్ రెడ్డి ఉసిరి గారి విష్ణు, దాసు నాయకులు హనుమంత్ నాయక్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## వైభవంగా బొరుగులు ఖాసీం పెళ్లి వేడుక




నార్పల/అక్టోబర్ 27(జనం రిపోర్టర్): నార్పల గ్రామానికి చెందిన బొరుగులు ఖశీం పెళ్లి వేడుక ఆదివారం ఘనంగా జరిగింది. వధువు స్వగ్రామమైన బత్తలపల్లి లో ఈ పెళ్లి వేడుక ఘనంగా జరిగింది. వివాహానికి బంధు, మిత్ర సపరివారంగా భారీగా తరలి వచ్చారు. ఈ వివాహానికి నార్పల సమాచారం యూట్యూబ్ ఛానల్ చైర్మన్ షేక్ దాదావలి, మేనేజింగ్ డైరెక్టర్ కొండిశెట్టి ప్రవీణ్ కుమార్, సంస్థ డైరెక్టర్ నజీర్ భాష హాజరయ్యారు.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం



రేపల్లె /అక్టోబర్ 27(జనం రిపోర్టర్): నిజాంపట్నం మండలం దిండి పంచాయతీ పాలరేవు బ్రిడ్జి క్రింద అదవుల గ్రామ శివారులో గుర్తు తెలియని మృతదేహం లభ్యం అయినట్లు పోలీసులు తెలిపారు ఆదివారం ఎస్ఐ మాట్లాడుతూ మృతదేహానికి సుమారు వయస్సు సుమారు 30 సంవత్సరాలు ఉంటాయని మృతదేహం గుర్తుపట్టలేనంతగా పాడైందని తెలియజేశారు..కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న మన్నారు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ అధికారులను మార్చురీకి తరలించడం జరిగింది అన్నారు

## నిత్య అన్నదానం ప్రారంభం



వేటపాలెం /అక్టోబర్ 27(జనం రిపోర్టర్): మండల పరిధిలోని పందిళ్ల పల్లి అయ్యప్ప స్వామి దేవాలయంలో నిత్య అన్నదాన కార్యక్రమాన్ని ఆదివారం ప్రారంభించారు. అయ్యప్ప భక్తులకు మాలధారులకు ఈ నిత్య అన్నదాన కార్యక్రమం నేటి నుంచి డిసెంబర్ 2 వరకు నిర్వహించబడును. ఈ సందర్భంగా శ్రీ మణికంఠ సేవా సమితి వారు మాట్లాడుతూ చుట్టుపక్కల ప్రాంతాల్లోని అయ్యప్ప భక్తులు మాలధారులు మధ్యాహ్నం సద్ది కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని కోరినారు. అలానే నిత్య అన్నదాన కార్యక్రమానికి భక్తులు వారి సహాయ సహకారాలు అందించాలని ప్రార్థించారు.

## కురుమూర్తి స్వామికి పట్టు వస్త్రాల తయారీ

అమరచింత వనపర్తి జిల్లా /అక్టోబర్ 27(జనం రిపోర్టర్): ఈనెల 31 నుండి ప్రారంభం కానున్న శ్రీశ్రీశ్రీ కురుమూర్తి బ్రహ్మోత్సవాలకు అమరచింత పద్మశాలి వంశస్థులు స్వామివారికి పట్టు వస్త్రాల తయారీని ఆదివారం పట్టణంలోని మార్కండేయ స్వామి దేవాలయంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే పాలమూరు మాజీ జెడ్పి చైర్ పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి హాజరయ్యారు. కురుమూర్తి స్వామి అర్చకులు ఈ కార్యక్రమానికి హాజరై కురుమూర్తి స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వర్ణ సుధాకర్ రెడ్డి కురుమూర్తి స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పట్టు వస్త్రాల తయారీని ప్రారంభించారు. దేవరకొండ లచ్చన్న దంపతులు కురుమూర్తి స్వామికి 10 రోజులపాటు నియమ నిష్టలతో స్వామివారికి పట్టు వస్త్రాలు తయారు చేస్తారు. గత 70 సంవత్సరాలుగా కురుమూర్తి స్వామికి అమరచింత పద్మశాలీలు పట్టు వస్త్రాలను నేసి సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది. స్వామివారి అలంకరణ నవంబర్ ఆరవ తేదీన భాజా భజంత్రీల మధ్య పట్టు వస్త్రాలను తీసుకెళ్లి కాంచన గుహలో కొలువైన కురుమూర్తి స్వామికి పద్మశాలి వంశస్థులు సమర్పిస్తారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మోహన్ పారుపల్లి చింతన్న సీతారాములు ఒగ్గు రామలింగం వీరయ్య కృష్ణమూర్తి తాటికొండ రమేష్ చంద్రశేఖర్ తో పాటు పద్మశాలి వంశస్థులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు మండలం రోజులు నిత్యాన్నదానం



రేపల్లె /అక్టోబర్ 27(జనం రిపోర్టర్): నిజాంపట్నం గ్రామంలో వేంచేసి ఉన్న శివాలయం నందు పూజా కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రివర్యులు మాజీ రాజ్యసభ ఈ సభ్యులు మోపిదేవి వెంకటరమణ రావు మరియు నిజాంపట్నం ఎంపీపీ హరినాథ్ బాబు పాల్గొన్నారు ఈ సందర్భంగా మాజీ మంత్రి మోపిదేవి వెంకటరమణారావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అయ్యప్పలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు అనంతరం గుడి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వాములకు నిత్య అన్నదానం ఈరోజు నుండి 41 రోజులు జరిగే అన్నదాన కార్యక్రమాన్ని వారి అమృత హస్తాలతో ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని 19 సంవత్సరాలు నుండి నిరంతరాయంగా కొనసాగిస్తూ 20వ సంవత్సరం కూడా వారి అమృత హస్తాలతో ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు పాల్గొనడం జరిగింది

## స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశాల మేరకు

### జిన్నారం నుండి రాళ్ళచిటెంపల్లి వరకు రహదారి మరమ్మత్తులు

### స్వచ్ఛందంగా పాల్గొన్న పార్టీ నాయకులు కార్యకర్తలు



కోట్ పల్లి జనం రిపోర్టర్ (అక్టోబర్ 27): జిన్నారం నుండి వికారాబాద్ కు సమీపన గల రాళ్లచిటెంపల్లి వరకు వెల్లె రహదారి పూర్తిగా గుంతలు పడి అధ్వానంగా మారిన విషయమై అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సానుకూలంగా స్పందించి తమ పార్టీ నాయకులు కార్యకర్తలు మరమత్తులు పనులను చేయాలని సూచించినట్టు పార్టీ నాయకులు చెప్పారు. ఆయన ఆదేశాల మేరకు ఆదివారం ఉదయం 2 గంటల నుండి 5 ట్రాక్టర్లు 2 జెసిబి లతో జిన్నారం. రాంపూర్ కంకణాలపల్లి మూడు గ్రామాల నాయకులు కార్యకర్తలు స్వచ్ఛందంగా వచ్చి జిన్నారం గేట్ నుండి రాళ్లచ్చితంపల్లి వరకు గుంతలు పడిన రహదారిపై మొరంతో పూడ్చినారు ఇందులో నాయకులు కార్యకర్తలు ఉన్నారు. దీపావళి తర్వాత జిన్నారం-రాళ్ళచిటెంపల్లి వరకు మంజూరైన పనులను ప్రారంభిస్తామని చెప్పినట్లు విశ్వసనీయ సమాచారం.

## నిజం పట్నం టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్సీ ఓట్ల నమోదు




రేపల్లె /అక్టోబర్ 27(జనం రిపోర్టర్): మండల కేంద్రమైన నిజాంపట్నం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిజాంపట్నం టిడిపి సీనియర్ నాయకులు మరియు మెరైన్ బోట్లు అసోసియేషన్ యూనియన్ అధ్యక్షుడు బొమ్మిడి రామకృష్ణ ఆధ్వర్యం దులో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు మరియు రానున్న ఎమ్మెల్సీ ఎన్నికలకు పట్టబోద్రుల ఓటు హక్కు నమోదు కార్యక్రమం నిర్వహించారు శుక్రవారం నమోదు కార్యక్రమం ప్రారంభించారు ఈ సందర్భంగా బొమ్మిడి రామకృష్ణ మాట్లాడుతూ హట్టబద్ధుల ఎమ్మెల్సీ ఎన్నికలకు డిగ్రీ చేసిన ప్రతి ఒక్కరూ తమ ఓటును నమోదు చేసుకోవాలన్నారు గతంలో నమోదు చేసిన ఓట్లు చెల్లవని నూతనంగా ఓటు నమోదు చేసుకునేందుకు నవంబర్ ఆరో తేదీ వరకే గడువు ఉందని తెలియజేశారు కార్యకర్తలు డిగ్రీ పూర్తి చేసిన యువతను గుర్తించి కోట్లు నమోదు చేయించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## చింతాలమ్మ తల్లి ఆలయంలో ఎమ్మెల్యే దంపతులు ప్రత్యేక పూజలు

### భారీ సంఖ్యలో పాల్గొన్న కూటమి నాయకులు కార్యకర్తలు



రాజవొమ్మంగి, అక్టోబర్ 27 జనం రిపోర్టర్:అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ ఎమ్మెల్యే ఎం శిరీషా దేవి ఆమె భర్త నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు మఠం విజయభాస్కర్ దంపతులు ఆదివారం చింతలపూడి ఘాట్ రోడ్డు సమీపంలోని ఉన్న చింతాలమ్మ తల్లికి ఆదివారం ఎమ్మెల్యే దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు అనంతరం నియోజకవర్గ కూటమి నాయకులు కార్యకర్తలకు భారీ విందు ఏర్పాటు చేశారు ఈకార్యక్రమంలో నాయకులు కార్యకర్తలతో కలిసి నియోజకవర్గంలోని పలు అంశాలపై చర్చించడం జరిగింది ఈ కార్యక్రమానికి 11 మండలాల టీడీపీ,జనసేన, బీజేపీ నాయకులు కార్యకర్తలు పెద్దఎత్తున హాజరైయ్యారు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చిన్నం బాబూరమేష్,టీడీపీ రాష్ట్ర కార్యదర్శి యర్రా వేణుగోపాలరాయుడు, మాజీ జిసిసి చైర్మన్ ఎంవివి ప్రసాద్, రాజవొమ్మంగి తెలుగుదేశం పార్టీ కన్వీనర్ గొల్లపూడి పెద్దిరాజు,జనసేన మండల కన్వీనర్ బొదిరెడ్డి త్రిమూర్తులు,దంతులూరి శివాజీరాజు,ముప్పన కేశవ్,గణజాల తాతారావు ముప్పన మోహన్,జెట్టి మధు శేఖర్,మరిచర్ల శ్రీనివాస్,చెక్కా లోవరాజు,అద్దేపల్లి చిన్నారావు రాష్ట్ర,పార్లమెంటరీ,మండల నాయకులు,కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా గ్యార్మీ షరీఫ్ ఉత్సవం

### నురాని మసీదు కమిటీ ఆధ్వర్యంలో భారీ అన్నదానం



ఎన్టీఆర్ జిల్లా, నందిగామ/అక్టోబర్ 27(జనం రిపోర్టర్): పట్టణంలోని రమణ కాలనీ లో నురాని మసీదు కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా గార్మి షరీఫ్ పండుగను నిర్వహించారు.ఈ సందర్భంగా 15 మంది ముస్లిం మత గురువులుతో ప్రార్థనలు నిర్వహించారు.గురువులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు న్యాయబద్ధమైన జీవితం గడపాలని, ప్రపంచ శాంతి కోసం పాటుపడాలని,కులమత బేధాలు మరిచి అందరి బాగు కోరుకోవాలన్నారు. అనంతరం నూరాని మసీదు ముతవల్లి షేక్ అబ్దుల్ రహీం మాట్లాడుతూ 15 సంవత్సరాల నుండి గ్యార్మీ షరీఫ్ పండుగను జరుపుకొని ప్రార్థనలు, గౌసేపాక్ జెండా ఊరేగింపు నిర్వహిస్తున్నామని ఈ సంవత్సరం కూడా భారీ అన్నదానం నిర్వహించామని ఈ విందు కార్యక్రమంలో 1500 మంది పాల్గున్నారని ఈ విందు కార్యక్రమానికి హిందూ ముస్లిం సోదర, సోదరీమణులు పిల్లలు, పెద్దలు వచ్చి జయప్రదం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మత పెద్దలు,హిందూ ముస్లిం సోదరులు, నురాని మసీదు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం కలిగి ఉండాలి

### జన విజ్ఞానం వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుర్ర రామారావు



వేటపాలెం అక్టోబర్ 27 ( జనం రిపోర్టర్ ) : విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం కలిగి ఉండాలని జన విజ్ఞానం వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుర్ర రామారావు అన్నారు ఆదివారం మండల పరిధిలోని దేశాయిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చెకుముకి సంబరాలు ఘనంగా నిర్వహించరు. జిల్లా వ్యాప్తంగా 20 ప్రభుత్వ పాఠశాలలు మరియు 15 ప్రైవేట్ పాఠశాలలు సంబరాలలో పాల్గొన్నాయి అన్ని తెలిపారు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు దేవరకొండ విజయలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు నిత్య జీవితంలో సైన్స్ నేర్చుకుని వాస్తవిక



దృక్పథాన్ని కలిగి ఉండాలన్నారు. జన విజ్ఞానం వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుర్ర రామారావు మాట్లాడుతూ విద్యార్థులు సమాజంలోని అనేక మూఢనమ్మకాలకు అవాస్తవిక దృష్టికి దూరంగా ఉండాలన్నారు. వేదిక బాపట్ల జిల్లా అధ్యక్షులు యాజలి భాస్కరరావు మాట్లాడుతూ విద్యార్థులలో ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించుటకై గత కొన్ని సంవత్సరాలుగా చెకుముకి అనే పేరుతో పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. జన విజ్ఞాన వేదిక బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి తంగ శ్రీనివాసరావు మాట్లాడుతూ అక్షరాస్యత ఉద్యమంలోనూ మధ్య నిషేధ ఉద్యమంలోనూ జనవిజ్ఞాన వేదిక ప్రధాన పాత్ర పోషించిందని తెలిపారు. ప్రాథమిక పరీక్షా ఫలితాలు అనంతరం ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు ఎంపిక చేయబడినటువంటి పాఠశాలల్లో టై ఏర్పడినది టైపరీక్ష అనంతరం ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల నుండి జిల్లా వ్యాప్తంగా ఎన్నికైన పాఠశాలల వివరాలు

### ప్రభుత్వ పాఠశాలల విభాగం

ప్రథమ స్థానం: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొప్పెరపాడు బల్లికురవ మండలం 29 మార్కులు, ద్వితీయ స్థానం: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఈపురుపాలెం చీరాల మండలం 26 మార్కులు, తృతీయ స్థానం: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మక్కినవారిపాలెం సంతమాగులూరు మండలం 25 మార్కులు గెలుపొందారు.

### ప్రైవేటు పాఠశాల విభాగం:

ప్రథమ స్థానం: వనజ చంద్ర హై స్కూల్ గూడవల్లి చెరుకుపల్లి మండలం 33 మార్కులు, ద్వితీయ స్థానం: సత్యం హై స్కూల్ చిన్నగంజాం చిన్నగంజాం మండలం 29 మార్కులు, తృతీయ స్థానం: అల్కమర హైస్కూల్ నిజాంపట్నం నిజాంపట్నం మండలం 29 మార్కులు గెలుపొందారు. ప్రథమ స్థానంలో నిలిచిన పాఠశాలలు నవంబర్ 9 10 తేదీల్లో విశాఖపట్నంలో జరుగు రాష్ట్ర స్థాయి పోటీలకు హాజరవుతాయని జిల్లా ప్రధాన కార్యదర్శి తంగా శ్రీనివాస్ రావు తెలిపారు. ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలలో నిలిచిన ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల విభాగాలలోని విద్యార్థులను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుర్రా రామారావు అభినందించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిన్నగంజాం కు చెందిన ఎం సూర్యనారాయణ , బండారు నాగేశ్వరరావు విద్యార్థులకు మొమెంటులు అందించుటకై ఆర్థిక సహకారాన్ని అందించారు. భోజన వసతి కొరకు డాక్టర్ జి సుబ్బారావు దేశాయిపేట గ్రామ పెద్దలు సహకరించడమైనది. జిల్లాస్థాయి చెకుముకి సంబరాల నిర్వహణలో కర్ణ శ్రీనివాస్ హేమంత్ ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా కార్యవర్గానికి చెందిన సాంస్కృతిక కన్వీనర్ యు దక్షిణామూర్తి ఆలపించిన జాగృతి గీతములు శ్రోతలను ఎంతగానో అలరించాయి. కార్యక్రమ నిర్వహణ కై సహకరించిన వారిలో డి.హరిబాబు, పి రంగారావు, బిక్షాలు బాబు, కె శ్రీనివాసరావు, వీర ప్రసాదు, జి సూరిబాబు, కుర్రా శ్రీనివాసరావు, హేమంత్ కుమార్ , పాలేటి సురేష్, వెలుగొండా రెడ్డి, కుమార్, జయరాజు నూతలపాటి కోటేశ్వరరావు, రమేష్ బాబు కర్ణ శ్రీనివాస్ లు ఉన్నారు.

## మద్యం మత్తులో ఓ వ్యక్తి హత్య.



మొగల్తూరు. అక్టోబర్ 27 జనం రిపోర్టర్: మంద్యం మత్తులో ఉన్న ముగ్గురు వ్యక్తుల మద్య వివాదాలు చెలరేగడంతో ఒక వ్యక్తి హత్యకు గురైనట్టు ఎస్ఐ జి.వాసు ఆదివారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని మోడి గ్రామానికి చెందిన మారెళ్ళ రాంబాబు (48) శనివారం రాత్రి మద్యం సేవించేందుకు ముత్యాలపల్లి గ్రామానికి వెళ్ళాడు. మద్యంసేవించి వస్తుండగా మోడి సెంటర్లో రామాలయ పున నిర్మాణ సమావేశం జరుగుతోంది. ఇదే సమయంలో అక్కడికి వచ్చిన రాంబాబుకు అదే గ్రామానికి చెందిన జడ్డు నాయుడు, కొత్తకాయలతిప్ప గ్రామానికి చెందిన ఉంగరాల వీరన్నలు మద్య వివాదం నెలకొంది. దీంతో ఆవేశానికి గురైన నాయుడు, వీరన్నలు రాంబాబు కొట్టడంతో తీవ్రగాయాలపాలయి మృతి చెందాడు.



ఆదివారం ఉదయం కుటుంబ సభ్యులు గమనించి తమకు సమాచారం 'అందించడంతో ఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టామన్నారు. మృతుడు భార్య వెంకట కుమారీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నామన్నారు. నిందితుల్లో జడ్డు నాయుడు పరారీలో ఉండగా ఉంగరాల వీరన్న తమ అదుపులో ఉన్నాడని ఎస్ఐ తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తె కలరు.

## 104 ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

### సమావేశంలో 104 ఉద్యోగులు డిమాండ్



రాజవొమ్మంగి /అక్టోబర్ 27(జనం రిపోర్టర్): రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు 26 జిల్లాలలో సిఐటియు అధ్యక్షులు ఆధ్వర్యంలో ఆదివారం రంపచోడవరంలో 104 ఎంఎంయు ఎంప్లాయిస్ యూనియన్ మీటింగ్ నిర్వహించారు ఈ మీటింగ్ లో 104 ఎంప్లాయిస్ ప్రధాన సమస్యలను మీటింగ్ అధ్యక్షులు యునియన్ నాయకులు చర్చించారు ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు మాట్లాడుతూ గత మూడు నెలల జీతాల బకాయిలను తక్షణమే విడుదల చేయవలసిందిగా డిమాండ్ చేశారు 104 ఉద్యోగస్తుల అందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని,104 సర్వీస్ లను గవర్నమెంట్ పి హెచ్ సి ల ద్వారా నడిపించాలని,ఏదైతే



యాజమాన్యం కట్టవలసిన పిఎఫ్ వాటాను యాజమాన్యమే భరించాలని,104 ఉద్యోగులు జీతాల నుండి కట్ చేయకూడదని ఉద్యోగస్తులకు రావలసిన ఇంక్రిమెంట్ లను తక్షణం ఇప్పించవలసిందిగా వారు డిమాండ్ చేశారు జిఓ నెంబర్ 7 లోకి 2020 సిబ్బందిని చేర్చాలని,సీనియర్ డ్రైవర్స్ కు స్లాబ్ సిస్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ సిఐటియు అధ్యక్షులు,104 జిల్లా అధ్యక్షులు కోట్ల పవన్ కుమార్,కార్యదర్శులు ఎం శ్రీనివాస్,కె రమేష్ డివిజన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ గా తూమాటి



పొన్నూరు /అక్టోబర్ 27(జనం రిపోర్టర్): పొన్నూరు మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యుడిగా ప్రముఖ న్యాయవాది ,టిడిపి నాయకుడు తుమాటి రమేష్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్ బాబు కార్యాలయంలో నియామక పత్రాలను అందజేశారు. పొన్నూరు నియోజకవర్గం శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ తూమాటి రమేష్ ను పార్టీ కార్యాలయంలో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, తెలుగుదేశం లీగల్ సెల్ న్యాయవాదులు పాల్గొని అభినందించారు.

## సహృదయ, ఫౌండేషన్,
## నీడ స్వచ్ఛంద సేవ సంస్థల సేవాలు వెలకట్టలేనివి....
## రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్...







రామగుండం/అక్టోబర్ 27(జనం రిపోర్టర్): రామగుండం:అక్టోబర్ 27. సహృదయ ఫౌండేషన్ , నీడ స్వచ్ఛంద సేవ సంస్థల సేవాలు వెలకట్టలేనివి. ఎల్లలు దాటి సేవ చేస్తున్న బిందుతాడివాక సేవలు అభినందనీయం. రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు.ఇద్దరు నిరుపేద పేషెంట్స్ కీ సహృదయ ఫౌండేషన్ చెరో 5000 రూపాయల ఆర్థిక సహాయం.స్థానిక స్థానిక విటల్ నగర్ కు చెందిన నిరుపేద పేషంట్ మేకల సరోజ వయసు 55 సంవత్సరాలు రెండు కిడ్నీలు చెడిపోయి, దయాలసిస్ మీద జీవిస్తుంది. కనీసం నడవలేని పరిస్థితిలో ఉంది. చికిత్సకు డబ్బులు లేని దుస్థితిలో ఉన్నారు.అలాగే స్థానిక లెనిన్ నగర్ కు చెందిన అన్వేష్ వయసు 25. స%శీ%వత్సరాలు ప్రమాదవశాత్తు ఒక కాలు పూర్తిగా పోయి, ఒకటే కాలు మీద జీవనం సాగిస్తున్నారు. అతను చికిత్స కి వెళ్దామంటే డబ్బులు లేని పరిస్థితిలో ఉన్నాడు.ఈ రెండు దీనగాథలు నీడ అధ్యక్షుడు పల్లెర్ల రమేష్ గౌడ్ సహృదయ ఫౌండేషన్ యూఎస్ఏ ఫౌండర్ తాడివాక బిందు కి తెలపగా, స్పందించి వెంటనే ఈ ఇద్దరి నిరుపేద పేషెంట్లకు చెరో 5000 రూపాయలు ఆర్థిక సాయం నీడ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో... ముఖ్యఅతిథి రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ చేతుల మీదగా క్యాంప్ ఆఫీసులో అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ... నీడ సేవలు ప్రశంసనీయమని వీరి కార్యక్రమాల్లో పాల్గొనడం చాలా ఆనందంగా ఉంటుందని, నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేసి అందించడం వీరి గొప్పతనమని తెలిపారు. ప్రభుత్వపరంగా నీడ సంస్థ కీ తప్పకుండా గౌరవం అందిస్తామని తెలిపారు. యు.ఎస్.ఎ. లో సహృదయ ఫౌండేషన్ స్టార్ట్ చేసి ప్రాంతాలకతీతంగా సేవలు చేస్తున్న బిందు తాడివాక కి అభినందనలు తెలిపారు. ఈ ప్రాంతానికి మరిన్ని సేవా కార్యక్రమాలు బిందు చేయాలని వారి సేవలు అన్ని రాష్ట్రాలకీ విస్తరించాలని కోరుకున్నారు. తప్పకుండా నీడ కీ మా సహాయం ఎప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నీడ అధ్యక్షులు పల్లెర్ల రమేష్ గౌడ్ కార్పొరేటర్లు మహంకాళి స్వామి, బొంతల రాజేష్, ఎండి ముస్తఫా, నాయకులు చుక్కల శ్రీనివాస్, దీటి బాలరాజు, తిప్పరపు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పేకాట రాయుల్ల ను అరెస్ట్ చేసిన ఎస్సై వి.శేఖర్



రామడుగు /అక్టోబర్ 27(జనం రిపోర్టర్): రామడుగు మండల కేంద్రంలోని స్థానిక నర్సింగారావు చెరువు గట్టున పేకాట రాయుళ్లు పేకాట ఆడుతున్నట్టుగా సమాచారం తెలుసుకున్న రామడుగు ఎస్సై వి.శేఖర్ వారి సిబ్బందితో కలిసి తనిఖీ నిర్వహించగా ముగ్గురు వ్యక్తులు పట్టుబడ్డట్టు ఎస్ఐ తెలిపారు.వారి వద్ద నుంచి 7,070/- రూపాయలు స్వాధీనం చేసుకొని వారిని పోలీస్ స్టేషన్ కు తీసుకొని వెళ్లి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఆయన అన్నారు.

## రామగుండం మున్సిపల్ కార్పోరేషన్ పరిదిలోని

### 26వ డివిజన్ లో టియుఎఫ్ ఐడిసి నిధులు కేటాయింపు...



రామగుండం/అక్టోబర్ 27(జనం రిపోర్టర్): రామగుండం:అక్టోబర్ 27. రామగుండం మున్సిపల్ కార్పోరేషన్ పరిదిలోని 26వ. డివిజన్ మార్కండేయ కాలనీలో టియుఎఫ్ ఐడిసి నిధుల నుండి 16.5 కోట్లతో ప్రధాన నాలా, ఓపెన్ డ్రైన్ మరియు కల్వర్టు మరియు సీసీ రోడ్ల పనుల ప్రారంభానికి కొబ్బరికాయలు కొట్టి, పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే రాజ్మున్సిపల్ కార్పోరేషన్ పరిదిలోని ఠాకూర్ .. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, సోషల్ మీడియా నాయకులు, అధిక స్థానికులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి సోదరుడికి 14 రోజుల రిమాండ్



**హైదరాబాద్, :** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని డబుల్ బెడ్ రూం ఇండ్ల విక్రయం కేసులో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ సోదరుడు శ్రీకాంత్ గౌడ్ ను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ తరలించారు. సెప్టెంబర్ 02న మహబూబ్ నగర్ పట్టణం క్రిస్టియన్ పల్లి శివారులోని ఆదర్శనగర్ లో 523 సర్వే నెంబర్ లో ఉన్న ప్రభుత్వ భూముల్లో అక్రమాలు జరిగాయని తహసీల్దార్ ఇచ్చిన ఫిర్యాదుతో నలుగురి పై కేసు నమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు. ఈ కేసులో ఇప్పటికే ముగ్గురిని అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపించారు. ఈ కేసులో ఏ4 నిందితుడుగా ఉన్న శ్రీకాంత్ గౌడ్ పరారీలో ఉన్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం శ్రీకాంత్ గౌడ్ హైదరాబాద్ లో ఉన్నట్టు సమాచారం రావడంతో పోలీసులు అక్కడికి వెళ్లారు. ఆలోపే మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ తన వాహనంలో సోదరుడిని తీసుకొచ్చి గ్రామీణ పోలీసులకు అప్పగించారు. అతని వాంగ్మూలం రికార్డు చేసి అరెస్ట్ చేసినట్టు పోలీసులు తెలిపారు. శ్రీకాంత్ గౌడ్ ను జిల్లా ఆసుపత్రిలో వైద్య పరీక్షల అనంతరం మహబూబ్ నగర్ కోర్టుకు తరలించగా.. న్యాయమూర్తి అందుబాటులో లేకపోవడంతో అచ్చంపేట న్యాయమూర్తి ఎదుట ప్రవేశపెట్టగా.. విచారించిన న్యాయమూర్తి శ్రీకాంత్ గౌడ్ కు 14 రోజుల రిమాండ్ విధించగా.. మహబూబ్ నగర్ జిల్లా జైలుకు తరలించారు.ద

# పొంగులేటి చెప్పింది నిజమే, అదే జరిగేది - ఎర్రబెల్లి..!!





**హైదరాబాద్, :** మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆసక్తి కర వ్యాఖ్యలు చేసారు. మంత్రి పొంగులేటి కొరియా పర్యటనలో భాగంగా తెలంగాణలో రాజకీయ బాంబులు పేలుతాయని చెప్పుకొచ్చారు. అక్రమ కేసుల్లో బీఆర్ఎస్ నేతలు అరెస్ట్ అవుతారని సంకేతాలు ఇచ్చారు. ఇప్పటికే పొంగులేటి వ్యాఖ్యల పైన కేటీఆర్ స్పందించారు. దేని కైనా సిద్దమని స్పష్టం చేసారు. ఇదే సమయంలో పొంగులేటి వ్యాఖ్యల పైన ఎర్రబెల్లి స్పందన ఆసక్తి కరంగా మారింది. మంత్రి పొంగులేటి దీపావళికి ముందే రాష్ట్రంలో స్కామ్‌ల బాంబులు పేలబోతున్నాయని వ్యాఖ్యానించారు. వీటి పైన బీఆర్ఎస్ నేత ఎర్రబెల్లి దయాకర్ రావు స్పందించారు. ఈ సందర్భంగా సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో ముమ్మాటికి దీపావళికి ముందే పొలిటికల్ బాంబులు పేలుతాయని పొంగులేటి చెప్పింది నిజమేనని అన్నారు. అయితే, అవి బీఆర్ఎస్ నేతల పైన కాదని.. కాంగ్రెస్ పార్టీలో అని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ పార్టీలోనే బాంబులు పేలుతాయి.. వాళ్ల కుర్చీలు కదులుతాయని ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి వస్తున్న ముప్పును పొంగులేటి ముందే పసిగట్టారని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ వాళ్లకు గుర్తింపులేదని వాళ్ల మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు రోడ్డెక్కుతున్నారని ఎద్దేవా చేసారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్ లక్ష్మణ్, కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి మాటలే ఇందుకు నిదర్శనమని చెప్పుకొచ్చారు. అదే విధంగా సీఎం రేవంత్ కు పార్టీ హైకమాండ్ అప్పాయింట్ మెంట్ ఇవ్వటం లేదని వ్యాఖ్యానించారు. ఎలాంటి విచారణ ప్రభుత్వం చేసినా అభ్యంతరం లేదన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేకే ముఖ్యమంత్రి, కాంగ్రెస్ నేతలు డైవర్ట్ పాలిటిక్స్ చేస్తున్నారని దయాకర్ రావు విమర్శించారు.

## పవన్ ఆదేశాలతో కదిలిన యంత్రాంగం..

# సరస్వతి పవర్ భూముల్లో అధికారుల సర్వే



అమరావతి: సరస్వతి పవర్ సంస్థ భూముల వ్యవహారంపై డిప్యూటీ సీఎం ఆదేశాలతో అధికార యంత్రాంగం కదిలింది. 'పల్నాడు జిల్లా దాచేపల్లి, మాచవరం మండలాల్లో సరస్వతి పవర్ సంస్థకు చెందిన భూముల్లో అటవీశాఖ భూములు ఏమైనా ఉన్నాయా? ఉంటే వాటి విస్తీర్ణం ఎంత ఉందో పేర్కొంటూ నివేదిక ఇవ్వాలి' అని ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ అటవీ పర్యావరణ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో దాచేపల్లి డీఆర్వో ఆధ్వర్యంలో అటవీశాఖ సిబ్బంది శనివారం దాచేపల్లి, మాచవరం మండలాల్లో సర్వే నిర్వహిస్తున్నారు. సరస్వతి పవర్ సంస్థకు ఉన్న 1,515.93 ఎకరాల్లో ప్రకృతి సంపద, వాగులు, వంకలు, కొండ భూములు ఉన్నాయనే సమాచారం వెలుగుచూసిన నేపథ్యంలో పవన్‌కల్యాణ్ అధికార యంత్రాంగంతో మాట్లాడారు. ఆ సంస్థకు చెందిన భూముల్లో జలవనరులు, ప్రభుత్వ భూములు ఏ మేరకు ఉన్నాయో తెలియజేయడంతో పాటు అటవీ భూముల అంశాన్ని సమగ్రంగా పరిశీలించాలని ఆదేశించారు. వాగులు, వంకలు, కొండలు ఆ భూముల్లో ఉన్నందున పర్యావరణ అనుమతులు ఎలా పొందారో తెలియజేయాలని కాలుష్య నియంత్రణ మండలి అధికారులనూ ఉపముఖ్యమంత్రి కోరారు.

## దీపావళి తర్వాత వారికి రుణ మాఫీ.. గుడ్ న్యూస్ చెప్పిన సీతక్క..!



**హైదరాబాద్, :** కాంగ్రెస్ రైతులకు ఇచ్చిన ప్రధాన హామీల్లో రుణ మాఫీ ఒకటి. అన్నదాతలకు రూ.2 లక్షల వరకు రుణ మాఫీ చేస్తామని హామీ ఇచ్చింది. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆగస్ట్ 15 లో రుణ మాఫీ పూర్తి చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. చెప్పినట్లుగానే మూడు దశల్లో రుణ మాఫీ చేశారు. మొదటి దఫాలో రూ.లక్ష వరకు రుణ మాఫీ చేయగా.. రెండో దశలో రూ.1.5 లక్షల వరకు మాఫీ చేశారు. ఇక మూడో దశలో రూ.2 లక్షల రుణ మాఫీ చేశారు. అయితే అందరికీ రుణ మాఫీ చేయలేదు. దీనిపై రైతులు పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తున్నారు. అందరికి రుణ మాఫీ చేయాలని బీజేపీ, బీఆర్ఎస్ డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం మాత్రం టెక్నికల్ సమస్య, కుటుంబ నిర్ధారణ చేయాలని కాలం వెళ్లదీస్తుంది. దీంతో బీఆర్ఎస్ రుణ మాఫీ పూర్తి చేయాలని చలో ప్రజా భవన్ కు పిలుపునిచ్చింది. బీజేపీ రైతు హామీల సాధన దీక్ష చేసింది. దీంతో ప్రభుత్వంపై ఒత్తిడి పెరిగింది. అంతే కాదు కాంగ్రెస్ ఎమ్మెల్యేల వెళ్లిన చోట రుణ మాఫీపై వారిని నిలదీస్తున్నారు. కొందరికి మాఫీ చేసి మరికొందరు మాఫీ చేయకపోవడంతో అన్నదాతలు ఆగ్రహంగా ఉన్నారు. దీనికి తోడు రైతు భరోసా కూడా విడుదల చేయలేదు. దీంతో రైతుల్లో ప్రభుత్వం పట్ల తీవ్ర వ్యతిరేకత ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో రుణ మాఫీపై తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడారు. దసరా లోగా అని చెప్పారు. దీపావళి లోగా అని చెప్పారు. ఇప్పుడు డిసెంబర్ లోగా అని చెబుతున్నారు. దీంతో రైతులు అయోమయోయంలో ఉన్నారు. రుణ మాఫీపై తాజాగా పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క స్పందించారు. దీపావళి తర్వాత మరో 4 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేస్తామని ప్రకటించారు. శనివారం మహబూబాబాద్ జిల్లా కొత్తగూడెం మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి శంకుస్థాపన చేసిన ఆమె.. రెండు మూడు నెలల్లో 25 లక్షల మంది రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేశామని గుర్తు చేశారు. మిగతా వారికి దీపావళి పండగ తర్వాత రుణమాఫీ చేస్తామని చెప్పారు. అయితే ఇదైనా పక్కానా అని రైతులు ప్రశ్నిస్తున్నారు. దీపావళి తర్వాత అంటే ఎప్పుడు.. నవంబర్ లోగానా లేక డిసెంబర్ లోగానా అని నిలదీస్తున్నారు.

# ప్రేమిద్దాం.. ప్రేమిస్తూనే ఉందాం



మానవతావాదాన్ని మాత్రమే దృష్టిలో ఉంచుకున్నప్పుడు మనుషుల మధ్య స్త్రీ పురుషులు, జాతి మతం, సంస్కృతి, భాష వంటి భేదాలు మాయమైపోతాయని నోబెల్ శాంతి బహుమతి గ్రహీత, బౌద్ధ మత గురువు దలైలామా చెబుతారు. భవిష్యత్తులో మతమేదైనా ఉందా? అంటే అది మానవతావాదం ఒక్కటే, శాఖోపశాఖలుగా ఉన్న విశ్వాసాలన్నీ ఒక తాటిపైకి వచ్చి నైతిక విలువలతో కూడిన మానవతావాదం రూపుదిద్దుకుంటుందని ప్రముఖ ఫ్రెంచ్ తత్వవేత్త ఎర్నెస్ట్ రెనాన్ అంటారు. ప్రవక్తలు, తత్వవేత్తలు, మేధావులే కాదు ప్రపంచంలోని అన్ని మతాల సారాంశాన్ని పరిశీలించినప్పుడు మానవతావాదం గొప్పదిగా కనిపిస్తుంది. మతబోధనలన్నీ మానవత్వాన్ని నేర్పుతాయి. మత ధర్మాలన్నీ మనిషిని ప్రేమించమని చెబుతాయి. ప్రేమ కలిగిన మనసులో దైవత్వం కొలువై ఉంటుందని అంగీకరిస్తాయి. దైవత్వాన్ని చేరుకోవడానికి సులువైన మార్గం ప్రేమ కలిగి ఉండటమే. మానవత్వాన్ని పెంపొందించుకోవడం, ఇతరుల పట్ల సానుభూతిని కలిగి ఉండటం మానవ సమా జ పురోగమనానికి అతి ముఖ్యమైనవి. మానవ స్వభావం ప్రధానంగా సానుభూతితో, దయతో నిండి సున్నితంగా ఉంటుంది. అయితే కొన్ని సామాజిక పరిస్థితుల కారణంగా సున్నితమైన మానవ స్వభావంలోకి కోపం, ద్వేషం, ఈర్ష్య వంటి ప్రతికూల భావనలు చొరబడి మనిషిలోని నైతిక విలువలను ధ్వంసం చేస్తున్నాయి. నైతిక విలువలు పతనమైనప్పుడు సమాజ పురోగతి సాధ్యపడదు. అందుకే, వ్యక్తిగత శాంతికి, సమాజ పురోగతి కోసం నైతిక విలువలు పెంపొందించుకోవడం అవసరం. నైతిక విలువలే మనిషిని ఆనందం వైపు నడిపిస్తాయి. ఆనందం కలిగిన మనిషిలో ప్రేమ నిండి ఉంటుంది. ప్రేమించడం ద్వారానే ప్రేమను పొందగలం. ఇవ్వడం ద్వారానే తిరిగి లభిస్తుంది. ఇదే మానవతావాదానికి మార్గం.

### అన్ని వైఫల్యాలకూ కారణమిదే..

ప్రముఖ అమెరికన్ రచయిత, ప్రభావవంతమైన ఉపన్యాసకుడు డేల్ కార్నెగీ ఏమంటారంటే, 'మతం మనందరి పైన ఉంచిన అతి ముఖ్యమైన కార్యభారం మీ పొరుగు వారిని ప్రేమించండి అనేది. తన తోటి వారిలో ఆసక్తి లేని వ్యక్తి జీవితంలో అమితమైన కష్టాలను ఎదుర్కొంటాడు. అంతేకాక ఎదుటివారికి అతిపెద్ద అగాధాలను కలుగజేస్తాడు. అటువంటి వ్యక్తుల నుంచే అన్ని మానవీయ వైఫల్యాలు జనిస్తుంటాయి.' ఈ మాటలను పరిశీలించినప్పుడు ప్రేమ కలిగి ఉండడం ఎంత ముఖ్యమైన విషయమో అర్థమవుతుంది. ప్రేమ కలిగి ఉండడం సమాజానికే కాదు వ్యక్తిగత ఆరోగ్యానికీ ఎంతో మేలు చేస్తుంది. ఇదే విషయాన్ని బౌద్ధ మత గురువు దలైలామా ఈ విధంగా చెబుతారు. ' సానుభూతిపరులై ప్రేమించే స్వభావం గల వ్యక్తి మానసికంగా ఆరోగ్యవంతుడని అంటాను. సానుభూతి కలిగి అందర్నీ ప్రేమించే దయగల హృదయం ఉంటే మీలో స్వర్గ ద్వారాలు వాటంతట అవే తెరుచుకుంటాయి. ఆప్యాయత మనుషుల మధ్య గోడలను పడగొడుతుంది.'

### తోటివారిపై దయ చూపడమే సంతోషం!

ఆధునిక మానసిక శాస్త్రీయ పరిశోధనలు కూడా ఇదే విషయాన్ని ధ్రువపరుస్తున్నాయి. కాలిఫోర్నియా విశ్వవిద్యాలయంలో పనిచేసే ప్రముఖ సైకాలజీ ప్రొఫెసర్ డాక్టర్ సోన్యా లైబోమర్ స్కీ కొందరు మధ్యవయస్కులను ఎంచుకొని వారి మనస్తత్వంపై కొన్ని వారాలపాటు అధ్యయనం చేశారు. ఈ అధ్యయన ఫలితం ఏమిటంటే ' ఇతరులపై దయ చూపించడం ద్వారా ఎక్కువగా ఆనందంగా, సంతోషంగా ఉన్నామన్న భావన కలుగుతుందని.' ఇతరులు సుఖసంతోషాలతో జీవించాలన్న కోరిక మనలో కూడా సుఖసంతోషాలని కలుగజేస్తుందని ప్రయోగశాలలో ఓ బౌద్ధ భిక్షువుపై చేసిన ప్రయోగం ద్వారా డాక్టర్ డేవిడ్ సన్ నిరూపించారు. ప్రఖ్యాత మనో చికిత్సకుడు డాక్టర్ హెూవర్డ్ సి. కట్లర్, బౌద్ధ మతగురువు దలైలామాతో కలిసి రచించిన "ది ఆర్ట్ ఆఫ్ హ్యాపీనెస్" అనే పుస్తకంలో ఇటువంటి శాస్త్రీయ ప్రయోగ ఫలితాలను మరింత వివరంగా తెలుసుకోవచ్చు. మత సిద్ధాంతాలు చెప్పినా, శాస్త్రీయ ఫలితాలు నిరూపించినా గ్రహించాల్సిన విషయం ఏమిటం టే ప్రేమ ద్వారాలు తెరిచి ఉంచడం అతి ముఖ్యం. ప్రేమించడం, సానుభూతి కలిగి ఉండడం అభ్యసించదగిన మంచి మార్గాలు. ఇవి బాల్యం నుంచే నేర్పించాల్సిన గొప్ప సుగుణాలు.

### ఇవ్వడం, క్షమించడం గొప్ప సుగుణాలు..

తిరిగి ఆశించకుండా ఇతరులకు ఇవ్వడం, మేలు చేయడం, సేవ చేయడం మానవత్వానికి ప్రతీక. ఇవ్వడం, క్షమించడం అనేవి అత్యుత్తమమైన సుగుణాలు. ఈ విషయాలనే అన్ని మత సాంప్రదాయాలు చెబుతున్నాయి. ఈ లోకంలో అందరికన్నా ఎక్కువ ఆనందాన్ని అనుభవిస్తున్న వారిలో కనిపిస్తున్న ముఖ్యమైన లక్షణం సానుభూతితో ఇతరులకు సాయం చేయడం, ప్రేమ కలిగి ఉండటం. సాయం చేయడం మీద దృష్టి కేంద్రీకరించినప్పుడు మనిషి మనసు ఆనందంతో నిండి ఉంటుంది. మనం జీవిస్తున్న ఈ లోకంలో మంచి సంబంధాలను కలిగి ఉండాలంటే ఇవ్వడం ద్వారానే సాధ్యమవుతుంది. ఎదుటివారికి మంచి చేయడం అనేది ఒక కర్తవ్యం కాదు, అది ఒక ఆనందం. ఎందుకంటే అది మన ఆరోగ్యాన్ని, సంతోషాన్ని పెంచుతుంది. ఇదే విషయాన్ని బెంజిమెన్ ఫ్రాంక్లిన్ ' మీరు ఎదుటివారితో మంచిగా ఉంటే, మీపట్ల మీరు మంచిగా ఉన్నట్లే ' అని చెబుతారు. మానవత్వాన్ని పెంపొందించుకోవడంలో ఇవ్వడం, ప్రేమించడం, క్షమించడం అనే గొప్ప గుణాలను బాల్యం నుంచే నేర్పించాలి, నేర్చుకోవాలి. అభ్యాసం ద్వారా ప్రేమ గుణాన్ని మరింత మెరుగుపరచుకోవచ్చు. మత సంప్రదాయాల సారాంశాన్ని ప్రేమతో పోల్చవచ్చు. ప్రేమ కొలువైన హృదయంలో ఈర్ష్యా ద్వేషాలకు తావుండదు. ఏ దారిని ఎంచుకున్నప్పటికి మనుషులుగా మనందరి ప్రయాణం మానవత్వం అనే మంచి మార్గం ద్వారా దైవత్వాన్ని చేరుకోవడమే. దానికోసం ప్రేమించ డం, ప్రేమను పంచడం అతి ముఖ్యం.

# ఈ బెదిరింపులను ఉపేక్షిస్తే భారీ ప్రమాదమే!

గుర్తు తెలియని ఆగంతకుల నుండి మన విమా నాలకు ఒక్కసారిగా బాంబులున్నాయని బెదిరింపు కాల్స్ అదేపనిగా వస్తూ ఉండటంతో ప్రయాణికులూ, వారి బంధుమిత్రులు, విమానయాన సిబ్బంది ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. ఈ బెదిరింపు కాల్స్‌ను ఫేక్ కాల్స్‌గా భావించి నిర్లక్ష్యమూ చేయలేం.. అదే విధంగా పట్టించుకోకుండా ఉండలేం. ఇది ప్రయాణికుల భద్రతకూ, ప్రాణాలకు సంబంధించినది.

### బెదిరింపు కాల్స్‌తో కలవరం..

ఇలా మన విమాన వ్యవస్థలకు సవాల్ విసురుతున్న శక్తులను మన పోలీసులు పసిగట్టి త్వరగా వారి ఆచూకీ కనుక్కోవాలి. ఇవి కేవలం ఆకతాయి చేష్టలుగా కనిపించడం లేదు. మన ప్రభుత్వాన్ని అస్థిరపరిచే, చికాకు పరిచే దుశ్చర్యలే. ఈ దుండగులు స్వదేశీయులైనా, విదేశీయులైనా ఈ విషయంలో ఉపేక్ష కూడదు. ఈ సవాల్ మన పాలనా యంత్రాంగం చురుకుతనానికి, రక్షణ సిబ్బంది సామర్థ్యానికి అగ్ని పరీక్షగా భావించాలి. ఒకటి రెండు బెదిరింపు కాల్స్ కావు... వందలాదిగా ఫేక్ బెదిరింపు కాల్స్ రావటం అందర్నీ కలవరపాటుకు గురి చేస్తోంది.

### నిశితంగా గాలించాల్సిందే!

పౌర విమానయానరంగం ఇప్పటికే వణికిపోతుండగా, ఒక్కరోజే యాభై బెదిరింపు కాల్స్ రావడంతో పరిస్థితి మరింత తీవ్రమైంది. బాంబు బెదిరింపు కాల్స్ చేసినవారిని వదిలేది లేదని, వారికి జీవిత ఖైదు విధించేలా కఠిన చట్టాలు చేస్తామని, మన ప్రభుత్వం తరపున కేంద్ర పౌర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు గట్టిగా చెప్పారు. ఒకపక్కన మన పోలీసులు కేసులు బుక్ చేస్తున్నా వారు బెదరడం లేదు. అంటే, బహుశా వారు శిక్షణ పొందిన తీవ్రవాదులై ఉంటారు. ఏది ఏమైనా వారి బెదిరింపులను తేలికగా తీసుకోలేం.





మన ఉపేక్ష భారీ ప్రమాదానికి దారితీయవచ్చు. ప్రాణాలకు విలువ కట్టలేము. ఈ విషయంలో నిశితంగా గాలించాల్సిందే. ఏ ప్రమాదం లేదని నిర్ధారించుకున్నాకే విమానాలకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వాలి. మన నిఘా విభాలు,రక్షణ సిబ్బంది అవిశ్రాంతంగా కృషి చేస్తున్నారు.

### ఎయిరిండియాలో ప్రయాణించవద్దట!

ఇది చిన్న విషయం కాదు. పిల్లకాయ చేష్టలు కావు. బహుశా విదేశీ తీవ్రవాదుల కుట్రలు కావచ్చు. ఏది ఏమైనా మన రక్షణ సిబ్బంది క్షుణ్ణంగా ప్రయాణికులను, సిబ్బందిని, వారి లగేజీని తనిఖీ చెయ్యాలి. ఈ మధ్యనే ఖలిస్తానీ తీవ్రవాది గురుపత్ వంత్ సింగ్ పన్నూ.. మన ఎయిరిండియా విమానాలలో ఎవరూ ప్రయాణం చేయవద్దు అని హెచ్చరించారు. ఇలాంటి ఖలిస్తానీ తీవ్రవాదులకు మద్దతు, రక్షణ కల్పిస్తున్న కెనడా ప్రభుత్వం ఈ విషయంలో సిగ్గుపడాలి. ఇలాంటి వారిని పెంచి పోషించిన ప్రభుత్వాలు వారి చేతుల్లోనే భంగపడ్డ చారిత్రిక సత్యాలను మరువ కూడదు. ఈ చర్యలు మనకు ఆర్థికంగా నష్టపరచటమే కాక ప్రయాణికులకు భయమూ...వారి కుటుంబాలకు ఆందోళనా కలుగుతుంది. కేంద్ర ప్రభుత్వం చర్యలు, ప్రయత్నాలు త్వరగా ఫలించాలని కోరుకుందాం.

# స్వదేశీ ఉద్యమమా? మేక్ ఇన్ ఇండియానా?

ఆర్థిక అభివృద్ధిలో 10 సంవత్సరాల పాలనాకాలం అంటే పెట్టుబడులు పెట్టే కాలానికీ, ఫలాలు అందుకునే కాలానికీ మధ్యగల కాలం. పదేళ్లు అంటే చాలా ఎక్కువే. ఈ పథకాన్ని ప్రారంభించిన పాలకులు పదేళ్లుగా వారే అధికారంలో ఉండటం గమనార్హం. కానీ అభివృద్ధి మంత్రంగా స్వదేశీ ఉద్యమంగా చేపట్టిన మేకిన్ ఇండియా పథకం దేశంలో వివిధ రంగాల అభివృద్ధి స్థాయిని పెంచలేకపోయింది. ఈ పథకం పురోగమనానికి అనేక రంగాల అల్పాభివృద్ధి అవరోధాలే కారణమని అంటున్నారు. ముఖ్యంగా వ్యవసాయ రంగంలో అల్పాభివృద్ధి, యువతకు సాంకేతిక రంగంలో పరిజ్ఞానం లేకపోవడం, విద్యుత్ రవాణా రంగాల్లో ఆశించిన స్థాయిలో అభివృద్ధి లేకపోవడం ఒకవైపు మేకిన్ ఇండియా పురోగమనానికి అవరోధాలుగా ఉన్నాయి. దేశంలో కావలసిన అవస్థాపన వసతులు ఉంటే తప్ప పెట్టుబడిదారులకు ముందుగా పెట్టుబడులు పెట్టలేరు. మేక్ ఇన్ ఇండియా పథకం ఉద్యోగతను కల్పించే బదులుగా నిరుద్యోగితను పెంపొందించింది. పారిశ్రామికీకరణకు బదులుగా పారిశ్రామిక పతనానికి దారితీసింది. ఆనాడు మహాత్మా గాంధీ బ్రిటీష్ పారిశ్రామికవేత్తల ఉత్పత్తులకు వ్యతిరేకంగా స్వదేశీ ఉత్పత్తిని ప్రోత్సహించేందుకు చేపట్టిన స్వదేశీ ఉద్యమం నేడు మన ప్రధానమంత్రి చేపట్టిన మేక్ ఇన్ ఇండియా రెండూ ఒక్కటేనా? గాంధీజీ ప్రకారం పెట్టుబడి దారీ వ్యవస్థ నిరుద్యోగాన్ని నిర్మూలించలేదు. పరిపాలనా విధానా లు, చట్టాల ద్వారా అందరికీ క్షేమం అందించేదే రాజ్యం. అటు రాచరిక వ్యవస్థకు ఇటు కమ్యూనిస్టు వ్యవస్థకు మధ్య మార్గమే ఇప్పటి ప్రజాస్వామ్య రాజకీయ వ్యవస్థ. ఇది ఆయా దేశాల జాతీయ వాదానికి సంబంధించిన వాదన. దేశ జాతీయవాదం ప్రజల కోసం ఉండాలి గాని పెట్టుబడిదారుల లాభాల కోసం కాకూడదని గాంధీజీ అభిప్రాయ పడ్డారు. మనదేశంలో 1920 శతాబ్దంలో ఏర్పడిన జాతీయవాదం దేశ స్వాతంత్రం కోసం అన్ని కులాలను మతాలను కలుపుకొని వలస పాలనకు వ్యతిరేకంగా ఆవిర్భవించింది. మాకు బ్రిటిష్ ప్రజలతో ఎటువంటి వ్యతిరేకత లేదు. బ్రిటిష్ పెట్టుబడిదారులతోనే వారి పెట్టుబడుల వలన మా దేశంలో ఆర్థిక వ్యవస్థలో నిరుద్యోగం పేదరికం ఏర్పడుతుందని మహాత్మా గాంధీ అన్నారు.

### ఆనాడే నిజం గ్రహించిన గాంధీజీ

ఇంగ్లాండులో పారిశ్రామిక విప్లవంతో పెట్టుబడుల్లో, ఉత్పత్తిలో పెరుగుతున్నాయి గానీ ఆదాయ అసమానతలు తగ్గలేదు. 1890లో





గాంధీ లండన్ విశ్వవిద్యాలయంలో లా డిగ్రీ చదివేటప్పుడు ఈ విషయాన్ని స్వయంగా గమనించి వివరించారు. వలస పాలకు లు మనదేశంలో వసూలు చేసిందల్లా సముద్రాల్ని దాటించి పారిశ్రామిక విప్లవం ఇంగ్లాండ్‌లో జరిగేటట్టుగా చూసుకున్నారు. మనదేశంలో ఆదాయాలు తగ్గి నిరుద్యోగం పెరిగింది. పెట్టుబడిదారీ విధానం చిన్న చిన్న ఉత్పత్తిదారులను నిర్వీర్యం చేసి నిరుద్యోగం పెరిగేటట్లు చేస్తుందని గాంధీజీ అభిప్రా యం. ఈ క్రమంలోనే 1920లో బ్రిటిష్ పెట్టుబడిదారులను వ్యతిరేకించిన భారతీయ పెట్టుబడిదారులు తర్వాత బ్రిటిష్ పెట్టుబడిదారులతోనే లాలూచీ పడ్డారు. అందుకే స్వదేశీ విదేశీ ఫైనాన్స్ పెట్టుబడిదారుల చారిత్రక నేపథ్యం తెలుసుకోకుండా, వారి స్వలాభాపేక్షతో కూడిన జాతీయవాదాన్ని అర్థం చేసుకోకుండా మన ఆర్థిక వ్యవస్థను పెట్టుబడిదారులకు అప్పగించడం ఎంతవరకు సమంజసమో..? ప్రస్తుత పాలకులు ఆలోచించాలి. తాము ప్రభుత్వాన్ని నడిపిస్తున్నది ప్రజల కోసమా? పెట్టుబడిదారుల కోసమా? అనే ప్రశ్న వేసుకోవాలి. రోజురోజుకు ప్రస్తుత పాలకులు గాంధీజీ ఆర్థిక విధానాలకు ఎంత దూరం అవుతున్నారో గమనించాలి.

### తిరోగమనంలోకి మేకిన్ ఇండియా..

2014 సెప్టెంబర్ 25న ప్రారంభించిన మేకిన్ ఇండియా పథకం ద్వారా ఉత్పత్తి రంగంలో పెట్టుబడులను పెంచి తద్వారా దేశంలో పరిశ్రమల సామర్థ్యాన్ని పెంచాలని మౌలిక వసతులను కల్పించాలని ఉద్యోగతను పెంచాలని, అందుకోసం 25 ప్రధాన రంగాలను ఎంపిక చేసి వాటిలో పెద్ద సంఖ్యలో పెట్టుబడులను పెట్టేందుకు స్వదేశీ, విదేశీ పెట్టుబడిదారులను ఆహ్వానించి దేశంలో పారిశ్రామికీకరణ స్వదేశీయతతో కూడుకున్నదిగా అభివృద్ధి చేయాలని మన ప్రధానమంత్రి బాధ్యతలను చేపట్టిన తొలి రోజుల్లోనే కోరుకున్నారు. పది వసంతాలు పూర్తయినాయి. 2014 నుంచి 2023 వరకు ఎఫ్‌డీఐలలో 900 బిలియన్ డాలర్లు వచ్చాయి. ఆటో మొబైల్ రంగంలో పురోగతి ఫార్మాసూటికల్ రంగంలో గ్లోబల్ హబ్‌గా మారడం ఎలక్ట్రానిక్ పరిశ్రమ పురోగతి రక్షణ రంగంలో కూడా స్వావలంబన దిశగా అడుగులు వేయడం జరిగింది. అయినప్పటికీ దేశంలో పారిశ్రామికీకరణకు అవసరమైన మౌలిక వసతులు విద్యుత్, నీటి సౌకర్యాలు లేవని పెట్టుబడుల ప్రవాహం అక్కడికక్కడ అంతంత మాత్రంగానే సాగింది. దేశంలో పారిశ్రామిక రంగం తిరోగమనంలో పడింది అంటే డి ఇండస్ట్రియలైజేషన్ జరుగుతుందని చెప్పాలి. ఆనాడు గాంధీజీ స్వదేశీ ఉద్యమాన్ని చేపట్టి దేశంలో స్వదేశీ పరమైన పారిశ్రామికీకరణ జరగాలని విదేశీ వస్త్రాలను బహిష్కరించాలని, స్వదేశంలో ఉపాధిని పెంపొందించాలని కోరుకోవడం మన పాలకులు మరిచినట్టు ఉన్నారు. కానీ పెట్టుబడిదారుల కనుసన్నల్లో ఉన్న మేకిన్ ఇండియా పథకం ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగడం లేదు. స్వదేశీ, విదేశీ పెట్టుబడిదారులపై ఆధారపడిన మేకిన్ ఇండియా పథకం తిరోగమనంలోకి పోయింది. ఫలితంగా పారిశ్రామిక ఉత్పత్తుల వాటా మన స్థూల జాతీయోత్పత్తిలో పెరుగుదల లేకుండా పోయింది. దేశంలో పరిశ్రమలు నిర్వీర్యమై పారిశ్రామిక రంగం పతనమైంది.

### ప్రారంభించి 10 సంవత్సరాలైనా..

మేక్ ఇన్ ఇండియా పథకం ఉద్యోగతను కల్పించే బదులుగా నిరుద్యోగితను పెంపొందించింది. పారిశ్రామికీకరణకు బదులుగా పారిశ్రామిక పతనానికి దారితీసింది. విదేశీ స్వదేశీ పెట్టుబడిదారులను నమ్ముకుని కార్పొరేట్ రంగానికి బలోపేతం చేసి చిన్న తరహా మధ్య తరహా పరిశ్రమలను నిర్వీర్యం చేయడం వలన ఉద్యోగిత, డిమాండ్, పెట్టుబడులలో ఆర్థిక వ్యవస్థలో తగ్గిపోయి ప్రజల కొనుగోలు శక్తి నిర్వీర్యమైంది. ఫలితంగా 2024లో ఆకలి సూచికలో 127 దేశాలలో మన దేశం 105వదిగా మిగిలింది. కొనుగోలు శక్తి లేక ప్రజలు దేశంలో ఉన్నారని తెలుస్తుంది. 2022లో ప్రచురించిన వరల్డ్ ఇన్ క్వాలిటీ రిపోర్ట్ ప్రకారం మన దేశంలో సంపన్నులు ఒక శాతం దగ్గర 40 శాతం పైగా సంపద ఉన్నది. బిలినియర్ల రాజ్యంగా భారత్ మారుతున్నదని ఈ నివేదిక తెలియజేస్తున్నది. మేక్ ఇన్ ఇండియా స్వదేశీ ఉత్పత్తుల ఉద్యమంగా ప్రారంభించి 10 సంవత్సరాలైనా ఉద్యోగిత కానీ ఆదాయాలు కానీ పెరగక దేశ ప్రజలకు నిరాశ మిగిలింది.

# టెస్ట్‌ల్లో అత్యధిక వికెట్ల వీరులు.. ఏడో స్థానాని?కి ఎగబాకిన అశ్విన్




టెస్ట్‌ల్లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ల జాబితాలో అశ్విన్ ఏడో స్థానానికి ఎగబాకాడు. న్యూజిలాండ్‌తో ఇవాళ (అక్టోబర్ 24) మొదలైన రెండో టెస్ట్‌లో మూడు వికెట్లు తీసిన అశ్విన్ తన వికెట్ల సంఖ్యను 531కి పెంచుకున్నాడు. ఈ క్రమంలో అశ్విన్ ఆసీస్ స్పిన్ లెజెండ్ నాథన్ లయోన్‌ను (530) అధిగమించాడు. టెస్ట్‌ల్లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ల జాబితాలో మురళీధరన్ (800), షేన్ వార్న్ (708), జేమ్స్ ఆండర్సన్ (704), అనిల్ కుంబే (619), స్టువర్ట్ బ్రాడ్ (604), గ్లెన్ మెక్‌గ్రాత్ (563) అశ్విన్ కంటే ముందున్నారు. మ్యాచ్ విషయానికొస్తే.. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేస్తున్న న్యూజిలాండ్ 54 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 171 పరుగులు చేసింది. అశ్విన్.. టామ్ లాథమ్ (15), విల్ యంగ్ (18), డెవాన్ కాన్వే (76) వికెట్లు పడగొట్టాడు. రచిన్ రవీంద్ర (43), డారిల్ మిచెల్ (12) క్రీజ్‌లో ఉన్నారు. కాగా, ఈ మ్యాచ్ కోసం భారత్ మూడు మార్పులు చేసింది. కేఎల్ రాహుల్, కుల్దీప్ యాదవ్, మొహమ్మద్ సిరాజ్ స్థానాల్లో శుభ్‌మన్ గిల్, వాషింగ్టన్ సుందర్, ఆకాశ్‌దీప్ తుది జట్టులోకి వచ్చారు. మరోవైపు న్యూజిలాండ్ సైతం నేటి మ్యాచ్ కోసం ఓ మార్పు చేసింది. పేసర్ మ్యాట్ హెన్రీ స్థానంలో మిచెల్ సాంట్నర్ తుది జట్టులోకి వచ్చాడు. మూడు మ్యాచ్‌ల ఈ సిరీస్‌లో న్యూజిలాండ్ తొలి టెస్ట్‌లో నెగ్గిన విషయం తెలిసిందే.

తుది జట్లు..

భారత్: యశస్వి జైస్వాల్, రోహిత్ శన్), శుభ్‌మన్ గిర్మ(కెప్టెల్, విరాట్ కోహ్లి, రిషబ్ పంత్(వికెట్‌కీపర్), సర్ఫరాజ్ ఖాన్, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్, రవిచంద్రన్ అశ్విన్, ఆకాశ్ దీప్, జస్ప్రీత్ బుమ్రా న్యూజిలాండ్: టామ్ లాథమ్(కెప్టెన్), డెవాన్ కాన్వే, విల్ యంగ్, రచిన్ రవీంద్ర, డారిల్ మిచెల్, టామ్ బ్లండెల్(వికెట్‌కీపింగ్), గ్లెన్ ఫిలిప్స్, మిచెల్ సాంట్నర్, టిమ్ సౌథీ, అజాజ్ పటేల్, విలియం ఒరూర్కే





# రఫ్ఫాడించిన రబాడ.. సౌతాఫ్రికా ఘన విజయం

ఢాకా వేదికగా బంగ్లాదేశ్‌తో జరిగిన తొలి టెస్ట్ మ్యాచ్‌లో పర్యాటక సౌతాఫ్రికా ఏడు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ తొలి ఇన్నింగ్స్‌లో 106, రెండో ఇన్నింగ్స్‌లో 307 పరుగులు చేయగా.. సౌతాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో 308, ఛేదనలో 3 వికెట్ల నష్టానికి 106 పరుగులు చేసి విజయతీరాలకు చేరింది. సౌతాఫ్రికా పేసర్ రబాడ మ్యాచ్ మొత్తంలో తొమ్మిది వికెట్లు తీసి బంగ్లా ఓటమికి ప్రధాన కారకుడయ్యాడు. కైల్ వెర్రిన్ తొలి ఇన్నింగ్స్‌లో సూపర్ సెంచరీ (114) తమ జట్టు గెలుపుకు పునాది వేశాడు.

**కుప్పకూలిన బంగ్లాదేశ్**

తొలుత బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ తొలి ఇన్నింగ్స్‌లో 106 పరుగులకు ఆలౌటైంది. రబాడ, వియాన్ ముల్డర్, కేశవ్ మహారాజ్ తలో మూడు వికెట్లు, డీన్ పైడిట్ ఓ వికెట్ తీసి బంగ్లా ఇన్నింగ్స్‌ను కుప్పకూల్చారు. బంగ్లా ఇన్నింగ్స్‌లో మహ్మదుల్ హసన్ (30), తైజుల్ ఇస్లాం (16), మెహిది హసన్ మిరాజ్ (13), ముష్ఫికర్ రహీం (11) మాత్రమే రెండంకెల స్కోర్లు చేశారు.

**వెర్రిన్ సూపర్ సెంచరీ**

అనంతరం సౌతాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో 308 పరుగులకు ఆలౌటైంది. కైల్ వెర్రిన్ సూపర్ సెంచరీతో (114) తన జట్టుకు గౌరవప్రదమైన స్కోర్ అందించాడు. ముల్డర్ హాఫ్ సెంచరీతో (54) రాణించాడు. బంగ్లా బౌలర్లలో తైజుల్ ఇస్లాం ఐదు వికెట్లు పడగొట్టగా.. హసన్ మహమూద్ 3, మెహిది హసన్ మిరాజ్ 2 వికెట్లు దక్కించుకున్నారు.

**సెంచరీ చేజార్చుకున్న మిరాజ్**

202 పరుగులు వెనుకపడి రెండో ఇన్నింగ్స్‌చిన ప్రారంభింబంగ్లాదేశ్ ఈ ఇన్నింగ్స్‌లో 307 పరుగులకు ఆలౌటైంది. తద్వారా సౌతాఫ్రికా ముందు 106 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఉంచింది. బంగ్లా బ్యాటర్ మెహిది హసన్ మిరాజ్ (97) తృటిలో సెంచరీ చేజార్చుకున్నాడు. రబాడ ఆరు వికెట్లు తీసి బంగ్లా పతనాన్ని శాశించాడు. కేశవ్ మహారాజ్ 3, ముల్డర్ ఓ వికెట్ పడగొట్టారు.




# తండ్రి, తనయుడు కలిసి...

## ఎన్‌బీఏలో కొత్త చరిత్ర
## ఒకే మ్యాచ్‌లో బరిలోకి దిగిన దిగ్గజం
## లెబ్రాన్ జేమ్స్, అతని కుమారుడు బ్రోనీ జేమ్స్

లాస్ ఏంజెలిస్: నేషనల్ బాస్కెట్‌బాల్ అసోసియేషన్ (ఎన్‌బీఏ)లో అరుదైన దృశ్యం ఆవిష్కృతమైంది. ఎన్‌బీఏ చరిత్రలో అత్యధిక పాయింట్లు సాధించిన దిగ్గజ ఆటగాడు లెబ్రాన్ జేమ్స్‌తో పాటు... అతడి కుమారుడు బ్రోనీ జేమ్స్ ఒకే మ్యాచ్‌లో బరిలోకి దిగారు. తద్వారా ఎన్‌బీఏ చరిత్రలో ఒకే మ్యాచ్‌లో కలిసి ఆడిన తండ్రీ కొడుకులుగా వీరు రికార్డుల్లోకెక్కారు. లీగ్‌లో భాగంగా లాస్ ఏంజెలిస్ లేకర్స్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్న లెబ్రాన్ జేమ్స్, బ్రోనీ జేమ్స్ మంగళవారం మినెసోటా టింబర్‌వోల్వ్స్ జట్టుతో జరిగిన పోరులో కలిసి ఆడారు. సుదీర్ఘ ఎన్‌బీఏ చరిత్రలో ఒకే మ్యాచ్‌లో కలిసి ఆడిన తండ్రి కుమారులు లెబ్రాన్ జేమ్స్, బ్రోనీ జేమ్స్ మాత్రమే కావడం విశేషం. 39 ఏళ్ల లెబ్రాన్ జేమ్స్ ఇప్పటి వరకు ఎన్‌బీఏలో 40,490 పాయింట్లు సాధించి ఈ జాబితా అగ్రస్థానంలో కొనసాగుతుండగా... 20 ఏళ్ల బ్రోనీ జేమ్స్ ఈ సీజన్‌లోనే ఎన్‌బీఏ అరంగేట్రం చేశాడు. మ్యాచ్ రెండో క్వార్టర్ మరో నాలుగు నిమిషాల్లో ముగుస్తుందన్న సమయంలో బ్రోనీ కోర్టులోకి అడుగు పెట్టాడు. దీంతో అభిమానులు స్టేడియాన్ని హోరెత్తించగా... తండ్రి సూచనలు పాటిస్తూ బ్రోనీ రెండున్నర నిమిషాల పాటు ఆటలో కొనసాగాడు. బ్రోనీ మైదానాన్ని వీడే సమయంలో కూడా ప్రేక్షకులు పెద్ద ఎత్తున హర్షం వ్యక్తంచేశారు. గత వేసవిలో జరిగిన వేలంలోనే లేకర్స్ జట్టు బ్రోనీ జేమ్స్‌ను దక్కించుకోగా... ఇప్పుడు సీజన్ ఆరంభ పోరుతో తండ్రీ కుమారులు కలిసి ఆడే అవకాశం దక్కింది. బ్రోనీ బరిలోకి దిగడానికి ముందు లెబ్రాన్ మాట్లాడుతూ... 'సిద్ధంగా ఉన్నావా. మ్యాచ్ తీవ్రత గమనించావు కదా... ఒత్తిడికి లోనవకుండా స్వేచ్ఛగా ఆడేందుకు ప్రయత్నించు' అని అన్నాడు. పొరబాట్ల గురించి ఆలోచించాల్సిన అవసరం లేదని... మైదానంలో వంద శాతం కష్ట పడటంపైనే దృష్టి పెట్టాలని సూచించాడు. మ్యాచ్‌లో లెబ్రాన్ జేమ్స్ 16 పాయింట్లతో సత్తా చాటగా... లేకర్స్ జట్టు 110- 103 పాయింట్ తేడాతో టింబర్‌వోల్వ్స్ జట్టుపై విజయం సాధించింది. ఈ మ్యాచ్‌కు లెబ్రాన్ భార్య, బ్రోనీ తల్లి సవన్నా జేమ్స్ కూడా హాజరై... భర్త, కుమారుడికి ఆల్ ది బెస్ట్ చెప్పింది. బేస్‌బాల్ మేజర్ లీగ్‌లో కెన్ గ్రిఫీ సీనియర్ అతడి కుమారుడు కెన్ గ్రిఫీ జూనియర్ ఇలాంటి అరుదైన రికార్డు సాధించారు. 1990వ దశకంలో వీరిద్దరూ 51 మ్యాచ్‌ల్లో కలిసి ఆడారు. మంగళవారం ఎన్‌బీఏ మ్యాచ్‌కు హాజరైన కెన్ గ్రిఫీ జంట... జేమ్స్ ద్వయాన్ని అభినందించింది. నాలుగుసార్లు ఎన్‌బీఏ చాంపియన్‌గా నిలిచిన లెబ్రాన్ చాన్నాళ్ల క్రితమే కుమారుడితో కలిసి ఆడాలనుకుంటున్నట్లు వెల్లడించాడు. అప్పటికి బ్రోనీ విద్యార్థి దశలోనే ఉండగా... ఆ తర్వాత కఠోర శిక్షణతో రాటుదేలిన బ్రోనీ టీనేజ్‌లోనే తన ప్రతిభతో లేకర్స్ జట్టులో చోటు దక్కించుకున్నాడు. గత ఏడాది కార్డియాక్ అరెస్ట్‌కు గురైన బ్రోనీ జేమ్స్... ఓపెన్ హార్ట్ సర్జరీ నుంచి కోలుకొని తిరిగి ఆట కొనసాగిస్తున్నాడు.






# ఇకపై సామ్ టాలీవుడ్ పై కూడా ఫోకస్ చేస్తారా.?
# రీఎంట్రీ ప్లాన్ చేస్తున్నారా.?

అసలు స్యామ్ ఏం ప్లాన్ చేస్తున్నారు.? ఈ భామ కోసం మన దర్శకులు మళ్లీ కథలు రాయొచ్చా.? ఇకపై రెగ్యులర్‌గా సమంతను టాలీవుడ్‌లో ఎక్స్‌పెక్ట్ చేయొచ్చా.? సమంతను టాలీవుడ్ దాదాపు మరిచిపోయింది.. అలాగే సమంత కూడా తెలుగు ఇండస్ట్రీని ఆల్‌మోస్ట్ దూరం పెట్టేసారు. ఈ రెండూ తెలియకుండానే జరిగిపోతున్నాయి. తాజాగా జిగ్రా ప్రీ రిలీజ్‌లో త్రివిక్రమ్ కూడా ఇదే మాట అన్నారు. అప్పుడప్పుడూ హైదరాబాద్ వస్తూ పోతుండండి.. మీరు రావట్లేదనే మేం కూడా కారెక్టర్స్ రాయట్లేదన్నారు గురూజీ. కొన్ని నెలలుగా ముంబైలోనే ఉంటున్నారు సమంత. అక్కడే బిజీ అయిపోయారు. వెబ్ సిరీస్‌లు, లు చేస్తూ పూర్తిగా తెలుగు ఇండస్ట్రీకి దూరం అయిపోయారు. ఇలాంటి సమయంలో జిగ్రా ప్రీ రిలీజ్ కోసం హైదరాబాద్ వచ్చారీమె. చాలా రోజుల తర్వాత స్యామ్ రావడంతో.. ఫ్యాన్స్ కూడా ఆమెను చూసి ఖుషీ అయిపోయారు. సమంత ప్రస్తుతం హిందీలోనే నటిస్తున్నారు.. కనీసం తమిళ లు కూడా చేయట్లేదు. ఇక తెలుగు లైతే దాదాపు మరిచిపోయారు. తాజాగా త్రివిక్రమ్ కామెంట్స్‌తో సమంత మళ్లీ టాలీవుడ్‌పై ఫోకస్ చేస్తారా అనేది ఆసక్తికరమే. గతంలో ఈ ఇద్దరి కాంబినేషన్‌లో అత్తారింటికి దారేది, సన్నాఫ్ సత్యమూర్తి, అ..ఆ లు వచ్చాయి. త్రివిక్రమ్ త్వరలోనే అల్లు అర్జున్‌తో ఓ పాన్ ఇండియన్ చేయబోతున్నారు. దీని ప్రీ ప్రొడక్షన్ వర్క్ నడుస్తుంది. ఇందులో ఓ హీరోయిన్‌గా సమంతను తీసుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇదే నిజమైతే స్యామ్‌కి ఇంతకంటే బెస్ట్ కమ్ బ్యాక్ ఉండదు. బన్నీతోనూ సన్నాఫ్ సత్యమూర్తితో పాటు పుష్పలో ఓ స్పెషల్ సాంగ్ చేసారు సమంత.





# స్విమ్ షూట్ లో పాండే బ్యూటీ ఘాటు ఫోజు!



అర్జున్ రెడ్డి - హిట్ తో తారాజువ్వలా దూసుకొచ్చిన షాలినీ పాండే జాడిప్పుడు టాలీవుడ్ లో ఎక్కడా కనిపించని సంగతి తెలిసిందే. నాలుగేళ్ల క్రితం - నిశబ్దం - సినిమాలో కనిపించింది. ఆ తర్వాత మళ్లీ అమ్మడు పత్తా లేదు. బాలీవుడ్ లో అడపాదడపా సినిమాలు చేస్తోంది గానీ అక్కడా సరైన సక్సెస్ రాలేదు. ఇటీవలే రెండేళ్ల గ్యాప్ అనంతరం %-%మహా రాజ్%-% సినిమా చేసింది. ఆ తర్వాత మళ్లీ ఇంత వరకూ కొత్త ప్రాజెక్ట్ ప్రకటించింది లేదు. కొత్త అవకాశాల కోసం ఎదురు చూస్తోంది. కానీ స్టార్ కిడ్స్ వేవ్ కారణంగానూ కొన్ని అవకాశాలు కోల్పోతుంది. ఆ మధ్య షాలిని పాండే నటించాల్సిన సినిమా అన్యన్యా పాండే తన్నుకుపోయింది. ట్యాలెంట్ ఉన్నా? ఆ రకంగా కొన్ని అవకాశాలు కోల్పోతుందనే ప్రచారం ఉంది. ఇక అమ్మడి సోషల్ మీడియా యాక్టివిటీ గురించి చెప్పాల్సిన పనిలేదు. సినిమాలతో సంబంధం లేకుండా ఇన్ స్టాలో మాత్రం హీటెక్కిస్తుంది. హాట్ ఫోటోలతో సెగలు పుట్టిస్తుంది. డిజైనర్ దుస్తుల్లో నాకెవ్వరూ సాటి అంటూ పోటీ పడుతుంది. తాజాగా సొగసరి మరో హాట్ భంగిమతో నెట్టింట్లోకి వచ్చేసింది. ఇదిగో ఇక్కడిలా అమ్మడు స్విమ్ షూట్ సెల్ఫీ ఘాటు ఫోజుతో కిర్రెక్కిస్తుంది. అమ్మడు మునుపటి కంటే సన్నజాజిలా మారింది. రూప లావణ్యంలో చాలా మార్పులు తెచ్చింది. ఫేస్ టూ థైస్ లో ఎన్నో ఛెంజెస్ కనిపిస్తున్నాయి. టోన్డ్ బాడీ ఫోకస్ అవుతుంది. ప్రస్తుతం ఈ ఫోటో నెట్టింట వైరల్ గా మారింది. అమ్మడి అభిమానులు ఎవరిస్టైల్లో వారు కామెంట్లు పోస్ట్ చేస్తున్నారు. ఇక కెరీర్ పరంగా కొత్త అవకాశాల కోసం ప్రయత్నిస్తుంది కానీ ఫలించడం లేదు.



# ఇదేం స్పీడ్ సామీ.! కంగువా పార్ట్ 1 అండ్ 2 కి మధ్యలో 3 సినిమాలా.?

**ఇదేం స్పీడ్ సామీ..!**

సూర్యను చూసిన తర్వాత అభిమానులు ఇదే అడుగుతున్నారిప్పుడు. ఓ వైపు కంగువా ఇంకా విడుదలే కాలేదు.. అప్పుడే మరో ను కూడా పూర్తి చేసారు ఈ హీరో. ఈయన జోరు చూసి ఫ్యాన్స్ పండగ చేసుకుంటున్నారు. అయితే ఎంత వేగంగా లు చేస్తున్నా.. ఒక్క విషయంలో వెనకే ఉన్నారు సూర్య. సూర్య.. ప్రత్యేకంగా పరిచయాలు అక్కర్లేని పేరు. తమిళంతో పాటు తెలుగులోనూ అదిరిపోయే మార్కెట్ ఈయన సొంతం. ఇదేం స్పీడ్ సామీ..! సూర్యను చూసిన తర్వాత అభిమానులు ఇదే అడుగుతున్నారిప్పుడు. ఓ వైపు కంగువా ఇంకా విడుదలే కాలేదు.. అప్పుడే మరో ను కూడా పూర్తి చేసారు ఈ హీరో. ఈయన జోరు చూసి ఫ్యాన్స్ పండగ చేసుకుంటున్నారు. అయితే ఎంత వేగంగా లు చేస్తున్నా.. ఒక్క విషయంలో వెనకే ఉన్నారు సూర్య. సూర్య.. ప్రత్యేకంగా పరిచయాలు అక్కర్లేని పేరు. తమిళంతో పాటు తెలుగులోనూ అదిరిపోయే మార్కెట్ ఈయన సొంతం. కాకపోతే ఆ మార్కెట్‌కు సరిపోయే లే ఈ మధ్య రావట్లేదంతే. సూర్య రేంజ్‌కు తగిన పడితే ఈ రోజుకు కూడా రెస్పాన్స్ ఎలా ఉంటుందో విక్రమ్ క్లైమాక్స్‌లో రోలెక్స్ కారెక్టర్‌ను చూస్తే చాలు. సూర్యకు సరైన హిట్ వచ్చి దశాబ్ధం దాటేసింది. మధ్యలో ఆకాశమే నీ హద్దురా, జై భీమ్ లు అద్భుతాలు చేసినా.. అవి ఓటిటిలో వచ్చాయి. ప్రస్తుతం ఈయన ఫుల్ స్పీడ్ మీదున్నారు. ఒకేసారి మూడు నాలుగు ప్రాజెక్ట్స్ చేస్తున్నారు. కంగువా పార్ట్ 1 నవంబర్ 14న విడుదల కానుంది. దీని రిలీజ్‌కు ముందే కార్తిక్ సుబ్బరాజ్ ను పూర్తి చేసారు సూర్య. కంగువాపై తెలుగులోనూ భారీ అంచనాలున్నాయి. అలాగే కార్తిక్ సుబ్బరాజ్‌తో గ్యాంగ్ స్టర్ డ్రామా చేస్తున్నారు సూర్య. పూజా హెగ్డే ఇందులో హీరోయిన్. తాజాగా ఈ చిత్ర షూట్ పూర్తైంది. ఇందులో సూర్య లుక్ పుష్పలో అల్లు అర్జున్‌ను గుర్తు చేస్తుంది. దీని తర్వాత కమెడియన్ కమ్ డైరెక్టర్ %=జీ% బాలాజీతో ఓ చేయబోతున్నారు సూర్య. త్వరలోనే షూటింగ్ మొదలు కానుంది. ఓ పోస్ట్ ప్రొడక్షన్ నడుస్తుండగానే.. మరో పూర్తి చేస్తున్నారు సూర్య. కంగువా పార్ట్ 1, 2కి మధ్యలో మూడు లు చేస్తున్నారు సూర్య. కార్తిక్, బాలాజీ ప్రాజెక్ట్స్ తర్వాత సుధా కొంగర కూడా ఉంది. దీని తర్వాతే కంగువా 2 ఉండబోతుంది. మొత్తానికి ఫలితంతో సంబంధం లేకుండా.. వరస లు చేస్తున్నారు సూర్య

# 'మా నాన్న సూపర్ హీరో' మా నాన్న సూపర్ హీరో

'మా నాన్న సూపర్ హీరో' మూవీ రివ్యూ

నటీనటులు: సుధీర్ బాబు-షాయాజి షిండే-సాయిచంద్-ఆర్ణ వోహ్రా-విష్ణు ఓయ్-రాజు సుందరం-హర్షవర్ధన్-దేవీ ప్రసాద్-శశాంక్ తదితరులు

సంగీతం: జై క్రిష్

ఛాయాగ్రహణం: సమీర్ కళ్యాణ్

నిర్మాత: సునీల్ బలుసు

రచన-దర్శకత్వం: అభిలాష్ రెడ్డి కంకర సినిమా సినిమాకూ వైవిధ్యం చూపిస్తూ సాగిపోయే యువ కథానాయకుడు సుధీర్ బాబు.. చివరగా 'హరోంహర' అనే యాక్షన్ మూవీతో ప్రేక్షకులను పలకరించాడు. ఇప్పుడతను 'మా నాన్న సూపర్ హీరో' అనే ఎమోషనల్ డ్రామాతో వచ్చాడు. దసరా కానుకగా విడుదలైన ఈ చిత్ర విశేషాలేంటో చూద్దాం పదండి. కథ: జానీ (సుధీర్ బాబు) చిన్నతనంలోనే తల్లిని పోగొట్టుకుంటాడు. తండ్రి అతణ్ని తన వెంట ఉంచుకోలేని స్థితిలో కొన్ని రోజుల పాటు అనాథాశ్రమంలో వదులుతాడు. అదే సమయంలో శ్రీనివాస్ (షాయాజి షిండే) జానీని దత్తత తీసుకుంటాడు. కానీ తన వ్యాపారంలో నష్టం రావడం.. భార్యను కోల్పోవడంతో దత్తత తెచ్చుకున్న కొడుకు అరిష్టం అని భావించి అతడి పట్ల అయిష్టత పెంచుకుంటాడు. కానీ తనను పెంచిన తండ్రి మీద అమితమైన ప్రేమ ఉన్న జానీ.. ఆయన ఎన్ని మాటలు అన్నా.. ఎన్ని తప్పులు చేసినా భరిస్తూ వస్తాడు. కానీ శ్రీనివాస్ ఓ పెద్ద సమస్యలో చిక్కుకోవడంతో ఆయన్ని కాపాడేందుకు కోటి రూపాయలు అవసరం అవుతాయి. ఆ డబ్బుల కోసం జానీ విశ్వ ప్రయత్నాలు చేస్తున్న సమయంలో ఓ వ్యక్తి నుంచి డబ్బులు కొట్టేయాలని అనుకుంటాడు. ఇంతకీ ఆ వ్యక్తి ఎవరు.. తనతో జానీకి ఉన్నసంబంధం ఏంటి.. తన దగ్గర అంత డబ్బెందుకు ఉంది.. జానీ అనుకున్న ప్రకారం ఆ డబ్బులు కొట్టేశాడా.. చివరికి ఏం జరిగింది.. ఈ ప్రశ్నలన్నింటికీ తెరమీదే సమాధానం తెలుసుకోవాలి. కథనం-విశ్లేషణ: ప్రేమకథలు అనగానే అబ్బాయి-అమ్మాయి మధ్య కథలే అనుకుంటాం. కానీ వెండి తెర మీద దశాబ్దాల నుంచి ఆ కథలు చూపిస్తూనే ఉన్నారు. మనం చూస్తూనే ఉన్నాం. ఆ కథలను చెప్పే వాళ్లకు అందులో కొత్తదనం చూపించడం కష్టమైపోతోంది. చూస్తున్న ప్రేక్షకులకూ మొహం మొత్తేస్తోంది. అందుకేనేమో ఇప్పుడు 'ప్రేమకథలు' కొత్త పుంతలు తొక్కుతున్నాయి. పిల్లల మీద తల్లిదండ్రుల ప్రేమను.. అలాగే తల్లిదండ్రుల మీద పిల్లల ప్రేమలనూ చూపించి ప్రేక్షకులను మెప్పించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. గత ఏడాది తెలుగు దర్శకుడే అయిన సందీప్ రెడ్డి వంగ హిందీలో 'యానిమల్' అంటూ ఓ తండ్రి మీద కొడుక్కి ఉన్న ప్రేమను హింసాకత్మక కోణంలో చూపించి ప్రేక్షకులను ఆకట్టుకున్నాడు. ఇప్పుడు అభిలాష్ కంకర అనే యువ దర్శకుడు తెలుగులోనే 'మా నాన్న సూపర్ హీరో' రూపంలో ఇద్దరు తండ్రులు-ఓ కొడుకు మధ్య సాగే హృద్యమైన ప్రేమకథను ఆవిష్కరించాడు. బుల్లితెరపై 'లూజర్' అనే వెబ్ సిరీస్ తో ప్రేక్షకుల భావోద్వేగాలను తట్టి లేపిన అభిలాష్.. పెద్ద తెర మీద ఇంకా బాగా ఎమోషన్లను పండించి తొలి ఫీచర్ ఫిలింతోనే దర్శకుడిగా తనదైన ముద్ర వేశాడు. ఒకబ్బాయి-ఇద్దరమ్మాయిలు లేదా ఒకమ్మాయి-ఇద్దరబ్బాయిల మధ్య ముక్కోణపు ప్రేమకథలు చూస్తుంటాం కానీ.. 'మా నాన్న సూపర్ హీరో' ఇద్దరు తండ్రులు-ఓ కొడుకు మధ్య సాగే చిత్రమైన ముక్కోణపు ప్రేమకథ. చిన్నతనంలో అనుకోకుండా కొడుకును దూరం చేసుకుని మళ్లీ ఆ కొడుకును కలవాలని తహతహలాడే ఓ తండ్రి.. అనాథాశ్రమం నుంచి ఆ కుర్రాడిని తెచ్చుకుని ప్రేమగా పెంచి ఒక దశలో తనపై మనసు విరిగిపోయిన మరో తండ్రి.. పెంచిన తండ్రి తనను అసహ్యించుకున్నప్పటికీ తన మీద ప్రేమను చూపిస్తూ తన కన్నతండ్రి మీద అభిమానాన్ని కోల్పోయిన కొడుకు.. ఈ ముగ్గురి మధ్య నడిచే కథ ఇది. ఈ ముగ్గురిలో ఎవ్వరూ ఒకరి ప్రేమను ఒకరు పొందలేని స్థితిలో ఉంటారు. ఈ సంఘర్షణే 'మా నాన్న సూపర్ హీరో' కథను డ్రైవ్ చేస్తుంది. భావోద్వేగాలు పండడంలో కీలక పాత్ర పోషిస్తుంది. నెగెటివ్ షేడ్స్ ఉంటేనే హీరోల పాత్రలు బాగా ప్రేక్షకులకు బాగా రుచిస్తున్న ఈ రోజుల్లో రాముడు మంచి బాలుడు తరహాలో హీరో పాత్రను తీర్చిదిద్ది.. దాంతో ప్రేక్షకులను బాగా కనెక్ట్ చేయగలిగాడు దర్శకుడు అభిలాష్. 'లూజర్' తరహాలోనే తూకం తప్పకుండా.. మెలోడ్రామా ఎక్కువ కాకుండా భావోద్వేగాలు పండించగల నైపుణ్యాన్ని 'మా నాన్న సూపర్ హీరో'లోనూ చూపిస్తూ ప్రేక్షకులను ఎంగేజ్ చేయగలిగాడతను. తనను పెంచిన తండ్రి తనను అసహ్యించుకుంటున్నా.. ఎన్ని తప్పులు చేస్తున్నా.. అన్నింటినీ భరిస్తూ.. తాను ఎన్నో అవస్థలు పడి తండ్రి సమస్యలు తీర్చే కొడుకు పాత్రతో ప్రేక్షకులు త్వరగా కనెక్ట్ అవుతారు. ఆ పాత్రలోని సిన్సియారిటీ త్వరగానే ప్రేక్షకులకు అర్థమవుతుంది. సుధీర్ బాబు పాత్రకు తగ్గట్లు నటిస్తూ ప్రేక్షకులు ఆ పాత్ర మీద ప్రేమ పెంచుకునేలా చేస్తాడు. ఇష్టపడి దత్తత తెచ్చుకున్న తండ్రి.. ఆ తర్వాత కొడుకుని అంతగా అసహ్యించుకోవడానికి చూపించిన కారణం కూడా బలంగానే కనిపిస్తుంది. పెంచిన తండ్రి కొడుకుల మధ్య ఈ సంఘర్షణ కథను ముందుకు నడిపిస్తుండగా.. అసలు తండ్రి లైన్లోకి వస్తాడు. ఆ తండ్రికి కొడుకెవరో.. కొడుక్కి ఆ తండ్రి ఎవరో తెలియకుండా వీళ్లిద్దరూ కలవడం.. జర్నీ చేయడం నేపథ్యంలో తర్వాతి కథ నడుస్తుంది. పెంచిన తండ్రిని కాపాడ్డానికి కన్న తండ్రి (అతనెవరో తెలియకుండానే)ని మోసం చేయడానికి సిద్ధ పడి.. ఆ వ్యక్తితో ప్రయాణం సాగించే క్రమంలో డ్రామా బాగా పండింది. కథ ఒక దశ వరకు ఆసక్తికరంగా నడిచాక.. మధ్యలో దర్శకుడు కొంచెం పక్కదారి పట్టించిన ఫీలింగ్ కలుగుతుంది. రాజు సుందరం పాత్ర ప్రవేశం.. ఆ తర్వాత వచ్చే పాట స్పీడ్ బ్రేకర్లలా మారాయి. ఇక్కడ కొంచెం డీవియేట్ అయినట్లు కనిపించే కథనం.. మళ్లీ కథ కేరళకు షిఫ్ట్ అయ్యాక గాడిన పడుతుంది. ప్రి క్లైమాక్స్ నుంచి చాలా ఎమోషనల్ గా నడిచే 'మా నాన్న సూపర్ హీరో' ప్రేక్షకులను భావోద్వేగాల్లో తడిసి ముద్దయ్యేలా చేస్తుంది. పతాక సన్నివేశాలు కూడా గొప్పగా అనిపిస్తాయి. సన్నివేశాలతో పాటు.. డైలాగులు కూడా చాలా హృద్యంగా సాగడం.. సుధీర్ బాబు-సాయిచంద్ ఒకరితో ఒకరు పోటీ పడి నటించడంతో 'మా నాన్న సూపర్ హీరో' చివర్లో ప్రేక్షకులను కదిలించేస్తుంది. సంతోషకరమైన ముగింపుతోనే ప్రేక్షకులను కన్నీళ్లు పెట్టిస్తుంది. చివరి అరగంటలో దర్శకుడు ఎమోషన్లను డీల్ చేసిన విధానానికి ప్రేక్షకులు ఫిదా అయిపోతారు. కళ్లలో తడితో.. గుండె నిండిన ఫీలింగ్ తో థియేటర్ నుంచి బయటికి వస్తారు. ఈ మధ్య కాలంలో వచ్చిన బెస్ట్ ఎమోషనల్ మూవీస్ లో 'మా నాన్న సూపర్ హీరో' ఒకటి అనడంలో సందేహం లేదు. కొంచెం స్లో నరేషన్.. మధ్యలో ఓ పావు గంట బోరింగ్ అన్నది పక్కన పెడితే.. 'మా నాన్న సూపర్ హీరో'లో ఎంచదగ్గ లోపాలు లేవు. ఎమోషనల్ చట్ ఉన్న స్లైస్ ఆఫ్ లైఫ్ డ్రామాలను ఇష్టపడే వారికి ఈ చిత్రం బాగా నచ్చుతుంది.

నటీనటులు: నటుడిగా కెరీర్ ఆరంభంలో ఎన్నో విమర్శలు ఎదుర్కొన్న సుధీర్ బాబు 'కృష్ణమ్మ కలిపింది ఇద్దరినీ' నుంచి భిన్నమైన ప్రయాణం చేస్తున్నాడు. ఆ సినిమాతో ఎమోషన్లను పండించడంలో నేర్పు సాధించిన అతను.. సినిమా సినిమాకూ మెరుగవుతున్నాడు. 'సమ్మోహనం'తో పెర్ఫామెన్స్ పరంగా కెరీర్లో పీక్స్ అందుకున్న అతను.. మరోసారి ఆ స్థాయి స్టాండౌట్ పెర్ఫామెన్స్ ఇచ్చాడు. జానీ పాత్రలో అతను ప్రేక్షకులకు చాలా నచ్చేస్తాడు. చాన్నాళ్లు గుర్తుంటాడు. తప్పక తప్పు చేస్తున్నపుడు.. సంఘర్షణకు గురయ్యే సన్నివేశాల్లో తన నటన ప్రేక్షకులను కదిలించేస్తుంది. తన తర్వాత ఎక్కువ ఆకట్టుకునేది సాయిచందే. సెకండ్ ఇన్నింగ్స్ లో ఆయన పాత్రలు చూస్తుంటే ఇంత మంచి నటుడిని తెలుగు తెర చాలా ఏళ్ల పాటు వాడుకోకుండా పక్కన పెట్టేసిందే అనిపిస్తుంది. ఆయన ఆహార్యం.. నటన ఈ తరహా జీవితంలో ఏదో కోల్పోయి వేదన అనుభవిస్తున్న పాత్రలకు బాగా సూటవుతున్నాయి. సాయిచంద్ నటిస్తున్న ఫీలింగే కలగదు. చాలా సహజంగా భావోద్వేగాలను పండించాడు. నమ్మిన వాడే తనను మోసం చేసినపుడు సాయిచంద్ నటన ప్రేక్షకులతో కన్నీళ్లు పెట్టించేస్తుంది. ఆ సీన్ 'వేదం'లో



ఓ సన్నివేశాన్ని గుర్తుకు తెస్తుంది. ముందుగా విలన్.. ఆపై కామెడీ రోల్స్ చేస్తూ వచ్చిన షాయాజీ షిండే ఎమోషనల్ టచ్ ఉన్న సీరియస్ పాత్రలో కొంచెం కొత్తగా కనిపిస్తాడు. ఆయన నటన కూడా ఆకట్టుకుంటుంది. హీరో స్నేహితుడి పాత్రలో విష్ణు ఓయ్ ఓకే. శశాంక్.. రాజు సుందరం.. దేవిశ్రీ ప్రసాద్.. వారి వారి పాత్రల్లో బాగానే చేశారు.

సాంకేతిక వర్గం: జై క్రిష్ సినిమా కథకు.. నడతకు తగ్గట్లు టచింగ్ అనిపించే పాటలు.. బ్యాగ్రౌండ్ స్కోర్ ఇచ్చాడు. హీరో హీరోయిన్ల మధ్య వచ్చే పాట మామూలుగా అనిపించినా.. మిగతావి కథకు తగ్గట్లుగా హృద్యంగా సాగుతాయి. నేపథ్య సంగీతం కూడా మంచి ఫీల్ తో సాగుతుంది. సన్నివేశాల్లోని గాఢతను ఇంకా పెంచేలా స్కోర్ ఇచ్చాడు జై క్రిష్. సమీర్ కళ్యాణ్ ఛాయాగ్రహణం కూడా బాగుంది. విజువల్స్ ప్లెజెంట్ ఫీలింగ్ ఇస్తాయి. నిర్మాణ విలువలు ఓకే. ఇలాంటి కథకు సపోర్ట్ చేయడం అభినందనీయం. ఇక రైటర్ కమ్ డైరెక్టర్ అభిలాష్ కంకర తన తొలి ఫీచర్ ఫిలింతో బలమైన ముద్ర వేశాడు. 'లూజర్' తరహాలోనే అతను సినిమా కోసం కూడా ఎమోషనల్ టచ్ ఉన్న కథనే ఎంచుకున్నాడు. కానీ ఎక్కడా సెంటిమెంట్ ఓవర్ డోస్ కాకుండానే ప్రేక్షకులను చాలా చోట్ల కదిలించగలిగాడు. పాత్రలు.. వాటి మధ్య సంఘర్షణను.. కథలోని మలుపులను బాగా రాసుకుని.. తెర మీద సరిగ్గా భావోద్వేగాలు పండేలా చూసుకున్నాడు. రచయితగానే కాక దర్శకుడిగానూ అతడికి మంచి మార్కులు పడతాయి. చివరగా: మా నాన్న సూపర్ హీరో.. సూపర్ ఎమోషన్స్ రేటింగ్-3/5

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, # /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com